సూర్య 19వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com చూడండి.

visit us @ https://www.suryaepaper.com

శనివారం | 24 జనవరి 2026 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 94

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుళ పక్షం షష్ఠి రా.11.00, ఉత్తరాభాద్ర మ.1.19, వర్జ్యం రా.12.47 నుంచి 2.19 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.35 నుంచి 8.03 వరకు

## కేరళలోనూ గుజరాత్
# సీన్ రిపీట్

- త్వరలో అధికార మార్పు తప్పదు
- కేరళలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుంది
- తిరువనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలే అందుకు నిదర్శనం
- పేదల సంక్షేమం కోసం ఒక కార్యక్రమం ప్రారంభించాం
- పీఎం స్వనిధి క్రెడిట్ కార్డు ప్రారంభించాం
- అమృత్ భారత్ సూపర్ ఫాస్ట్ రైలును ప్రారంభించిన ప్రధాని


6లో

గుజరాత్‌లో కేవలం ఒక నగరంలో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం, ఆ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే వరకు వెళ్లిందని, ఇప్పుడు కేరళలోనూ అదే జరుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇటీవల తిరువనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలే అందుకు నిదర్శనమని చెప్పారు. కేరళ ప్రజలు బీజేపీపై విశ్వాసంతో ఉన్నారని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేరళలో ప్రభుత్వ మార్పు తప్పదని విశ్వాసం వ్యక్తం చేశారు. తిరువనంతపురం నుంచి అమృత్ భారత్ సూపర్ ఫాస్ట్ రైలును ప్రధాని ప్రారంభించిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేరళ సీఎం పినరయి విజయన్, గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ పాల్గొన్నారు.

## ఎంఎస్‌ఎంఈలకు
# విరివిగా రుణాలు

- బడుగుల అభ్యున్నతికి బ్యాంకర్లు చేయూతనివ్వాలి
- రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల రుణాల రీ-షెడ్యూల్
- 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయటమే లక్ష్యం
- 233, 234వ ఎస్ఎల్‌బీసీ సమావేశంలో సీఎం చంద్రబాబు

రాష్ట్రంలోని అన్ని రంగాలు అభివృద్ధి బాట పట్టాలంటే ఎంఎస్‌ఎంఈలను ఎక్కువగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చేయూత ఇవ్వాలని సీఎం బ్యాంకర్లకు సూచించారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలంటే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన ఎంఎస్‌ఎంఈలు ఎదిగేలా...మరింత ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగింది. దావోస్ పర్యటన ముగించుకుని ముఖ్యమంత్రి శుక్రవారమే ఏపీకి వచ్చారు. వచ్చీ రావడంతోనే ఆయన నేరుగా ఎస్ఎల్‌బీసీ సమావేశానికి హాజరయ్యారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలుపై సమీక్షించారు. అలాగే ఎంఎస్‌ఎంఈలు, వ్యవసాయ రుణాల అమలుపై సమీక్షించారు. వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 2.96 లక్షల కోట్ల మేర రుణాలను ఇచ్చినట్టు బ్యాంకర్లు వెల్లడించారు. కౌలు రైతులకు రూ. 1490 కోట్ల మేర వ్యవసాయ రుణాలు అందజేసినట్టు ముఖ్యమంత్రికి తెలిపారు.


2లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

- విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలతో కుదేలైన సూచీలు
- ఒకేరోజు 769 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్
- రికార్డు స్థాయికి పడిపోయిన రూపాయి విలువ
- బడ్జెట్ అంచనాలతో ఇన్వెస్టర్లలో ఆందోళన


5లో

## ప్రధాని మోడీ గొప్ప వక్రీకారుడు

- గాంధీని మర్చిపోయేలా చేస్తున్నారు
- నేతాజీ జయంతి వేళ కాంగ్రెస్ విమర్శలు
- ప్రధాని మోడీపై జైరాం రమేశ్ కీలక వ్యాఖ్యలు
- ఆయనో 'డిస్టోరియన్', చరిత్రను తనకు నచ్చినట్లు మార్చేస్తున్నారంటూ ఆరోపణలు


6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## టెక్సాస్‌లో హెచ్-1బి వీసా
# కుంభకోణం

- నకిలీ కంపెనీల గుట్టురట్టు చేసిన ఇన్వెస్టిగేటివ్ రిపోర్టర్
- ఇంటి అడ్రస్‌లతో సాఫ్ట్‌వేర్ కంపెనీల పేరిట హెచ్-1బి వీసాలు

అమెరికాలో భారతీయులకు అత్యంత కీలకమైన హెచ్-1బి వీసాల విషయంలో ఒక భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. టెక్సాస్ రాష్ట్రంలోని ఇర్వింగ్, ప్లానో నగరాల్లో నివాస గృహాలను, వర్చువల్ ఆఫీసులను అడ్రస్?లుగా చూపిస్తూ వందలాది హెచ్-1బి వీసాలను పొందుతున్న వైనాన్ని యూఎస్ రిపోర్టర్ సారా గొంజాలెజ్ తన ఇన్వెస్టిగేషన్ ద్వారా బహిర్గతం చేశారు.



6లో

## ప్రజల ఆస్తుల మీద
# జగన్ బొమ్మలు

- ఏ అధికారంతో వేయించాడో ప్రజలకు చెప్పాలి
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వేరు, రీసర్వే వేరు
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో వైసీపీ నాయకులు దోపిడీకి యత్నం
- సాయి రెడ్డి ఈడీ విచారణ దృష్టి మళ్లించడానికే.. జగన్ మల్లగుల్లాలు
- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

విజయ సాయి రెడ్డి ఈడీ విచారణకు వెళ్లిన వేళ ప్రజలు, మీడియా దృష్టిని మరల్చడానికే జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశాడని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం మాట్లాడిన మంత్రి పయ్యావుల కేశవ్.. ప్రజలకు సంబంధించి ఆస్తులపై జగన్మోహన్ రెడ్డి బొమ్మలు వేసుకోవడానికి ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు. దీనిపై రాష్ట్ర ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలని ధ్వజమెత్తారు.


2లో

## తండ్రికి తగ్గ తనయుడు
# మంత్రి నారా లోకేశ్

- లోకేశ్ పేరు మీద అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు
- రాష్ట్రాభివృద్ధిలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకం
- ఆయన పేరు వింటేనే గత పాలకుల వెన్నులో వణుకు
- రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉక్కుపాదంతో అణిచివేస్తాం
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

రాష్ట్రాభివృద్ధిలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పాత్ర అలుపెరగని కృషి చేస్తున్నారని, తండ్రికి తగ్గ తనయుడిగా పెట్టుబడుల సేకరణలో ఏపీని అగ్రగామిగా నిలబెట్టారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు.


2లో

## అంతా ఇంతే!




6 గంటలు మారిస్తే బాగుండు సార్, మీ లక్కీ నెంబర్ 6 కదా!

## భారత్, ఈజిప్ట్ వాణిజ్యానికి
# ఎన్నో అవకాశాలు




- 12 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యం
- ప్రస్తుతం 5 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్య లావాదేవీలు
- భారత్, అరబ్ విదేశాంగ మంత్రుల సమావేశం

భారత్ ఈజిప్ట్ ద్వైపాక్షిక సంబంధాలకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, వాణిజ్య పరంగా రెండు దేశాల మధ్య ఏడాదికి కనీసం 30 బిలియన్ డాలర్ల సామర్థ్యం ఉందని ఈజిప్ట్ రాయబారి కమెల్ జాయెద్ కమెల్ గలాల్ స్పష్టం చేశారు.

వివరాలు-6లో

## భారతీయులను
# ఏకం చేసిన నేతాజీ

- దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టారు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేతాజీ జయంతి వేడుకలు
- నేతాజీ సేవలను కొనియాడిన నేతలు

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో చిరస్మరణీయమైన పాత్ర పోషించిన గొప్ప విప్లవ వీరుడు, "ఆజాద్ హింద్ ఫౌజ్" వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి (పరాక్రమ్ దివస్) వేడుకలను నేడు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.


2లో

## క్యారెక్టర్ లేని జగన్‌కి
# క్రెడిట్ కావాలా?


2లో

- రూ. 30 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేసిన క్రెడిట్ తమదే
- 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన క్రెడిట్ నీదే
- పీపీఏలను రద్దు చేసినందుకు కచ్చితంగా క్రెడిట్ నీకే
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

## అమెరికా, ఇరాన్ మధ్య
# యుద్ధ మేఘాలు


6లో

- ఇరాన్ దిశగా పెద్ద సంఖ్యలో అమెరికా యుద్ధ నౌకలు
- ప్రకటించిన ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్
- యురేనియం శుద్ధిని మొదలుపెడితే దాడి తప్పదని హెచ్చరిక
- వేలు ట్రిగ్గర్‌పైనే ఉందన్న ఇరాన్




# ఎంఎస్ఎంఈలకు విరివిగా రుణాలు



● బడుగుల అభ్యున్నతికి బ్యాంకర్లు చేయూతనివ్వాలి ● రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల రుణాల రీ-షెడ్యూల్ ● 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయటమే లక్ష్యం ● 233, 234వ ఎస్ఎల్‌బీసీ సమావేశంలో సీఎం చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని అన్ని రంగాలు అభివృద్ధి బాట పట్టాలంటే ఎంఎస?ంఈ లను ఎక్కువగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చేయూత ఇవ్వాలని సీఎం బ్యాంకర్లకు సూచించారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలంటే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన ఎంఎసంఈ లు ఎదిగేలా...మరింత ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగింది. దావోస్ పర్యటన ముగించుకుని ముఖ్యమంత్రి శుక్రవారమే ఏపీకి వచ్చారు. వచ్చీ రావడంతోనే ఆయన నేరుగా ఎస?ల్బీసీ సమావేశానికి హాజరయ్యారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలుపై సమీక్షించారు. అలాగే ఎంఎస?ంఈలు, వ్యవసాయ రుణాల అమలుపై సమీక్షించారు. వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 2.96 లక్షల కోట్ల మేర రుణాలను ఇచ్చినట్టు బ్యాంకర్లు వెల్లడించారు. కౌలు రైతులకు రూ. 1490 కోట్ల మేర వ్యవసాయ రుణాలు అందజేసినట్టు ముఖ్యమంత్రికి తెలిపారు. ఎంఎస?ంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలు జారీ చేసిన బ్యాంకర్లు సీఎంకు చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన ఉండాలి. గత పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయి. ఎక్కువ వడ్డీలకు పెద్ద ఎత్తున అప్పులు తెచ్చారు. క్రెడిబిలిటీ ఉంటే తక్కువ వడ్డీలకే రుణాలు తెచ్చుకోవచ్చు. అందుకే క్రెడిబిలిటీకి, బ్రాండింగ్?కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. ఏపీలో రూ.2 లక్షల కోట్ల మేర రుణాలను రీ షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశాం. ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల మేర రుణాల రీ షెడ్యూల్ చేశాం. రుణాల రీ-షెడ్యూల్ వల్ల రూ.1108 కోట్ల మేర ఆదా చేసుకోగలుగుతున్నాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం కోరుతున్నాం. ఎంఎస?ంఈలకు, అలాగే వివిధ కీలక రంగాలు అభివృద్ధి జరిగేలా బ్యాంకర్ల సహకారం కావాలి. వ్యాపారాల్లో బలహీన వర్గాలకు చేయూత ఇచ్చే ఎంఎస?ంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. ఎంఎస?ంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లు వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉంది. ఎంఎంస?ంఈలను ప్రోత్సహిస్తే ప్రాథమిక రంగంతో పాటు... పారిశ్రామిక రంగం, సర్వీస్ రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. అప్పుడు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు పెద్ద ఎత్తున ఇవ్వాలి. అప్పుడే అన్ని రంగాల్లో బడుగులూ ఎదుగుతారు. వారి కోసం ప్రభుత్వాలుగా మేం చేయాల్సింది చేస్తున్నాం. బ్యాంకర్ల వైపు నుంచి సహకారం ఉండాల్సిందే. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి. పేద-ధనికుల మధ్య తారతమ్యాలు పోవాలి."అని ముఖ్యమంత్రి అన్నారు.

**డ్వాక్రా సంఘాల తరహాలోనే రైతులకు ప్రోత్సాహం**

"పీపీపీ ప్రాజెక్టులకు వీజీఎఫ్ ఇచ్చేందుకు కేంద్రం కూడా సిద్దంగా ఉంది. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నాం. సర్వీస్ సెక్టార్ పుంజుకునేందుకు అనువుగా ప్రణాళికలు చేస్తున్నాం. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలి. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలి. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రంగంపై దృష్టి సారించి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నాయి. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారంటీ ఇస్తున్నాయనే విషయాన్ని బ్యాంకర్లు గుర్తించాలి. రాజధాని అమరావతిని ఫైనాన్స్ సంస్థలకు కేంద్రంగా చేయాలని భావిస్తున్నాం. బ్యాంకులు సహా వివిధ ఆర్థిక రంగ సంస్థలు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాయి. 15 బ్యాంకుల కార్యాలయాల ఏర్పాటుకు ఇటీవలే శంకుస్థాపన చేశాం. నిర్మాణాలు మరింత ఊపందుకుని త్వరితగతిన పూర్తి కావాలి. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేయాలి. టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ఆ టిడ్కో ఇళ్లకు రుణాలు ఇచ్చేందుకు కూడా బ్యాంకర్లకు ఉన్న సాంకేతిక ఇబ్బందులను అధిగమించేలా చర్యలు తీసుకుంటాం. సమస్య పరిష్కారానికి మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం... బ్యాంకర్లు కూడా సహకరించాలి. డ్వాక్రా గ్రూపు బ్యాంక్ ఖాతాలపై 15 రకాల ఛార్జీలు వేస్తున్నారు. బ్యాంకర్లు ఈ ఛార్జీలను తగ్గించాలి. భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. గత ప్రభుత్వం 22ఏ పేరుతో భూ వివాదాలు సృష్టించింది. ఇప్పుడు భూ రికార్డులకు పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తున్నాం. క్యూఆర్ కోడ్ ఇస్తూ పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. బ్యాంకర్లు కూడా బ్యాంక్ ఖాతాల కోసం క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశ పెట్టే అంశంపై ఆలోచన చేయాలి.ఇకపై రాష్ట్ర స్థాయీ బ్యాంకర్ల సమావేశానికి కలెక్టర్లను కూడా ఆహ్వానించండి."అని ముఖ్యమంత్రి సూచించారు.

**స్టార్టప్ లకు బ్యాంకర్ల సహకారం.**

ఈ సమావేశంలో స్టార్టప్ కంపెనీలకు చేయూత ఇచ్చే అంశం మీద కూడా సుదీర్ఘంగా చర్చించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పరిశ్రమలు ప్రారంభించే వారికి వివిధ బ్యాంకుల నుంచి మద్దతు ఇస్తున్నట్టు బ్యాంకర్లు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అమరావతి లోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రధాన కార్యాలయానికి యూనియన్ బ్యాంక్ సపోర్ట్ చేస్తోందని వెల్లడించారు. రాజమండ్రి స్పోక్ హబ్?కు ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, అనంతపురం స్పోక్ హబ్?కు కెనరా బ్యాంక్, విశాఖ స్పోక్ హబ్?కు పంజాబ్ నేషనల్ బ్యాంక్, తిరుపతి స్పోక్ హబ్?కు ఇండియన్ బ్యాంక్, విజయవాడ స్పోక్ హబ్?కు హెచ్డీఎఫ్సీ బ్యాంకులు సహకారం ఇస్తున్నట్టు ఆయా బ్యాంకర్ల ప్రతినిధులు చెప్పారు. ఇక లీడ్ బ్యాంకుగా యూనియన్ బ్యాంక్ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు తన సీఎస్సార్ నిధుల నుంచి రూ. 10 కోట్లు విరాళం ఇచ్చింది. రాష్ట్ర స్థాయీ బ్యాంకర్ల సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, యూనియన్ బ్యాంక్ ఎండీ, ఆర్బీఐ ప్రాంతీయ డైరెక్టర్, నాబార్డు జీఎం. ఎస?ల్ బీసీ సమావేశానికి హాజరైన వివిధ బ్యాంకులకు చెందిన ప్రతినిధులు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్లు హాజరయ్యారు.

## క్యారెక్టర్ లేని జగన్‌కి క్రెడిట్ కావాలా?



అమరావతి: క్రెడిట్ చోరీ అంటూ జగన్ చేస్తున్న విమర్శలను రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తిప్పికొట్టారు. ఐదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ ను చోరీ చేసిన జగన్ రెడ్డి... క్రెడిట్? చోరీ గురించి మాట్లాడితే ప్రజలు నువ్వుతున్నారని విమర్శించారు. క్యారెక్టర్ లేని జగన్ రెడ్డి.. క్రెడిట్ గురించి మాట్లాడుతున్నారా? అని మండిపడ్డారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఏం చేశారని క్రెడిట్ ఇవ్వాలని జగన్ రెడ్డిని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడంతో పాటు విద్యుత్ శాఖను సర్వనాశనం చేసినందుకు జగన్ రెడ్డికి కచ్చితంగా క్రెడిట్ ఇవ్వాల్సిందే అన్నారు. ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడంతో పాటు.. రూ.30 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేసినందుకు జగన్?కు క్రెడిట్ ఇవ్వాలా అని మంత్రి గొట్టిపాటి ప్రశ్నించారు. పీపీఏలను రద్దు చేసినందుకు కచ్చితంగా మరో క్రెడిట్ ఇవ్వాలంటూ విమర్శలు గుప్పించారు. మళ్లీ ఏ మొహం పెట్టుకుని.. జగన్ ఉండి ఉంటే.. అని మాట్లాడుతున్నావంటూ మండిపడ్డారు. నిజంగా జగన్ ఉండి ఉంటే ఆంధ్రప్రదేశ్ అప్పుల కుప్పగా మారేదని, విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం అయ్యేదని తీవ్ర స్థాయిలో మంత్రి గొట్టిపాటి విమర్శలు గుప్పించారు.

# ప్రజల ఆస్తుల మీద జగన్ బొమ్మలు

● ఏ అధికారంతో వేయించాడో ప్రజలకు చెప్పాలి ● ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వేరు, రీసర్వే వేరు ● ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో వైసీపీ నాయకులు దోపిడీకి యత్నం ● సాయి రెడ్డి ఈడీ విచారణ దృష్టి మళ్లించడానికే.. జగన్ మల్లగుల్లాలు ● ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయ సాయి రెడ్డి ఈడీ విచారణకు వెళ్లిన వేళ ప్రజలు, మీడియా దృష్టిని మరల్చడానికే జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశాడని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం మాట్లాడిన మంత్రి పయ్యావుల కేశవ్.. ప్రజలకు సంబంధించి ఆస్తులపై జగన్మోహన్ రెడ్డి బొమ్మలు వేసుకోవడానికి ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు. దీనిపై రాష్ట్ర ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలని ధ్వజమెత్తారు. జగన్ ప్రెస్ మీట్ లో రాష్ట్రానికి గాని, ప్రజలకు గాని ఉపయోగ పడే ఒక్క అంశం కూడా లేదన్నారు. జగన్ చేసిన తప్పులు, పాపాలు ఎదుటి వాళ్లకి అంటించే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. క్రెడిట్, క్రెడిబిలిటీ లేనటువంటి వ్యక్తి జగన్.. అలాంటి వ్యక్తి క్రెడిట్ ఎవరు తీసుకుంటారని హెద్దేవా చేశారు.

**ప్రజల ఆస్తిపై జగన్ బొమ్మలు ఎందుకు ?**

"పట్టా దారు పాస్ పుస్తకాల మీద జగన్ బొమ్మలు వేయించుకున్నాడు. రాళ్ల మీద ఏడు వందల కోట్లు ఖర్చు పెట్టి జగన్ బొమ్మలు వేయించుకొని ప్రజాధనం దుర్వినియోగం చేశాడు. ఏ అధికారంతో జగన్ బొమ్మలు ముద్రించుకున్నాడు. దీనిపై ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలి. ఇవన్నీ కూడా భూములు కాజేసే కుట్రలో భాగం కాదా? ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ కి రీసర్వేకి రెండు ముడిపెట్టి మాట్లాడుతున్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వేరు, రీసర్వే వేరు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ద్వారా మీరు దోపిడీకే ప్రయత్నం చేశారు. పాస్ పుస్తకాల మీద మీ బొమ్మలు వేసుకున్నారు, రాళ్ళ మీద మీ బొమ్మలు వేసుకున్నారు. చివరికి రేపు ఈ ఆస్తులు మావే అని చెప్పుకున్నా కూడా దిక్కులేనటువంటి పరిస్థితి తెచ్చారు." అని అన్నారు.

**లా అండ్ ఆర్డర్ గురించి జగన్ మాట్లాడటం సిగ్గు చేటు**

జగన్మోహన్ రెడ్డి లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడమంటే.. దెయ్యాలు వేదాలు వల్లించడమే. సొంత బాబాయిని హత్య చేసిన వాళ్లు ఆయన చుట్టూ తిరుగుతూ ఉంటే.. ఆ హత్యను టీడీపీకి అంటగట్టే ప్రయత్నం చేశాడని మండిపడ్డారు. జగన్ హయంలో తెలుగుదేశం పార్టీ నాయకుల మీద అనేక దాడులు చేశారని గుర్తు చేశారు. బోండా ఉమా, బుద్ధా వెంకన్నలను మాచర్లలో దాడి చేయించారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి చేయించి.. ఆ గుండాలను పక్కన పెట్టుకున్నాడని ధ్వజమెత్తారు. నందం సుబ్బయ్య, తోట చంద్రయ్యలను గొంతు కోసి హత్య చేశారన్నారు. జగన్ హయంలో అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అయ్యన్న పాత్రుడు లాంటి వాళ్లను రాత్రి మీద అరెస్టు చేశారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు గారు అమరావతిలో తిరిగితే రాళ్లు వేయించారని.. దానికి అప్పట్లో డీజీపీ రౌడీలకు వత్తాసు పలకుతూ.. వాళ్ల వాక్ స్వాతంత్రమని మాట్లాడరని గుర్తు చేశారు. వైఎస్. రాజశేఖర్ రెడ్డి మతాల పేరుతో రాజకీయం చేస్తే.. జగన్ కులాల పేరుతో రాజకీయం చేస్తున్నాడు. రాష్ట్రంలో ఒకప్పుడు ఫ్యాక్షన్ దెబ్బకి ఊళ్లు ఖాళీ చేసి పోయిన సంఘటనలు చూశామని.. నేడు కూటమి ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా పని చేస్తోందని చెప్పారు.

**శాంతి భద్రతల విషయంలో రాజీలేదు**

రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్న వేళ.. చూసి ఓర్వలేక లా అండ్ ఆర్డర్ సరిగ్గా లేదని పెట్టుబడుల దారులను తరమే ప్రయత్నం జగన్ చేస్తున్నాడని మండిపడ్డారు. విజయ సాయి రెడ్డి గారు ఈడీ విచారణకు వెళ్లిన వేళ.. జగన్ భయపడి.. ప్రజల దృష్టిని మరల్చేందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేశాడని విమర్శించారు. శాంతి భద్రత విషయంలో కూటమి ప్రభుత్వం రాజీ పడదని.. పార్టీలకు అతీతంగా ఎవరు తప్పు చేసిన శిక్షార్హులని పేర్కొన్నారు. సమాజంలో శాంతిని నెలకొల్పడం, ప్రజల ఆస్తులకు, ప్రాణాలకి, మానాలకి రక్షణ ఇవ్వడమే కూటమి ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆఫీసుపై దాడి చేస్తే.. కనీసం జగన్ స్పందించలేదని ధ్వజమెత్తారు. జగన్ అరాచకాలని ప్రజలు ఇంకా మర్చి పోలేదన్నారు. చివరకు జగన్ ప్రభుత్వంలో ఉద్యోగస్థులకు రక్షణ కరవైందన్నారు. వారు ధర్నాలు చేస్తే.. కేసులు పెట్టించారని విమర్శించారు. గ్రామ స్థాయి వాలంటీర్లు దగ్గర నుంచి డీజీపీల వరకు ప్రజల్ని భయపెట్టే ప్రయత్నం చేశారని.. అలాంటి జగన్ శాంతి భద్రతలు గురించి మాట్లాడటం సిగ్గు చేటని దుయ్యబట్టారు.

# హంద్రీ నీవా చరిత్రలో కీలక ఘట్టం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హంద్రీ--నీవా ప్రాజెక్టు ద్వారా రాయలసీమ జిల్లాలకు నీటి తరలింపులో ఏపీ ఇరిగేషన్ శాఖ సరికొత్త రికార్డు నెలకొల్పింది. ప్రాజెక్టు రూపకల్పనలో నిర్ణయించిన డిజైన్ కెపాసిటీని మించి తొలిసారి నీటిని డ్రా చేస్తూ, కేవలం 190 రోజుల్లోనే 40.109 టీఎంసీల మేర నీటిని కాల్వల ద్వారా రాయలసీమ జిల్లాలకు చెందిన రిజర్వాయర్లు, చెరువులకు మళ్లించడంలో అధికారులు విజయవంతమయ్యారు. ఇది హంద్రీ--నీవా చరిత్రలోనే కీలక ఘట్టంగా నిలిచింది. 2014 నుంచి 2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో హంద్రీ--నీవా ప్రాజెక్టులో పంపుల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతూ ఒక పంపు నుంచి ఆరు పంపుల వరకు నీటిని డ్రా చేసేలా వ్యవస్థను అభివృద్ధి చేశారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, మరో అడుగు ముందుకేస్తూ 12 పంపుల ద్వారా నీటిని తోడేందుకు వీలుగా పనులు చేపట్టింది. పంపుల ఏర్పాటు మాత్రమే కాకుండా, వంద రోజుల్లోనే కాల్వల వెడల్పు పనులను రికార్డు స్థాయిలో పూర్తి చేయడం ద్వారా నీటి తరలింపు సామర్థ్యాన్ని మరింత పెంచింది. హంద్రీ--నీవా విస్తరణ పనులను వేగవంతంగా చేపట్టి సీమ ప్రాంతానికి నమ్మకమైన నీటి వనరును అందించేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం నాటికి ప్రాజెక్టు డిజైన్ కెపాసిటీని మించి 40.109 టీఎంసీల నీటిని డ్రా చేసి రికార్డు సృష్టించిన విషయాన్ని సీఎంకు మంత్రులు వివరించారు. హంద్రీ--నీవా ప్రాజెక్టును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా స్పష్టమైన ప్రణాళికతో ముఖ్యమంత్రి వ్యవహరించారని మంత్రి పయ్యావుల తెలిపారు. ఈ పనులకు సహకరించిన ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుకు కూడా సీమ మంత్రులు ధన్యవాదాలు తెలియజేశారు. రాయలసీమ ప్రాంతంలోని అన్ని రిజర్వాయర్లు, చెరువులు నీటితో నిండాలని, చివరి ఎకరా వరకు నీళ్లందించి సీమను సస్యశ్యామలం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. హంద్రీ--నీవా నుంచి మరో అడుగు ముందుకేసి 50 టీఎంసీల మేర నీటిని డ్రా చేసి మరో రికార్డు సృష్టించాలని ఇరిగేషన్ మంత్రి నిమ్మలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.

# తండ్రికి తగ్గ తనయుడు మంత్రి లోకేశ్

● విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి ● లోకేశ్ పేరు మీద అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు ● రాష్ట్రాభివృద్ధిలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకం ● ఆయన పేరు వింటేనే గత పాలకుల వెన్నులో వణుకు ● రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉక్కుపాదంతో అణిచివేస్తాం : మంత్రి సవిత హెచ్చరిక



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రాభివృద్ధిలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పాత్ర అలుపెరగని కృషి చేస్తున్నారని, తండ్రికి తగ్గ తనయుడిగా పెట్టుబడుల సేకరణలో ఏపీని అగ్రగామిగా నిలబెట్టారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. మంత్రి నారా లోకేష్ పేరు వింటే గత పాలకుల వెన్నులో వణుకు పుడుతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, భయభ్రాంతులకు గురి చేసేవారిని ఉక్కు పాదంతో అణచి వేస్తామని హెచ్చరించారు. మంత్రి నారా లోకేశ్ జన్మదిన సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మను మంత్రి సవిత శుక్రవారం దర్శించుకుని ఆయన గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా తనను కలిసి విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రాభివృద్ధికి మంత్రి లోకేశ్ అవిరళ కృషి చేస్తున్నారన్నారు. దావోస్ సహా విదేశాల్లో పర్యటిస్తూ ఏపీకి పెట్టుబడులు తీసుకురావడంలో ఆయన కీలకంగా వ్యవహరిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 19 నెలల కాలంలో రూ.25 లక్షల కోట్లకుపైగా నిధులు ఏపీకి రాబట్టారన్నారు. విద్య, ఐటీ శాఖల మంత్రిగా లోకేశ్ సేవలు అభినందనీయమన్నారు.పతనమైన విద్యా వ్యవస్థను గాడిలో పెడుతూ, ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు.సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పథకం, తల్లికి వందనం పథకం అమలు చేసి అందరికీ విద్యను అందజేయడంలో విజయవంతమయ్యారన్నారు. మెగా డీఎస్సీకి వ్యతిరేకంగా 150కి పైగా కేసులు వేసినా వాటన్నింటినీ అధిగమించి 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేశారన్నారు. ఈ ఏడాది మరో డీఎస్సీ నిర్వహణకు సిద్ధమవుతున్నారన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యామిత్ర కిట్లు అందజేశారన్నారు. గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులను ఆకలి దప్పులతో మాడిస్తే, వారి కడుపు నింపేలా మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేసిన ఘనత మంత్రి లోకేశ్ దేనన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ మెగా పేరెంట్స్ మీటింగ్ లు నిర్వహించి, విద్యా వ్యవస్థలో విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములను చేశారన్నారు.

**లోకేశ్ పేరు వింటే వారి వెన్నులో వణుకు**

యువ గళం పాదయాత్రతో గత ప్రభుత్వ రాక్షస పాలనను అంతమొందించిన ఘనత మంత్రి లోకేష్ దేనని మంత్రి సవిత కొనియాడారు. ఆయన పేరు వింటేనే ఆ పాలకుల వెన్నులో వణుకు పుడుతోందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, భయభ్రాంతులకు గురి చేసేవారిని ఉక్కు పాదంతో అణచి వేస్తామని హెచ్చరించారు. సకల విద్యలకు దేవత అయిన సరస్వతీ దేవి పుట్టిన రోజున మంత్రి నారా లోకేష్ జన్మదినం జరుపుకోవడం ఆనందకరమన్నారు. ఏపీ సుభిక్షంగా ఉండాలని, రాష్ట్రం, ప్రజల కోసం వైసీపీ రాక్షసులతో పోరాడుతున్న మంత్రి నారా లోకేష్ కు మరింత శక్తినివ్వాలని ఆ లోకమాత దుర్గా దేవిని కోరుకున్నట్లు మంత్రి సవిత తెలిపారు. అంతకు ముందు దుర్గమ్మ దర్శనానికి వచ్చిన మంత్రి సవితకు ఆలయ చైర్మన్ రాధాకృష్ణ,ఆలయ ఈవో శీనా నాయక్, పాలక మండలి సభ్యులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. వేదాశ్వీరచన మండపంలో మంత్రి సవితను వేదపండితులు వేదాశ్వీరచనాలు, తీర్థ ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేశారు. వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసానికి వచ్చిన చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు పెన్నులను మంత్రి సవిత పంపిణీ చేశారు. వసంత పంచిత సందర్భంగా వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోడానికి వచ్చారు. క్యూలైన్లో ఉన్న భక్తులను మంత్రి సవిత ఆప్యాయంగా పలుకరించారు. దేవస్థానంలో చేసిన ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. వసంత పంచమి సందర్భంగా చేసిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు పేరేపి ఈశ్వర్, యర్రబోతు రమణ, పలువురు డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమల కల్తీ నెయ్యి కేసులో 36 మందిపై సీబీఐ సిట్ ఛార్జ్‌షీట్!

తిరుపతివ: ప్రపంచప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలలో శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి వాడే నెయ్యి కల్తీ చేసిన కేసులో సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ విచారణ పూర్తి అయింది. ఈ కేసుకు సంబంధించి నెల్లూరులోని ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు సంచలన విషయాలతో కూడిన తుది ఛార్జ్?షీట్?ను దాఖలు చేశారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో తిరుమలకు సరఫరా అయిన నెయ్యిలో భారీగా కల్తీ జరిగినట్లు విచారణలో శాస్త్రీయంగా నిర్ధారించారు.

**36 మంది నిందితులు.. 12 మంది టీటీడీ ఉద్యోగులు**

ఈ భారీ స్కామ్‌లో సిట్ మొత్తం 36 మందిని నిందితులుగా పేర్కొంది. వీరిలో 12 మంది టీటీడీ ఉద్యోగులు ఉన్నారు. ముఖ్యంగా మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాజీ వ్యక్తిగత సహాయకుడు కాసూరి చిన్న అప్పన్న పేరు ఛార్జ్‌షీట్‌లో ప్రముఖంగా ప్రస్తావించారు. నిబంధనలకు విరుద్ధంగా నెయ్యి సరఫరా చేసే కంపెనీలతో కుమ్మక్కై, కిలోకు రూ. 25 చొప్పున కమీషన్లు డిమాండ్ చేసినట్లు సిట్ ఆధారాలు సేకరించింది. ఈ మేరకు హవాలా మార్గాల్లో దాదాపు రూ. 50 లక్షల వరకు లంచాలు అప్పన్నకు అందినట్లు విచారణలో తేలింది. అప్పన్న ఎవరి కోసం ఇలా చేశాడో సీబీఐ తేల్చాల్సి ఉంది.

**బోలేబాబా డెయిరీ మాయాజాలం :** ఉత్తరాఖండ్?కు చెందిన బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ ఈ కుంభకోణంలో కీలక పాత్ర పోషించినట్లు సీబీఐ గుర్తించింది. అస్సలు పాలు, వెన్న సేకరించని ఈ డెయిరీ.. పామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్, ఇతర రసాయనాలను కలిపి కృత్రిమ నెయ్యి ని తయారు చేసి టీటీడీకి సరఫరా చేసింది. 2019-24 మధ్య సుమారు 68 లక్షల కిలోల కల్తీ నెయ్యిని రూ. 250 కోట్ల విలువైనది టీటీడీకి అంటగట్టినట్లు ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు.

# భారతీయులను ఏకం చేసిన నేతాజీ

● దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టారు ● టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేతాజీ జయంతి వేడుకలు ● నేతాజీ సేవలను కొనియాడిన నేతలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారత స్వాతంత్ర్య సంగ్రామంలో చిరస్మరణీయమైన పాత్ర పోషించిన గొప్ప విప్లవ వీరుడు, "ఆజాద్ హింద్ ఫౌజ్" వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి (పరాక్రమ్ దివస్) వేడుకలను నేడు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, ఏపీ బయోడైవర్సిటీ బోర్డ్ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్, ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్? గొట్టుముక్కల రఘురామరాజు, శ్రీశైలం ఆలయ కమిటీ మెంబర్ ఏవీ రమణ, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్ర బాబు, నేతలు పర్చూరి కృష్ణ, బొద్దులూరి వెంకటేశ్వరరావు, దేవతోటి నాగరాజు, పాతర్ల రమేష్, వల్లూరు కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు ర్పించి నేతాజీ సేవలను స్మరించుకున్నారు. అనంతరం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" అన్న నేతాజీ పిలుపు దేశ యువతలో అగ్నిని నింపిందని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీశాలి అని కొనియాడారు. నేతాజీ చూపిన దేశభక్తి, పోరాట పటిమ నేటి తరం నాయకులకు, యువతకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశం కోసం నేతాజీ పడిన తపనను స్ఫూర్తిగా తీసుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మళ్ళీ ప్రగతి పథంలో నడిపించడానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నేతాజీ వంటి మహనీయుల త్యాగాల వల్లనే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని గుర్తు చేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలకు అనుగుణంగా సమసమాజ స్థాపన కోసం, బలమైన దేశం కోసం మనమందరం ఏకమవ్వాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు.. నాకు రక్తం ఇవ్వండి మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అంటూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని సవాల్ చేసిన ధీరుడు సుభాష్ చంద్రబోస్. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన ఆయన జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపన ద్వారా ఆయన చూపిన పోరాట మార్గం స్వాతంత్ర్య సంగ్రామానికి నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు. నేతాజీ బోధించిన త్యాగం, ధైర్యం, క్రమశిక్షణ, స్వాభిమానం వంటి విలువలు నేటి తరానికి అత్యంత అవసరమన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలకన్నా దేశహితమే ముఖ్యమన్న భావనను ఆయన తన ప్రతి శ్వాసలో ప్రతిబింబింపజేశారని గుర్తు చేశారు. సుభాష్ చంద్రబోస్ కలలుగన్న బలమైన, స్వయం సమృద్ధ భారతదేశ నిర్మాణానికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన ఆశయాలను కార్యరూపంలోకి తీసుకువచ్చినప్పుడే నేతాజీకి మనం అందించే నిజమైన నివాళి అవుతుందని స్పష్టం చేశారు. ఈ పుణ్యదినాన మహానాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన దేశభక్తి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.






రాజధాని రైతులకు

## ఇ-లాటరీ ద్వారా 115 ప్లాట్ల కేటాయింపు

● నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా ప్లాట్లను కేటాయించిన అధికారులు ● రోడ్డు శూల లేని,ల్యాండ్ అక్విజిషన్ స్థలంలో లేని ప్లాట్లు మాత్రమే కేటాయిస్తున్నాం ● పల్లపు ప్రాంతాలు,సమాధుల సమీపంలో ప్లాట్లు కేటాయిస్తున్నారనేది కొంతమంది అపోహమాత్రమే ● దక్షిణ ముఖంగా వచ్చిన ప్లాట్లను మొదటి నుంచీ రోడ్డు శూల ప్లాటుగా పరిగణించలేదు ● రిటర్నబుల్ ప్లాట్ లేఅవుట్ రూల్స్ ప్రకారమే మొత్తం ప్రక్రియ.



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు ఇ-లాటరీ ద్వారా ప్లాట్ల కేటాయింపు జరిగింది.రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో పూర్తి పారదర్శకంగా నిబంధనల ప్రకారం అధికారులు లాటరీ ప్రక్రియ పూర్తి చేసారు..మొత్తం 16 సీఆర్డీఏ యూనిట్ల పరిధిలోని గ్రామాలకు సంబంధించి 145 ప్లాట్లు కేటాయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేసారు..అయితే వీటిలో 15 ప్లాట్లకు సంబంధించిన కొంతమంది రైతులు నిన్న(గురువారం)సాయంత్రం తమకు ప్రస్తుతానికి ప్లాట్ల కేటాయింపు వాయిదావేయాలని కోరారు...వీటితో పాటు శుక్రవారం(ఈరోజు)ఉదయం లాటరీ ప్రక్రియ ప్రారంభానికి ముందు సీఆర్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంచిన లేఅవుట్ పరిశీలించిన తర్వాత మరో 15 ప్లాట్లకు చెందిన రైతులు కూడా వాయిదావేయాలని కోరారు.ఈ మొత్తం 30 ప్లాట్లను మినహాయించి మిగిలిన 115 ప్లాట్లను లాటరీ ద్వారా రైతులకు కేటాయించారు. రైతులకు కేటాయించిన ప్లాట్లలో ఎక్కడా రోడ్డు శూల లేకుండా...అలాగే సీఆర్డీఏకు భూమి ఇవ్వని రైతుల ప్లాట్లలో ఎక్కడా కేటాయించలేదని సీఆర్డీఏ అధికారులు స్పష్టం చేసారు..అయితే కొంతమంది దక్షిణపు ముఖం ఉన్న ప్లాట్లను తీసుకోవడానికి అంగీకరించడం లేదని చెప్పారు...కానీ దక్షిణపు ముఖం ప్లాట్లు రోడ్డు శూల ప్లాట్లుగా పరిగణించకూడదని,గతంలో కూడా ఇదే విధంగా ప్లాట్లు కేటాయించామని అధికారులు తెలిపారు...మరోవైపు ప్రస్తుత పరిస్థితిలో కొన్ని ప్లాట్లు పల్లపు ప్రాంతంలో ఉన్నవని,సమాధులు దగ్గరగా ఉన్న ప్రాంతంలో కేటాయిస్తున్నారని కొంతమంది రైతులు తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారని అధికారులు చెప్పారు...ఇలాంటి ప్లాట్లను రిటర్నబుల్ ప్లాట్ లేఅవుట్ నిబంధనల ప్రకారం పూర్తిగా అభివృద్ధి చేసి ఇస్తామని సీఆర్డీఏ అధికారులు తెలిపారు.

## సరస్వతీ అవతారంలో కనకదుర్గమ్మ

● శ్రీ పంచమి సందర్భంగా ఇంద్రకీలాద్రిపై అమ్మవారి అలంకరణ
● 65 వేల మంది భక్తుల దర్శనం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శ్రీ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు కనువిందు చేశారు. చదువుల తల్లిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. క్యూలైన్లలో ఉదయం నుంచే భక్తుల సందడి నెలకొనగా, సాయంత్రం హారతుల సమయానికి ఆలయాన్ని దర్శించిన వారి సంఖ్య సుమారు 65 వేల మందికి చేరింది. రాత్రి వరకు ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తుల రద్దీని ముందుగానే ఊహించిన ఆలయ యంత్రాంగం, ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు క్యూలైన్లను నిరంతరం పర్యవేక్షించగా, అంతరాలయ దర్శనాన్ని ఉదయం 10 గంటల నుంచి నిలిపివేశారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకుల ద్వారా నిరంతరాయంగా తాగునీరు అందించడంతో పాటు పసిపిల్లల కోసం పాలు పంపిణీ చేశారు. దర్శనం ముగించుకుని వచ్చే విద్యార్థులకు మహా మండపం 6వ అంతస్తులో అమ్మవారి ఆశీస్సులతో పెన్ను, ఫోటో, శక్తి కంకణం, కుంకుమతో కూడిన ప్రత్యేక కిట్‌ను అందజేశారు. అదేవిధంగా భక్తులందరికీ అన్నప్రసాదం, అల్పాహారం ఎలాంటి అంతరాయం లేకుండా అందించారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్ సేవలను అందుబాటులో ఉంచారు.ఆలయ ఈవో శీనా నాయక్, ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ)తో పాటు ట్రస్ట్ బోర్డు సభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటించి భక్తుల సౌకర్యాలను సమీక్షించారు. భక్తులకు సంతృప్తికరమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా పనిచేసిన ఆలయ సిబ్బందిని, పోలీసు శాఖను వారు అభినందించారు. ఇదే సమయంలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సరస్వతీ యాగం, ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ వేలాది మంది చిన్నారులు ఓనమాలు దిద్దుతూ శ్రీ పంచమి వేడుకలను ఆధ్యాత్మికంగా ఘనంగా నిర్వహించారు.

వెలిగొండకు కొత్త ఊపిరి

# ఫీడర్ కాలువకు కాంక్రీటు కవచం!

● రూ.456 కోట్లతో మొదలు కానున్న ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు ● త్వరలో పనులకు సీఎం చంద్రబాబు భూమిపూజ ● వెలిగొండ ఫీడర్ కాలువ ఆధునీకరణకు సమగ్ర ఏర్పాట్లు ● రోజుకు 2,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీటు మిక్సింగ్‌కు ప్లాంట్లు ● ఈ ఏడాదిలోనే తొలి దశ పూర్తి చేయడమే లక్ష్యం ● నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చిన తర్వాతే.. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి : మంత్రి నిమ్మల రామానాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో : వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ఈ ఏడాదిలోనే పూర్తి చేసి రైతులకు నీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసింది. టన్నెల్ నుంచి వచ్చే నీటిని నల్లమల (వెలిగొండ) రిజర్వాయర్‌కు చేరవేసే అత్యంత కీలకమైన ఫీడర్ కాలువ ఆధునికీకరణ పనులకు సమస్తం సిద్ధమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో భూమిపూజ చేయనున్న నేపథ్యంలో కాంట్రాక్టు ఏజెన్సీ, ప్రాజెక్టు అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు. భూమిపూజ పూర్తయిన వెంటనే కాంక్రీటు పనులు ప్రారంభించేలా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన యంత్రాలు, నిర్మాణ సామగ్రి, మానవ వనరులను ఇప్పటికే ప్రాంతానికి తరలిస్తున్నారు. కాలువ కట్టలపై రాకపోకలకు అనువుగా ముళ్లపొదలను తొలగించి, చదును చేసే పనులు దాదాపు పూర్తయ్యాయి.వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ ఆధునికీకరణ పనులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సిద్ధమైంది. ఈ పనులకు త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమిపూజ చేయనున్న నేపథ్యంలో కాంట్రాక్టు పొందిన ఏజెన్సీతో పాటు ప్రాజెక్టు అధికారులు తక్షణమే పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు. భూమిపూజ పూర్తయ్యే సరికి కాంక్రీటు పనులు వెంటనే మొదలయ్యేలా అవసరమైన మౌలిక ఏర్పాట్లను వేగవంతం చేశారు. టన్నెల్ నుంచి వెలువడే నీటిని నల్లమల రిజర్వాయర్ (వెలిగొండ రిజర్వాయర్)కు చేరవేసే ఫీడర్ కాలువ అత్యంత కీలకమైన భాగంగా ఉండటంతో, దానిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో తవ్వి వదిలేసిన ఈ కాలువ ప్రస్తుతం నీటి పారుదలకు ఏమాత్రం పనికిరాని స్థితిలో ఉందని అధికారులు గుర్తించారు. అనేక చోట్ల కట్టలు తెగిపోవడం, మధ్యలో మేట వేయడం, భారీ రంధ్రాలు ఏర్పడడంతో కాలువ పూర్తిగా ధ్వంసమై ఉంది. ఈ పరిస్థితుల్లో ఫీడర్ కాలువను పూర్తిస్థాయిలో ఆధునికీకరించక తప్పదని నిర్ణయించిన ప్రభుత్వం, అందుకు అవసరమైన నిధులపై స్పష్టత తీసుకొచ్చింది. కాలువ ఆధునికీకరణకు రూ.476 కోట్లు అవసరమని ప్రాజెక్టు అధికారులు నివేదికలో పేర్కొనగా, ప్రభుత్వ అనుమతులతో పనులు పట్టాలెక్కాయి.

**ముందస్తు ఏర్పాట్లు పూర్తి :** పనులు వేగంగా సాగేందుకు ముందస్తుగా కాలువ కట్టలపై రాకపోకలకు అనువుగా ముళ్లపొదలను తొలగించడం, చదును చేయడం వంటి పనులు పూర్తిచేశారు. భారీ యంత్రాలు, నిర్మాణ సామగ్రిని తరలించేందుకు అవసరమైన మార్గాలను సిద్ధం చేశారు. కాంక్రీటు పనులకు ఆటంకం లేకుండా ఉండేందుకు బ్యాచింగ్ ప్లాంట్ల ఏర్పాటు చేపట్టారు.ప్రస్తుతం ఒక బ్యాచింగ్ ప్లాంట్‌ను ఇప్పటికే సిద్ధం చేయగా, మరో మినీ బ్యాచింగ్ ప్లాంట్‌ను 18 కిలోమీటర్ల ప్రాంతంలో త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ఈ రెండు ప్లాంట్ల ద్వారా రోజుకు కనీసం 2,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీటు మిక్సింగ్ చేసే సామర్థ్యాన్ని సాధించనున్నారు. దీంతో సీఎం భూమిపూజ చేసిన వెంటనే కాంక్రీటు పనులు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయి.

**ఈ ఏడాదిలోనే తొలి దశ పూర్తి లక్ష్యం :** వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఏడాదిలోనే పూర్తి చేసి రైతులకు నీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. గత ఏడాది నుంచి ఎదురవుతున్న సాంకేతిక, పరిపాలనా అటంకాలను ఒక్కొక్కటిగా అధిగమిస్తూ పనులు ముందుకు సాగుతున్నాయి.జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా సీఎం ఆదేశాలతో వెలిగొండ ప్రాజెక్టుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. వివిధ శాఖల మధ్య సమన్వయం పెంచి సమస్యలను పరిష్కరించడంతో పనులు గణనీయంగా ముందుకు వచ్చాయని అధికారులు చెబుతున్నారు.

**కీలక దశలో ఫీడర్ కాలువ :** టన్నెల్ నుంచి నీరు వెలుపలికి వచ్చిన తరువాత అది రిజర్వాయర్‌కు చేరాలంటే ఫీడర్ కాలువ సక్రమంగా ఉండటం అత్యవసరం. ఈ నేపథ్యంలో కాలువ ఆధునికీకరణ పనులు పూర్తి కావడం వెలిగొండ ప్రాజెక్టు విజయానికి కీలకంగా మారనుంది. ఫీడర్ కాలువ పనులు పూర్తయితే టన్నెల్ నుంచి వచ్చే నీటిని నిరంతరంగా నిల్వ చేయడం, సాగునీటి అవసరాలకు వినియోగించడం సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు. సీఎం భూమిపూజతో ఈ పనులు అధికారికంగా ప్రారంభమవ్వనున్న నేపథ్యంలో వెలిగొండ ప్రాజెక్టుపై మరోసారి ఆశలు పెరిగాయి. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు పూర్తయితే, ప్రకాశం జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న సాగునీటి లభ్యత సాధ్యమవుతుందని భావిస్తున్నారు. సీఎం భూమిపూజ చేసిన క్షణం నుంచే కాంక్రీటు పనులు ఆగకుండా సాగేందుకు ఈ ఏర్పాట్లు దోహదపడనున్నాయి.

**రైతులకు కీలక ఆశ :** టన్నెల్ నుంచి నీరు బయటకు వచ్చిన తర్వాత అది రిజర్వాయర్‌కు చేరాలంటే ఫీడర్ కాలువ సక్రమంగా ఉండటం అత్యవసరం. ఈ కాలువ ఆధునికీకరణ పూర్తయితే వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటి నిల్వలు సమర్థవంతంగా వినియోగంలోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు. దీని వల్ల ప్రకాశం జిల్లా సహా పరిసర ప్రాంతాల్లో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశాలు ఉన్నాయి. భూమిపూజతో ఈ పనులు అధికారికంగా ప్రారంభమవ్వనున్న నేపథ్యంలో వెలిగొండ ప్రాజెక్టుపై మరోసారి ఆశలు పెరిగాయి. ప్రభుత్వం నిర్దేశించిన కాలపరిమితిలో పనులు పూర్తయితే, దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న రైతులకు సాగునీటి భరోసా అందనుంది.

**వెలుగొండ ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయి మంత్రి పరిశీలన :** నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వెంట నడుచుకుంటూ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో నిమ్మల.రామానాయుడు మాట్లాడుతూ . వారం రోజులలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించి, సమీక్ష చేపడతారు అని వెల్లడించారు. రూ.456 కోట్లతో చేపట్టిన ఫీడర్ కెనాల్ లైనింగ్, 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనులకు చంద్రబాబు భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ ఏడాది సీజన్ మొదలయ్యేలోగా నల్లమల సాగర్ రిజర్వాయర్ నింపే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయన్నారు.



5 ఏళ్ళ జగన్ పాలనలో టన్నెల్-2లో 745 మీటర్లు బెంచింగ్, 705 మీటర్లు లైనింగ్, మాత్రమే చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 18 నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్ పనులు, 3644 మీటర్ల లైనింగ్ పూర్తి చేశామన్నారు.

గత ప్రభుత్వం 5 ఏళ్ళలో బెంచింగ్ 745 మీటర్లు చేస్తే, కూటమి ప్రభుత్వం లో 18 నెలల్లోనే 6,579 మీటర్లు పూర్తి చేశాం అని చెప్పారు. డిసెంబర్ లో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు, మొత్తంగా 816 మీటర్ల లైనింగ్ పనులు చేశామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం 5 ఏళ్ళలో చేసిన లైనింగ్ పనిని, తాము 50 రోజుల్లోనే చేసి చూపించామన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే టన్నెల్-2లో టిబిఎం మెషిన్ తొలగింపు పనులు మొదలుపెడతామన్నారు. ఫీడర్ కెనాల్ లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి, గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు అని అన్నారు. నేడు వెలిగొండ ఫీడర్ కెనాల్ కు చంద్రబాబు భూమి పూజ చేస్తుంటే నాడు పూర్తయినట్లుగా జాతికి అంకితం అంటూ మోసం, దగా చేశారు అని మంత్రి ధ్వజమెత్తారు.

కూటమి ప్రభుత్వం రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టి, జూన్ నాటికి పూర్తిచేయబోతుందని ప్రకటించారు. నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. చుక్కనీరు ఇవ్వకుండా, జాతికి అంకితం అంటూ ప్రకాశం జిల్లా రైతులను మోసం చేసి, జగన్ చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పిదం చేశారని మంత్రి నిమ్మల.రామానాయుడు దుమ్మెత్తిపోశారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి గారు, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ ఎరిక్షన్ బాబు గారు, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు గారు పాల్గొన్నారు. అలాగే ఒంగోలు, మార్కాపురం జాయింట్ కలెక్టర్లు, ప్రాజెక్ట్ ఎస్ఈ, ఈఈలు, ఇతర సీనియర్ అధికారులు హాజరై పనుల వివరాలను సమర్పించారు.

## మూడేళ్లలో యూనిట్‌కు రూ.1.19 తగ్గింపుకు చర్యలు

● పెట్టుబడులతో ఆతిథ్యం, పర్యాటక రంగాలకు ఊతం ● విద్యుత్ ఛార్జీల ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమిదే
● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా రాబోయే మూడేళ్లలో యూనిట్ ఛార్జీలో రూ.1.19 వరకు తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలూ చేపడుతున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యేలు గల్లా మాధవి, మోహ్మద్ నజీర్, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తో కలిసి గుంటూరులో సిగ్నేచర్ కన్వెన్షన్ సెంటర్ ను మంత్రి గొట్టిపాటి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం నిర్దేశిత లక్షాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను గాడిలో పెడుతున్నామని వెల్లడించారు. నాణ్యమైన విద్యుత్ తక్కువ ధరలకు అందిస్తే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తాయని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులు వస్తే, ఆతిథ్య, పర్యాటక రంగాలకు ఊతం వస్తుందన్నారు. కన్వెన్షన్ సెంటర్లు, హోటళ్లతో పాటు అనేక రంగాలలో ఉద్యోగ అవకాశాలూ మెరుగు పడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ యువత భవితకు భరోసా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు యూనిట్ విద్యుత్ ఛార్జీ రూ.5.19 ఉండేదని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. దీనిలో ఇప్పటికే 29 పైసలు తగ్గించినట్లు తెలిపారు. ఈ తగ్గింపు వలన ఇప్పటికే ఏటా రూ.2,320 కోట్లు ఆదా అవుతుందని చెప్పారు. మరో 90 పైసలు తగ్గింపుకు చర్యలు చేపట్టామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. వచ్చే మూడేళ్లలో రూ.5.19 నుంచి రూ.4కు యూనిట్ ఛార్జీ తగ్గించే దిశగా చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. అదే విధంగా 13 పైసలు ట్రూ డౌన్ చేసినట్లు మంత్రి చెప్పారు. భారత దేశ చరిత్రలో విద్యుత్ ఛార్జీలను ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమిదే అన్నారు. సీఎంతో పాటు ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కూడా దావోస్ పర్యటనల వంటి వివిధ కార్యక్రమాల ద్వారా., దేశ విదేశాల నుంచి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా కృషి చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు పారిశ్రామికవేత్తలు, వ్యాపారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

## దళితుల సంక్షేమంపై జగన్ మొసలి కన్నీళ్లు

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దళిత పారిశ్రామికవేత్తల గురించి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిన్నటి ప్రెస్ మీట్‌లో మాట్లాడిన మాటలన్నీ అబద్ధాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య కొట్టిపారేశారు. దళితుల పట్ల జగన్ చూపిస్తున్నది కపట ప్రేమ మాత్రమేనని మండిపడ్డారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ గారు తన హయాంలో దళితుల కోసం చాలా చేశానని చెప్పుకోవడం హాస్యాస్పదమని, రికార్డులు వేరేలా ఉన్నాయని వివరించారు. జగన్ పాలనలో 5 ఏళ్లలో దళిత పారిశ్రామికవేత్తలకు ఇచ్చింది కేవలం రూ.413.80 కోట్లు (అంటే సంవత్సరానికి సరాసరి 80 కోట్లు మాత్రమే. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన ఈ ఏడాదిన్నర కాలంలోనే రూ. 267.69 కోట్లు విడుదల చేశారు. (అంటే సంవత్సరానికి సరాసరి 178 కోట్లు). ఏడాదికి రూ. 80 కోట్లు ఇచ్చిన మీరు గొప్పా? లేదా రూ.178 కోట్లు ఇస్తున్న చంద్రబాబు గారు గొప్పా? అని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో దళితులపై జరిగిన అకృత్యాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగినందుకు వేధించి, ప్రాణం పోయేలా చేశారు. వరప్రసాద్ ఇసుక లారీల అక్రమాలను ప్రశ్నించినందుకు పోలీస్ స్టేషన్‌లో బోడిగుండు కొట్టించారు. కిరణ్ ? ఓం ప్రతాప్ లు పోలీసుల దెబ్బలకు, అనుమానాస్పద స్థితిలో దళిత యువకులు ప్రాణాలు కోల్పోతే జగన్ ఎందుకు సమీక్ష చేయలేదు? జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో దళిత మహిళపై అఘాయిత్యం జరిగితే కనీసం పరామర్శించలేదని విమర్శించారు. చంద్రబాబు గారు దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన 27 ఎస్సీ, ఎస్టీ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని ధ్వజమెత్తారు. విదేశీ విద్య (రూ. 15 లక్షల సాయం) పథకాన్ని ఆపేసి దళిత బిడ్డల భవిష్యత్తును దెబ్బతీశారన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ కు చెందిన రూ.29,000 కోట్ల నిధులను వేరే పథకాలకు మళ్లించి దళితులకు అన్యాయం చేశారని ఆరోపించారు. దళితులను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, వారిని యజమానులుగా మార్చేందుకు చంద్రబాబు గారు ఇన్నోవా కార్లు ఇచ్చారని గుర్తు చేశారు. జూపూడి ప్రభాకర్ గారూ, మీరు ఇప్పుడు జగన్ పక్కనే తిరుగుతున్నారు కదా.. ఒక్కసారి గతాన్ని గుర్తు చేసుకోండి. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితులకు ఇన్నోవా కార్లు ఇచ్చి వారిని ఓనర్లను చేశారు. అప్పుడు ఆ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్నది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఆనాడు చంద్రబాబు గారు దళిత రైతుల కోసం వేలాది ఎకరాల భూమిని కొని పంపిణీ చేసిన మాట వాస్తవం కాదా? మీకు దమ్ముంటే, జగన్ పక్కన నిలబడి చంద్రబాబు గారు దళితులకు మేలు చేశారు అని నిజం చెప్పగలరా? అంటూ సవాల్ విసిరారు.

జగన్ గారూ.. మీ నాన్న గారు (వైఎస్సార్) కానీ, మీరు కానీ దళితులను కేవలం ఒక ఓటు బ్యాంకు లాగే చూశారు తప్ప, వారిని ఆర్థికంగా ఎదగనివ్వలేదు. కేవలం ఎన్నికలప్పుడు ప్రేమ చూపించి, ఆ తర్వాత వారిని పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న అంటరానితనం, వివక్ష వంటి సామాజిక సమస్యలను వేళ్లతో సహా పెకిలించి వేయాలని చంద్రబాబు గారు నిర్ణయించుకున్నారు. అందుకే ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశారు. పున్నయ్య కమిషన్ ఊరూరా తిరిగి, దళితులు పడుతున్న ఇబ్బందులను అధ్యయనం చేసి ప్రభుత్వానికి 42 కీలకమైన సూచనలు ఇచ్చింది. చంద్రబాబు గారు ఆ సూచనలను కేవలం కాగితాలకే పరిమితం చేయలేదు. తన క్యాబినెట్ మీటింగ్‌లో ఆ 42 సూచనలను ఏకగ్రీవంగా ఆమోదించి, దళితుల సంక్షేమం కోసం విప్లవాత్మక మార్పులు తెచ్చారు. ఈరోజు మనం చూస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పడిందన్నా, వారికి ప్రత్యేక రక్షణ దొరుకుతుందన్నా అది ఆనాటి చంద్రబాబు గారి కృషి ఫలితమే. దళితుల జీవితాల్లో వెలుగులు నింపేలా చట్టాలను, పథకాలను రూపొందించిన ఘనత కేవలం తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది. కోవిడ్ మహమ్మారి సమయంలో పనులు లేక దళిత వర్గాలు ఆకలితో అలమటిస్తుంటే, కనీసం రెండు సంవత్సరాల పాటు కరెంట్ బిల్లులు మినహాయించాలని తాము కోరామని గుర్తు చేశారు. కానీ జగన్ ప్రభుత్వం దానికి ససేమిరా అని నిరాకరించిందని, ఆనాడు కనికరం చూపని వ్యక్తి ఈరోజు దళితుల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. జగన్ గారూ.. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీరు దళితుల వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఇప్పుడు అధికారం పోయి, కుర్చీ చేజారిపోయేసరికి మీకు మళ్ళీ దళితులు గుర్తున్నారా? మీ ప్రేమ అంతా కేవలం అధికారం కోసమే తప్ప, దళితుల మీద కాదన్నారు. పారిశ్రామికవేత్తలను, దళిత సంఘాలను రెచ్చగొట్టి ప్రభుత్వం మీదకు ఉసిగొల్పాలని చూస్తున్నారు. దళితులను కేవలం మీ రాజకీయ అవసరాల కోసం అడ్డం పెట్టుకోవడం మీకు అలవాటే. ఆందోళనలు చేయండి, ఉద్యమాలు చేయండి అని మీరు చెబుతుంటే.. అది దళితుల మీద ప్రేమతో కాదు, కూటమి ప్రభుత్వంపై ఉన్న కక్షతోనే అని అందరికీ అర్థమవుతోందన్నారు. మీ ఐదేళ్ల పాలనలో దళితులకు మీరు చేసింది ఎంత? మా కూటమి ప్రభుత్వం ఈ కొద్ది కాలంలోనే చేసింది ఎంత? ఎక్కడికి రమ్మన్నా మేము సిద్ధం. మీరు ఇచ్చిన ఆ అరకొర నిధులు, మేము ఇస్తున్న భారీ ప్రోత్సాహకాలపై రికార్డులతో సహా చర్చిద్దామని సవాల్ విసిరారు. దళిత వర్గాలారా.. జగన్ మోహన్ రెడ్డి గారి కపట ప్రేమను, ఆయన వేసే మాయ వలలను గుర్తించండి. ఆయన మాటలు నమ్మి రాజకీయ క్రీడలో పావులుగా మారొద్దు. మన సంక్షేమం కోరే చంద్రబాబు గారి ప్రభుత్వానికి అండగా ఉందామని విజ్ఞప్తి చేశారు.



# వైసీపీలో కోటరీ కుట్ర..?

● విజయసాయి రెడ్డి ఆరోపణల్లో నిజం ఎంత? ● వైసీపీలో వ్యతిరేక శక్తులు జగన్ పాలనను సవాలుగా చూస్తున్నాయా! ● కోటరీ వ్యవస్థ వల్లే జగన్ అధికారాన్ని కోల్పోయారా? ● పాదయాత్రలతో జగన్ ప్రభావం పెరుగుతుందా..?

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : వైసీపీ పరాజయం తర్వాత ఆ పార్టీకి, ఎంపీ పదవికీ, రాజకీయాలకు గుడ్ బై చెప్పేసిన ఒకప్పటి కీలక నేత విజయసాయిరెడ్డి వైసీపీ అధినేత జగన్ ను ఉద్దేశించి వేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అవుతున్నాయి. వైసీపీ లోని కోటరీ వ్యవస్థను జగన్ నమ్మరాని, ఈ కోటరీని నమ్ముకున్నంత కాలం జగన్ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదు.. ఎన్ని పాదయాత్రలు చేసినా కూడా అవకాశం లేదంటూ ఘాటైన వ్యాఖ్యలు చేయడం తీవ్ర సంచాలంగా మారాయి.వైసీపీ లోని అంతర్గత శక్తి విభజన పై విజయసాయి రెడ్డి చేసిన ఆరోపణలు రాజకీయ వర్గాల్లో సంచలంగా మారాయి. కోటరీ వ్యవస్థ వల్లే జగన్ అధికారాన్నికోల్పోయారని, ఈ కోటరీని నమ్ముకున్నంత కాలం జగన్ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదు.. ఎన్ని పాదయాత్రలు చేసినా కూడా అవకాశం లేదంటూ ఘాటైన వ్యాఖ్యలు చేయడం తీవ్ర కలకలం రేపుతున్నాయి. జగన్ కు 15 ఏళ్లు పాలేరులాగా పని చేశాను.. కానీ కోటరీ మాటలు నమ్మి నన్ను పొగబెట్టి బయటకు పంపించి వేశారు. పండించిందంతా కోటరీలో ఉన్నవాళ్ళు తిన్నారంటూ విజయసాయి రెడ్డి వ్యాఖ్యానించారు. ఒక వైపు జగన్ పాదయాత్ర చేస్తానని ప్రకటించిన నేపథ్యంలో విజయ సాయి రెడ్డి చేసిన ఈ వ్యాక్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. కొంత మంది ఈ ఆరోపణలను రాజకీయ ప్రచారం మాత్రమేనని కొట్టి పారేస్తున్నారు. పార్టీ వర్గాల్లో కూడా ఈ ఆరోపణల పై మిశ్రమ స్పందన ఉంది. కొందరు నేతలు విజయసాయి వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత అభిప్రాయమని భావిస్తే, మరికొందరు పార్టీ లోపల గల కోటరీ వ్యవస్థ పై కొత్త చర్చలు రావడానికి ఇది కారణమని చెబుతున్నారు. విజయసాయి రెడ్డి అభిప్రాయం రాజకీయ ప్రాధాన్యత ఉన్నప్పటికీ, పార్టీ లోని సార్వత్రిక అవస్థను మొత్తం ప్రతిబింబించడం లేదు. ఈ ఆరోపణలు వైసీపీ లోని అంతర్గత రాజకీయ వ్యూహాలను, కోటరీ వ్యవస్థ ప్రభావాన్ని మరింత సమీక్షించాల్సిన అవసరాన్ని రేపుతున్నాయి.అయితే, జగన్ చుట్టూ కోటరీ ఉందంటూ విజయసాయి వ్యాఖ్యలు చేయడం ఇది మొదటిసారి కాదు. తాను రాజీనామా చేసినప్పుడు నుంచి ఇప్పటివరకు చాలా సందర్భాల్లో ఆయన జగన్ కోటరీ పై నిప్పులు చెరుగుతున్నారు. మొన్నటికి మొన్న అమ్ముడు పోయిన "కోటరీల" మధ్య "బందీలుగా" ఉన్న ఓ ప్రజా నాయకులారా ఆలోచించుకోండి. భవిష్యత్తులో ఇక్కడ మీకూ ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించండి! .. అంటూ సంచలన ట్వీట్ కూడా చేసి చర్చకు తెరలేపారు. ఇప్పుడు జగన్ అధికారంలోకి రావడానికి ఆ కోటరీ అడ్డు అంటూ మరోసారి సంచలన ప్రకటన చేశారు. తాను ఏ పార్టీలో చేరబోను అని చెబుతున్న విజయసాయి.. జగన్ తన చుట్టూ ఉన్న కోటరీని తప్పిస్తే మళ్లీ వైసీపీలోకి వెళ్తారా..? అనే ప్రశ్న కూడా వినిపిస్తోంది.అయితే ఇదిలా ఉండగా, ఏపీలో గతేడాది వైసీపీ పరాజయం తర్వాత ఆ పార్టీకి, ఎంపీ పదవికీ, రాజకీయాలకు గుడ్ బై చెప్పేసిన విజయసాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పడం పై యూటర్న్ తీసుకున్నారు. ఇప్పుడు తిరిగి రాజకీయాల్లోకి వస్తానని ప్రకటించారు. మద్యం కుంభకోణంలో ఈడీ విచారణకు హాజరై తిరిగి వెళ్తూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల నుంచి తాను తప్పుకోనని విజయసాయిరెడ్డి ప్రకటించారు. తన భవిష్యత్ ప్రణాళికలను త్వరలో ప్రకటిస్తానని వెల్లడించారు. ఈ నెల 25తో తనకు రాజకీయాల్లో ఏడాది ముగుస్తుందని, తిరిగి రాజకీయాల్లోకి వస్తానని తెలిపారు. జగన్ కూడా తొలిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 25 ఏళ్లు ఉంటానని అనుకున్నారని, ఇప్పుడు చంద్రబాబు-లోకేష్ కూడా 30 ఏళ్లు ఉంటామని అనుకుంటున్నారని, కానీ అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు. కూటమి అలాగే కొనసాగితే జగన్ అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్నారు. అయితే కోటరీ వ్యవస్థ ఇలాగే కొనసాగితే జగన్ మళ్లీ అధికారంలోకి రారని తేల్చిచెప్పేశారు. కూటమిని విడగొడితేనే జగన్‌కు మళ్లీ అధికారం అన్నారు. తాను జగన్‌ను విమర్శించలేదని, ఆయనే నన్ను విమర్శించారని తెలిపారు. తాను ప్రలోభాలకు లొంగిపోయానని జగన్ అన్నారని,ఆ వ్యాఖ్యలను జగన్ వెనక్కి తీసుకోవాలని విజయసాయి రెడ్డి కోరారు.

**బీజేపీలో చేరాలనుకున్నా... :** కానీ విజయసాయిరెడ్డి వైసీపీకి రాజీనామా చేసి బీజేపీలో చేరతారనుకున్నారు. కానీ ఆయన చేరలేదు. చేరలేదా? బీజేపీ నేతలు చేర్చుకోలేదా? అన్నది పక్కన పెడితే తాను వ్యవసాయం చేసుకుంటానని చెప్పిన విజయసాయిరెడ్డి తిరిగి రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నట్లు కనపడుతుంది. అయితే జగన్ నీడగా ఉన్న విజయసాయిరెడ్డిని ఏపీలోని ఏ పార్టీ చేర్చుకునే అవకాశం లేదు. ఏదైనా చేర్చుకుంటే ఒక్క బీజేపీ మాత్రమే ఆ సాహసం చేయాలి. కానీ బీజేపీ రాష్ట్ర నేతలు సాయిరెడ్డి చేరికకు మోకాలడ్డే అవకాశాలున్నాయి. అందుకే ఆయన జగన్ పట్ల సాఫ్ట్ కార్నర్ ను ప్రదర్శిస్తున్నారంటున్నారు. తాజాగా విజయసాయిరెడ్డి చేసిన ట్వీట్ కూడా జగన్ ను హెచ్చరించినట్లు ప్రచారం జరుగుతున్నా.. జగన్ మేలుకోవాలని సూచించినట్లే అర్థమవుతుందంటున్నారు.




### రాజధాని రైతులకు

## ఇ-లాటరీ ద్వారా 115 ప్లాట్ల కేటాయింపు

● నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా ప్లాట్లను కేటాయించిన అధికారులు ● రోడ్డు శూల లేని,ల్యాండ్ అక్విజిషన్ స్థలంలో లేని ప్లాట్లు మాత్రమే కేటాయిస్తున్నాం ● పల్లపు ప్రాంతాలు,సమాధుల సమీపంలో ప్లాట్లు కేటాయిస్తున్నారనేది కొంతమంది అపోహమాత్రమే ● దక్షిణ ముఖంగా వచ్చిన ప్లాట్లను మొదటి నుంచి రోడ్డు శూల ప్లాట్లుగా పరిగణించలేదు ● రిటర్నబుల్ ప్లాట్ లేఅవుట్ రూల్స్ ప్రకారమే మొత్తం ప్రక్రియ.



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు ఇ-లాటరీ ద్వారా ప్లాట్ల కేటాయింపు జరిగింది.రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో పూర్తి పారదర్శకంగా నిబంధనల ప్రకారం అధికారులు లాటరీ ప్రక్రియ పూర్తి చేశారు...మొత్తం 16 సీఆర్డీఏ యూనిట్ల పరిధిలోని గ్రామాలకు సంబంధించి 145 ప్లాట్లు కేటాయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు...అయితే వీటిలో 15 ప్లాట్లకు సంబంధించిన కొంతమంది రైతులు నిన్న(గురువారం)సాయంత్రం తమకు ప్రస్తుతానికి ప్లాట్ల కేటాయింపు వాయిదావేయాలని కోరారు...వీటితో పాటు ఈ క్రమం(ఈరోజు)ఉదయం లాటరీ ప్రక్రియ ప్రారంభానికి ముందు సీఆర్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంచిన లేఅవుట్ పరిశీలించిన తర్వాత మరో 15 ప్లాట్లకు చెందిన రైతులు కూడా వాయిదావేయాలని కోరారు.ఈ మొత్తం 30 ప్లాట్లను మినహాయించి మిగిలిన 115 ప్లాట్లను లాటరీ ద్వారా రైతులకు కేటాయించారు. రైతులకు కేటాయించిన ప్లాట్లలో ఎక్కడా రోడ్డు శూల లేకుండా...అలాగే సీఆర్డీఏకు భూమి ఇవ్వని రైతు ప్లాట్లలో ఎక్కడా కేటాయించలేదని సీఆర్డీఏ అధికారులు స్పష్టం చేసారు..అయితే కొంతమంది దక్షిణపు ముఖం ఉన్న ప్లాట్లను తీసుకోవడానికి అంగీకరించడం లేదని చెప్పారు...కానీ దక్షిణపు ముఖం ప్లాట్లు రోడ్డు శూల ప్లాట్లుగా పరిగణించకూడదని,గతంలో కూడా ఇదే విధంగా ప్లాట్లు కేటాయించామని అధికారులు తెలిపారు...మరోవైపు ప్రస్తుత పరిస్థితిలో కొన్ని ప్లాట్లు పల్లపు ప్రాంతంలో ఉన్నవని,సమాధుల దగ్గరగా ఉన్న ప్రాంతంలో కేటాయిస్తున్నారని కొంతమంది రైతులు తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారని అధికారులు చెప్పారు.



ఏపీ స్టేట్ బ్యూరో : వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ఈ ఏడాదిలోనే పూర్తి చేసి రైతులకు నీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసింది. టన్నెల్ నుంచి వచ్చే నీటిని నల్లమల (వెలిగొండ) రిజర్వాయర్‌కు చేరవేసే అత్యంత కీలకమైన ఫీడర్ కాలువ ఆధునికీకరణ పనులకు సమస్తం సిద్ధమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో భూమిపూజ చేయనున్న నేపథ్యంలో కాంట్రాక్టు ఏజెన్సీ, ప్రాజెక్టు అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు. భూమిపూజ పూర్తయిన వెంటనే కాంక్రీటు పనులు ప్రారంభించేలా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన యంత్రాలు, నిర్మాణ సామగ్రి, మానవ వనరులను ఇప్పటికే ప్రాంతానికి తరలిస్తున్నారు. కాలువ కట్టలపై రాకపోకలకు అనువుగా ముళ్లపొదలను తొలగించి, చదును చేసే పనులు దాదాపు పూర్తయ్యాయి.వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ ఆధునీకరణ పనులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సిద్ధమైంది. ఈ పనులకు త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమిపూజ చేయనున్న నేపథ్యంలో కాంట్రాక్టు పొందిన ఏజెన్సీతో పాటు ప్రాజెక్టు అధికారులు తక్షణమే పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు. భూమిపూజ పూర్తయ్యే సరికి కాంక్రీటు పనులు వెంటనే మొదలయ్యేలా అవసరమైన మౌలిక ఏర్పాట్లను వేగవంతం చేశారు. టన్నెల్ నుంచి వెలుపలికి నీటిని నల్లమల రిజర్వాయర్ (వెలిగొండ రిజర్వాయర్)కు చేరవేసే ఫీడర్ కాలువ అత్యంత కీలకమైన భాగంగా ఉండటంతో, దానిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో తవ్వి వదిలేసిన ఈ కాలువ ప్రస్తుతం నీటి పారుదలకు ఏమాత్రం పనికిరాని స్థితిలో ఉందని అధికారులు గుర్తించారు. అనేక చోట్ల కట్టలు తెగిపోవడం, మధ్యలో మేట వేయడం, భారీ రంధ్రాలు ఏర్పడటంతో కాలువ పూర్తిగా ధ్వంసమై ఉంది. ఈ పరిస్థితుల్లో ఫీడర్ కాలువను పూర్తిస్థాయిలో ఆధునీకరించక తప్పదని నిర్ధారించిన ప్రభుత్వం, అందుకు అవసరమైన నిధులపై స్పష్టత తీసుకొచ్చింది. కాలువ ఆధునీకరణకు రూ.476 కోట్లు అవసరమని ప్రాజెక్టు అధికారులు నివేదిక పేర్కొనగా, ప్రభుత్వ అనుమతులతో పనులు పట్టాలెక్కాయి.

**ముందస్తు ఏర్పాట్లు పూర్తి :** పనులు వేగంగా సాగేందుకు ముందస్తుగా కాలువ కట్టలపై రాకపోకలకు అనువుగా ముళ్లపొదలను తొలగించడం, చదును చేయడం వంటి పనులు పూర్తిచేశారు. భారీ యంత్రాలు, నిర్మాణ సామగ్రిని తరలించేందుకు అవసరమైన మార్గాలను సిద్ధం చేశారు. కాంక్రీటు పనులకు ఆటంకం లేకుండా ఉండేందుకు బ్యాచింగ్ ప్లాంట్ల ఏర్పాటు చేపట్టారు.ప్రస్తుతం ఒక బ్యాచింగ్ ప్లాంట్‌ను ఇప్పటికే సిద్ధం చేయగా, మరో మినీ బ్యాచింగ్ ప్లాంట్‌ను 18 కిలోమీటర్ల ప్రాంతంలో త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ఈ రెండు ప్లాంట్ల ద్వారా రోజుకు కనీసం 2,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీటు మిక్సింగ్ చేసే సామర్థ్యాన్ని సాధించనున్నారు. దీంతో సీఎం భూమిపూజ చేసిన వెంటనే కాంక్రీటు పనులు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయి.

**ఈ ఏడాదిలోనే తొలి దశ పూర్తి లక్ష్యం :** వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఏడాదిలోనే పూర్తి చేసి రైతులకు నీరు అందించాలన్న లక్ష్యంతో

### వెలిగొండకు కొత్త ఊపిరి

# ఫీడర్ కాలువకు కాంక్రీటు కవచం!

● రూ.456 కోట్లతో మొదలు కానున్న ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు ● త్వరలో పనులకు సీఎం చంద్రబాబు భూమిపూజ ● వెలిగొండ ఫీడర్ కాలువ ఆధునీకరణకు సమగ్ర ఏర్పాట్లు ● రోజుకు 2,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీటు మిక్సింగ్‌కు ప్లాంట్లు ● ఈ ఏడాదిలోనే తొలి దశ పూర్తి చేయడమే లక్ష్యం ● నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చిన తర్వాతే.. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి : మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. గత ఏడాది నుంచి ఎదురవుతున్న సాంకేతిక, పరిపాలనా అటంకాలను ఒక్కొక్కటిగా అధిగమిస్తూ పనులు ముందుకు సాగుతున్నాయి. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా సీఎం ఆదేశాలతో వెలిగొండ ప్రాజెక్టుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. వివిధ శాఖల మధ్య సమన్వయం పెంచి సమస్యలను పరిష్కరించడంతో పనులు గణనీయంగా ముందుకు వచ్చాయని అధికారులు చెబుతున్నారు.

**కీలక దశలో ఫీడర్ కాలువ :** టన్నెల్ నుంచి నీరు వెలుపలికి వచ్చిన తరువాత అది రిజర్వాయర్‌కు చేరాలంటే ఫీడర్ కాలువ సక్రమంగా ఉండటం అత్యవసరం. ఈ నేపథ్యంలో కాలువ ఆధునికీకరణ పనులు పూర్తి కావడం వెలిగొండ ప్రాజెక్టు విజయానికి కీలకంగా మారనుంది. ఫీడర్ కాలువ పనులు పూర్తయితే టన్నెల్ నుంచి వచ్చే నీటిని నిరంతరంగా నిల్వ చేయడం, సాగునీటి అవసరాలకు వినియోగించడం సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు. సీఎం భూమిపూజతో ఈ పనులు అధికారికంగా ప్రారంభమవ్వనున్న నేపథ్యంలో వెలిగొండ ప్రాజెక్టుపై మరోసారి ఆశలు పెరిగాయి. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు పూర్తయితే, ప్రకాశం జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న సాగునీటి లభ్యత సాధ్యమవుతుందని భావిస్తున్నారు. సీఎం భూమిపూజ చేసిన క్షణం నుంచే కాంక్రీటు పనులు ఆగకుండా సాగేందుకు ఈ ఏర్పాట్లు దోహదపడనున్నాయి.

**రైతులకు కీలక ఆశ :** టన్నెల్ నుంచి నీరు బయటకు వచ్చిన తర్వాత అది రిజర్వాయర్‌కు చేరాలంటే ఫీడర్ కాలువ సక్రమంగా ఉండటం అత్యవసరం. ఈ కాలువ ఆధునికీకరణ పూర్తయితే వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటి నిల్వలు సమర్థవంతంగా వినియోగంలోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు. దీని వల్ల ప్రకాశం జిల్లా సహా పరిసర ప్రాంతాల్లో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశాలు ఉన్నాయి. భూమిపూజతో ఈ పనులు అధికారికంగా ప్రారంభమవ్వనున్న నేపథ్యంలో వెలిగొండ ప్రాజెక్టుపై మరోసారి ఆశలు పెరిగాయి. ప్రభుత్వం నిర్దేశించిన కాలపరిమితిలో పనులు పూర్తయితే, దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న రైతులకు సాగునీటి భరోసా అందనుంది.

**వెలుగొండ ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయి మంత్రి పరిశీలన :** నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వెంట నడుచుకుంటూ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో నిమ్మల.రామానాయుడు మాట్లాడుతూ . వారం రోజులలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించి, సమీక్ష చేపడతారు అని వెల్లడించారు. రూ.456 కోట్లతో చేపట్టిన ఫీడర్ కెనాల్ లైనింగ్, 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనులకు చంద్రబాబు భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ ఏడాది సీజన్ మొదలయ్యేలోగా నల్లమల సాగర్ రిజర్వాయర్ నింపే లక్ష్యంతో పనులు



జరుగుతున్నాయన్నారు. 5 ఏళ్ళ జగన్ పాలనలో టన్నెల్-2లో 745 మీటర్లు బెంచింగ్, 705 మీటర్లు లైనింగ్, మాత్రమే చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 18 నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్ పనులు, 3644 మీటర్ల లైనింగ్ పూర్తి చేశామన్నారు.

గత ప్రభుత్వం 5 ఏళ్ళలో బెంచింగ్ 745 మీటర్లు చేస్తే, కూటమి ప్రభుత్వం లో 18 నెలల్లోనే 6,579 మీటర్లు పూర్తి చేశాం అని చెప్పారు. డిసెంబర్ లో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు, మొత్తంగా 816 మీటర్ల లైనింగ్ పనులు చేశామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం 5 ఏళ్ళలో చేసిన లైనింగ్ పనిని, తాము 50 రోజుల్లోనే చేసి చూపించామన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే టన్నెల్-2లో టిబిఎం మెషిన్ తొలగింపు పనులు మొదలుపెడతామన్నారు. ఫీడర్ కెనాల్ లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి, గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు అని అన్నారు. నేడు వెలిగొండ ఫీడర్ కెనాల్ కు చంద్రబాబు భూమి పూజ చేస్తుంటే నాడు పూర్తయినట్లుగా జాతికి అంకితం అంటూ మోసం, దగా చేశారు అని మంత్రి ధ్వజమెత్తారు.

కూటమి ప్రభుత్వం రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టి, జూన్ నాటికి పూర్తిచేయబోతుందని ప్రకటించారు. నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. చుక్కనీరు ఇవ్వకుండా, జాతికి అంకితం అంటూ ప్రకాశం జిల్లా రైతులను మోసం చేసి, జగన్ చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పిదం చేశారని మంత్రి నిమ్మల.రామానాయుడు దుమ్మెత్తిపోశారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి గారు, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ ఎరిక్షన్ బాబు గారు, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు గారు పాల్గొన్నారు. అలాగే ఒంగోలు, మార్కాపురం జాయింట్ కలెక్టర్లు, ప్రాజెక్ట్ ఎస్ఈ, ఈఈలు, ఇతర సీనియర్ అధికారులు హాజరై పనుల వివరాలను సమర్పించారు.

# సరస్వతీ అవతారంలో కనకదుర్గమ్మ

● శ్రీ పంచమి సందర్భంగా ఇంద్రకీలాద్రిపై అమ్మవారి అలంకరణ ● 65 వేల మంది భక్తుల దర్శనం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శ్రీ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు కనువిందు చేశారు. చదువుల తల్లిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. క్యూలైన్లలో ఉదయం నుంచే భక్తుల సందడి నెలకొనగా, సాయంత్రం హారతుల సమయానికి ఆలయాన్ని దర్శించిన వారి సంఖ్య సుమారు 65 వేల మందికి చేరింది. రాత్రి వరకు ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు.

భక్తుల రద్దీని ముందుగానే ఊహించిన ఆలయ యంత్రాంగం, ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు క్యూలైన్లను నిరంతరం పర్యవేక్షించగా, అంతరాలయ దర్శనాన్ని ఉదయం 10 గంటల నుంచి నిలిపివేశారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకుల ద్వారా నిరంతరాయంగా తాగునీరు అందించడంతో పాటు పసిపిల్లల కోసం పాలు పంపిణీ చేశారు. దర్శనం ముగించుకుని వచ్చే విద్యార్థులకు మహా మండపం 6వ అంతస్తులో అమ్మవారి ఆశీస్సులతో పెన్ను, ఫోటో, శక్తి కంకణం, కుంకుమతో కూడిన ప్రత్యేక కిట్‌ను అందజేశారు. అదేవిధంగా భక్తులందరికీ అన్నప్రసాదం, అల్పాహారం ఎలాంటి అంతరాయం లేకుండా అందించారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్ సేవలను అందుబాటులో ఉంచారు.ఆలయ ఈవో శీనా నాయక్, ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ)తో పాటు ట్రస్ట్ బోర్డు సభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటించి భక్తుల సౌకర్యాలను సమీక్షించారు. భక్తులకు సంతృప్తికరమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా పనిచేసిన ఆలయ సిబ్బందిని, పోలీసు శాఖను వారు అభినందించారు. ఇదే సమయంలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సరస్వతీ యాగం, ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ వేలాది మంది చిన్నారులు ఓనమాలు దిద్దుతూ శ్రీ పంచమి వేడుకలను ఆధ్యాత్మికంగా ఘనంగా నిర్వహించారు.

# దళితుల సంక్షేమంపై జగన్ మొసలి కన్నీళ్లు

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దళిత పారిశ్రామికవేత్తల గురించి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిన్నటి ప్రెస్ మీట్‌లో మాట్లాడిన మాటలన్నీ అబద్ధాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య కొట్టిపారేశారు. దళితుల పట్ల జగన్ చూపిస్తున్నది కపట ప్రేమ మాత్రమేనని మండిపడ్డారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ గారు తన హయాంలో దళితుల కోసం చాలా చేశానని చెప్పుకోవడం హాస్యాస్పదమని, రికార్డులు వేరేలా ఉన్నాయని వివరించారు. జగన్ పాలనలో 5 ఏళ్లలో దళిత పారిశ్రామికవేత్తలకు ఇచ్చింది కేవలం రూ.413.80 కోట్లు (అంటే సంవత్సరానికి సరాసరి 80 కోట్లు మాత్రమే. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన ఈ ఏడాదిన్నర కాలంలోనే రూ. 267.69 కోట్లు విడుదల చేశారు. (అంటే సంవత్సరానికి సరాసరి 178 కోట్లు). ఏడాదికి రూ. 80 కోట్లు ఇచ్చిన మీరు గొప్పా? లేదా రూ.178 కోట్లు ఇస్తున్న చంద్రబాబు గారు గొప్పా? అని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో దళితులపై జరిగిన అకృత్యాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగినందుకు వేధించి, ప్రాణం పోయేలా చేశారు. వరప్రసాద్ ఇసుక లారీల అక్రమాలను ప్రశ్నించినందుకు పోలీస్ స్టేషన్‌లో బోడిగుండు కొట్టించారు. కిరణ్ ? ఓం ప్రతాప్ లు పోలీసుల దెబ్బలకు, అనుమానాస్పద స్థితిలో దళిత యువకులు ప్రాణాలు కోల్పోతే జగన్ ఎందుకు సమీక్ష చేయలేదు? జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో దళిత మహిళపై అఘాయిత్యం జరిగితే కనీసం పరామర్శించలేదని విమర్శించారు. చంద్రబాబు గారు దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన 27 ఎస్సీ, ఎస్టీ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని ధ్వజమెత్తారు. విదేశీ విద్య (రూ. 15 లక్షల సాయం) పథకాన్ని ఆపేసి దళిత బిడ్డల భవిష్యత్తును దెబ్బతీశారన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ కు చెందిన రూ.29,000 కోట్ల నిధులను వేరే పథకాలకు మళ్లించి దళితులకు అన్యాయం చేశారని ఆరోపించారు. దళితులను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, వారిని యజమానులుగా మార్చేందుకు చంద్రబాబు గారు ఇన్నోవా కార్లు ఇచ్చారని గుర్తు చేశారు. జూపూడి ప్రభాకర్ గారూ, మీరు ఇప్పుడు జగన్ పక్కనే తిరుగుతున్నారు కదా.. ఒక్కసారి గతాన్ని గుర్తు చేసుకోండి. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితులకు ఇన్నోవా కార్లు ఇచ్చి వారిని ఓనర్లను చేశారు. అప్పుడు ఆ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్నది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఆనాడు చంద్రబాబు గారు దళిత రైతుల కోసం వేలాది ఎకరాల భూమిని కొని పంపిణీ చేసిన మాట వాస్తవం కాదా? మీకు దమ్ముంటే, జగన్ పక్కన నిలబడి చంద్రబాబు గారు దళితులకు మేలు చేశారు అని నిజం చెప్పగలరా? అంటూ సవాల్ విసిరారు. జగన్ గారూ.. మీ నాన్న గారు (వైఎస్సార్) కానీ, మీరు కానీ దళితులను కేవలం ఒక ఓటు బ్యాంకు లాగే చూశారు తప్ప, వారిని ఆర్థికంగా ఎదగనివ్వలేదు. కేవలం ఎన్నికలప్పుడు ప్రేమ చూపించి, ఆ తర్వాత వారిని పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న అంటరానితనం, వివక్ష వంటి సామాజిక సమస్యలను వేళ్లతో సహా పెకిలించి వేయాలని చంద్రబాబు గారు నిర్ణయించుకున్నారు. అందుకే ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశారు. పున్నయ్య కమిషన్ ఊరూరా తిరిగి, దళితులు పడుతున్న ఇబ్బందులను అధ్యయనం చేసి ప్రభుత్వానికి 42 కీలకమైన సూచనలు ఇచ్చింది. చంద్రబాబు గారు ఆ సూచనలను కేవలం కాగితాలకే పరిమితం చేయలేదు. తన క్యాబినెట్ మీటింగ్‌లో ఆ 42 సూచనలను ఏకగ్రీవంగా ఆమోదించి, దళితుల సంక్షేమం కోసం విప్లవాత్మక మార్పులు తెచ్చారు. ఈరోజు మనం చూస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పడిందన్నా, వారికి ప్రత్యేక రక్షణ దొరుకుతుందన్నా అది ఆనాటి చంద్రబాబు గారి కృషి ఫలితమే. దళితుల జీవితాల్లో వెలుగులు నింపేలా చట్టాలను, పథకాలను రూపొందించిన ఘనత కేవలం తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది. కోవిడ్ మహమ్మారి సమయంలో పనులు లేక దళిత వర్గాలు ఆకలితో అలమటిస్తుంటే, కనీసం రెండు సంవత్సరాల పాటు కరెంట్ బిల్లులు మినహాయించాలని తాము కోరామని గుర్తు చేశారు. కానీ జగన్ ప్రభుత్వం దానికి ససేమిరా అని నిరాకరించిందని, ఆనాడు కనికరం చూపని వ్యక్తి ఈరోజు దళితుల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. జగన్ గారూ.. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీరు దళితుల వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఇప్పుడు అధికారం పోయి, కుర్చీ చేజారిపోయేసరికి మీకు మళ్ళీ దళితులు గుర్తున్నారా? మీ ప్రేమ అంతా కేవలం అధికారం కోసమే తప్ప, దళితుల మీద కాదన్నారు. పారిశ్రామికవేత్తలను, దళిత సంఘాలను రెచ్చగొట్టి ప్రభుత్వం మీదకు ఉసిగొల్పాలని చూస్తున్నారు. దళితులను కేవలం మీ రాజకీయ అవసరాల కోసం అడ్డం పెట్టుకోవడం మీకు అలవాటే. ఆందోళనలు చేయండి, ఉద్యమాలు చేయండి అని మీరు చెబుతుంటే.. అది దళితుల మీద ప్రేమతో కాదు, కూటమి ప్రభుత్వంపై ఉన్న కక్షతోనే అని అందరికీ అర్థమవుతోందన్నారు. మీ ఐదేళ్ల పాలనలో దళితులకు మీరు చేసింది ఎంత? మా కూటమి ప్రభుత్వం ఈ కొద్ది కాలంలోనే చేసింది ఎంత? ఎక్కడికి రమ్మన్నా మేము సిద్ధం. మీరు ఇచ్చిన ఆ అరకొర నిధులు, మేము ఇస్తున్న భారీ ప్రోత్సాహకాలపై రికార్డులతో సహా చర్చిద్దామని సవాల్ విసిరారు. దళిత వర్గాలారా.. జగన్ మోహన్ రెడ్డి గారి కపట ప్రేమను, ఆయన వేసే మాయ వలలను గుర్తించండి. ఆయన మాటలు నమ్మి రాజకీయ క్రీడలో పావులుగా మారొద్దు. మన సంక్షేమం కోరే చంద్రబాబు గారి ప్రభుత్వానికి అండగా ఉందామని విజ్ఞప్తి చేశారు.


MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.

దిగువ శాఖల నుండి up to 31-03-2025 & All other 6 months tenure gold loans up to 30-06-2025 and EMI gold loans due up to 31.12.2025.Also those gold loans where interest is due and not paid up to 31.12.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై ఋణం తీసుకున్నవారందరికి ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 14.02.2026 ఉ . 10. 00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**WEST GODAVARI DISTRICT - AKIVEEDU-WEST GODAVARI:** 1872000297, 1872000303, 1872000583, 1872000711, 1872000717, 1872000812, 1872000888, 1872000901, 1872000908, 1872000921, 1872000923, 1872000944, 1872000968, 1872000969, 1872000982, 1872000997, 1872001005, 1872001022, 1872001043, 1872001070, 1872001086, 1872001128, 1872001197, 1872001213, 1872001443. **ATTILI-ANDHRA PRADESH:** 2180000273, 2180000330, 2180000335, 2180000386, 2180000404, 2180000412, 2180000417, 2180000427, 2180000428, 2180000437, 2180000440, 2180000468, 2180000487, 2180000488, 2180000530, 2180000551, 2180000616, 2180000637, 2180000638, 2180000648, 2180000667, 2180000754, 2180000854, 2180000893, 2180000945, 2180000947, 2180000956, 2180000968, 2180000969, 2180000970, 2180000984, 2180000985, 2180000986, 2180000988, 2180001002, 2180001043, 2180001060, 2180001071, 2180001104, 2180001120, 2180001147, GL/ATAP/25. **BHIMADOLE-WEST GODAVARI:** 1884000658, 1884000661, 1884000790, 1884000894, 1884000906, 1884000913, 1884000936, 1884000982, 1884001004, 1884001007, 1884001020, 1884001049, 1884001081, 1884001161, 1884001236. **BHIMAVARAM:** 0371000562, 0371000629, 0371000998, 0371001110, 0371001131, 0371001571, 0371001591, 0371001618, 0371001675, 0371001678, 0371001725, 0371001731, 0371001740, 0371001842, 0371001872, 0371002013, 0371002076, 0371002347, 0371002348, 0371002349, 0371002350. **BHIMAVARAM RH ROAD:** 1173000396, 1173000648, 1173000680, 1173000694, 1173000724, 1173000733, 1173000760, 1173000764, 1173000785, 1173000793, 1173000973, 1173001014, 1173001020. **BHIMAVARAM-HOUSING BOARD COLONY:** 3813000181, 3813000287, 3813000438, 3813000592, 3813000593, 3813000614, 3813000617, ...

వేలం సంబంధిత క్రమంలో ... 25.02.2026 ఉ. 10.00 గం.లకు WEST GODAVARI DISTRICT - ELURU RR PET: GROUND FLOOR,DOOR NO 23B-5-2/1 EDARAVARI STREET,RAMACHANDRARAOPETA,NEAR PRABHAVATHI HOSPITAL,ELURU,WEST GODAVARI,ANDHRA PRADESH-534002 ...

MUTHOOT FINCORP LTD

MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.

దిగువ శాఖల నుండి up to 31-03-2025 & All other 6 months tenure gold loans up to 30-06-2025 and EMI gold loans due up to 31.12.2025.Also those gold loans where interest is due and not paid up to 31.12.2025 are also included in this auction. ... 12.02.2026 & 13.02.2026 ఉ . 10. 00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**Auction Date: 12.02.2026 - EAST GODAVARI DISTRICT - AMALAPURAM:** ...

... 23.02.2026 & 24.02.2026 ఉ. 10.00 గం.లకు EAST GODAVARI DISTRICT - RAJAHMUNDRY 1: GROUND FLOOR,DOOR NO 36-5-6 & 36-5-7, IN SY NO 1684(TOWN) 204 SQ YARDS,INNESPET DISTRICT,REVENUE WARD NO 20,RAJAMAHENDRAVARAM MUNICIPAL CORPORATION EAST GODAVARI DISTRICT,ANDHRA PRADESH 533101 ...

MUTHOOT FINCORP LTD






## వెలిగొండకు కొత్త ఊపిరి

# ఫీడర్ కాలువకు కాంక్రీటు కవచం!

- రూ.456 కోట్లతో మొదలు కానున్న ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు
- త్వరలో పనులకు సీఎం చంద్రబాబు భూమిపూజ
- వెలిగొండ ఫీడర్ కాలువ ఆధునీకరణకు సమగ్ర ఏర్పాట్లు
- రోజుకు 2,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీటు మిక్సింగ్‌కు ప్లాంట్లు
- ఈ ఏడాదిలోనే తొలి దశ పూర్తి చేయడమే లక్ష్యం
- నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చిన తర్వాతే.. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి : మంత్రి నిమ్మల రామానాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో : వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ఈ ఏడాదిలోనే పూర్తి చేసి రైతులకు నీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసింది. టన్నెల్ నుంచి వచ్చే నీటిని నల్లమల (వెలిగొండ) రిజర్వాయర్‌కు చేరవేసే అత్యంత కీలకమైన ఫీడర్ కాలువ ఆధునికీకరణ పనులకు సమస్తం సిద్ధమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో భూమిపూజ చేయనున్న నేపథ్యంలో కాంట్రాక్టు ఏజెన్సీ, ప్రాజెక్టు అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు. భూమిపూజ పూర్తయిన వెంటనే కాంక్రీటు పనులు ప్రారంభించేలా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన యంత్రాలు, నిర్మాణ సామగ్రి, మానవ వనరులను ఇప్పటికే ప్రాంతానికి తరలిస్తున్నారు. కాలువ కట్టలపై రాకపోకలకు అనువుగా ముళ్లపొదలను తొలగించి, చదును చేసే పనులు దాదాపు పూర్తయ్యాయి. వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ ఆధునికీకరణ పనులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సిద్ధమైంది. ఈ పనులకు త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమిపూజ చేయనున్న నేపథ్యంలో కాంట్రాక్టు పొందిన ఏజెన్సీతో పాటు ప్రాజెక్టు అధికారులు తక్షణమే పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు. భూమిపూజ పూర్తయ్యే సరికి కాంక్రీటు పనులు వెంటనే మొదలయ్యేలా అవసరమైన మౌలిక ఏర్పాట్లను వేగవంతం చేశారు. టన్నెల్ నుంచి వెలువడే నీటిని నల్లమల రిజర్వాయర్ (వెలిగొండ రిజర్వాయర్)కు చేరవేసే ఫీడర్ కాలువ అత్యంత కీలకమైన భాగంగా ఉండటంతో, దానిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో తవ్వి వదిలేసిన ఈ కాలువ ప్రస్తుతం నీటి పారుదలకు ఏమాత్రం పనికిరాని స్థితిలో ఉందని అధికారులు గుర్తించారు. అనేక చోట్ల కట్టలు తెగిపోవడం, మధ్యలో మేట వేయడం, భారీ రంధ్రాలు ఏర్పడడంతో కాలువ పూర్తిగా ధ్వంసమై ఉంది. ఈ పరిస్థితుల్లో ఫీడర్ కాలువను పూర్తిస్థాయిలో ఆధునికీకరించక తప్పదని నిర్ణయించిన ప్రభుత్వం, అందుకు అవసరమైన నిధులపై స్పష్టత తీసుకొచ్చింది. కాలువ ఆధునికీకరణకు రూ.476 కోట్లు అవసరమని ప్రాజెక్టు అధికారులు నివేదికలో పేర్కొనగా, ప్రభుత్వ అనుమతులతో పనులు పట్టాలెక్కాయి.

**ముందస్తు ఏర్పాట్లు పూర్తి :** పనులు వేగంగా సాగేందుకు ముందస్తుగా కాలువ కట్టలపై రాకపోకలకు అనువుగా ముళ్లపొదలను తొలగించడం, చదును చేయడం వంటి పనులు పూర్తిచేశారు. భారీ యంత్రాలు, నిర్మాణ సామగ్రిని తరలించేందుకు అవసరమైన మార్గాలను సిద్ధం చేశారు. కాంక్రీటు పనులకు ఆటంకం లేకుండా ఉండేందుకు బ్యాచింగ్ ప్లాంట్ల ఏర్పాటు చేపట్టారు. ప్రస్తుతం ఒక బ్యాచింగ్ ప్లాంట్‌ను ఇప్పటికే సిద్ధం చేయగా, మరో మినీ బ్యాచింగ్ ప్లాంట్‌ను 18 కిలోమీటర్ల ప్రాంతంలో త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ఈ రెండు ప్లాంట్ల ద్వారా రోజుకు కనీసం 2,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీటు మిక్సింగ్ చేసే సామర్థ్యాన్ని సాధించనున్నారు. దీంతో సీఎం భూమిపూజ చేసిన వెంటనే కాంక్రీటు పనులు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయి.

**ఈ ఏడాదిలోనే తొలి దశ పూర్తి లక్ష్యం :** వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఏడాదిలోనే పూర్తి చేసి రైతులకు నీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. గత ఏడాది నుంచి ఎదురవుతున్న సాంకేతిక, పరిపాలనా అటంకాలను ఒక్కొక్కటిగా అధిగమిస్తూ పనులు ముందుకు సాగుతున్నాయి. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా సీఎం ఆదేశాలతో వెలిగొండ ప్రాజెక్టుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. వివిధ శాఖల మధ్య సమన్వయం పెంచి సమస్యలను పరిష్కరించడంతో పనులు గణనీయంగా ముందుకు వచ్చాయని అధికారులు చెబుతున్నారు.

**కీలక దశలో ఫీడర్ కాలువ :** టన్నెల్ నుంచి నీరు వెలుపలికి వచ్చిన తరువాత అది రిజర్వాయర్‌కు చేరాలంటే ఫీడర్ కాలువ సక్రమంగా ఉండటం అత్యవసరం. ఈ నేపథ్యంలో కాలువ ఆధునికీకరణ పనులు పూర్తి కావడం వెలిగొండ ప్రాజెక్టు విజయానికి కీలకంగా మారనుంది. ఫీడర్ కాలువ పనులు పూర్తయితే టన్నెల్ నుంచి వచ్చే నీటిని నిరంతరంగా నిల్వ చేయడం, సాగునీటి అవసరాలకు వినియోగించడం సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు పూర్తయితే, ప్రకాశం జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న సాగునీటి లభ్యత సాధ్యమవుతుందని భావిస్తున్నారు. సీఎం భూమిపూజ చేసిన క్షణం నుంచే కాంక్రీటు పనులు ఆగకుండా సాగేందుకు ఈ ఏర్పాట్లు దోహదపడనున్నాయి.


# AU SMALL FINANCE BANK LIMITED A SCHEDULED COMMERCIAL BANK

AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001. (CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23660000763383, శ్రీహరికోట గణపతి, ఎలపా నీరజ | 25-Jun-24 11,20,985/- 20-జూన్-24 నాటికి పదకొండు లక్షల ఇరవై వేల తొమ్మిది వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - ఇందుకూరుపేట సబ్-రిజిస్ట్రార్ - ఇందుకూరుపేట మండలం - మైపాడు - మైపాడు గ్రామ పంచాయతీ మరియు గ్రామం - సర్వే నెం. 404లో 18 అంకణములు లేదా 144 చదరపు గజాల స్థలం - అసెస్?మెంట్ నెం. 1280 - ఏసీసీ ఇల్లు - ఈ క్రింది సరిహద్దుల లోపల 18 అంకణములు లేదా 144 చదరపు గజాలు లేదా 120.40 చదరపు మీటర్ల స్థలంలో, అందులో 606 చదరపు అడుగుల ఏ.సి.సి. షీట్ల ఇల్లు, 99 చదరపు అడుగుల ఏ.సి.సి. షీట్ల స్టోర్ రూమ్ మరియు బాత్రూమ్ ఉన్నాయి, ఈ ఇంటి నెం. 3531306001135, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్?లు, వైరింగ్, మరుగుదొడ్డి, స్నానాల గది, నాలుగు వైపులా ప్రహరీ గోడలు, చేతి పంపు మొదలైన వాటితో సహా, అందులోని అన్ని సులభతర హక్కులతో పాటు. తూర్పు: శ్రీహరికోట పిచ్చయ్య ఇల్లు, పడమర: రాజా వీధి, ఉత్తరం: రాజా వీధి, దక్షిణం: ముక్కంటి రాములు ఇల్లు. | | |
| (Loan A/C No.) 23660000062602, నవూరు ప్రసన్న, నవూరు మల్లికార్జున | 18-Jul-24 7,63,414/- 17-జూలై-24 నాటికి ఏడు లక్షల అరవై మూడు వేల నాలుగు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు, నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్-రిజిస్ట్రార్, తోటపల్లి, గూడూరు మండలం, కొత్తపాలెం గ్రామ పంచాయతీ మరియు గ్రామం-18లో సర్వే నెం. 192లో గల 18 అంకణాలు లేదా 144 చదరపు గజాల స్థలంలో ఉన్న, అసెస్‌మెంట్ నెం. 339 గల ఆర్‌సిసి ఇల్లు మరియు ఏసీసీ షీట్ బాత్రూమ్, మొత్తం 598 చదరపు అడుగులు మరియు 35 చదరపు అడుగుల ఏసీసీ షీట్ బాత్రూమ్ విస్తీర్ణం గల స్థిరాస్తి యొక్క పూర్తి భాగం, దానిపై ఉన్న నిర్మాణాలు మరియు అమరికలతో సహా, విద్యుత్ సర్వీస్ నెం. 3531143000675 ప్రకారం. తూర్పు: నెల్లూరు ఆనందం గారి ఇల్లు, పడమర: నెల్లూరు రంగయ్య గారి ఇల్లు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షణం: సిమెంట్ రోడ్డు. | | |
| (Loan A/C No.) 23660000764341, పాలెపు మమత, పాలెపు సురేష్ | 16-Aug-24 10,56,585/- 13-ఆగస్టు-24 నాటికి పది లక్షల యాభై ఆరు వేల ఐదు వంల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, తోటపల్లి గూడూరు మండలం, నారకూరు గ్రామ పంచాయతీ పరిధి, సర్వే నెం. 36-ఎలో, దానిలో 18 అంకణములు లేదా 144 చదరపు గజముల స్థలంలో, అసెస్‌మెంట్ నెం. 283 గల ఆర్‌సిసి పైకప్పు ఇంటికి సంబంధించినది, సరిహద్దులు:- ఈ సరిహద్దుల లోపల 18 అంకణములు లేదా 144 చదరపు గజముల స్థలంలో, దానిలో 624 చదరపు అడుగుల ఆర్‌సిసి పైకప్పు ఇల్లు ఉంది, ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ సామగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ హెచ్.ఎస్.ఓ నెం. 3531152000808, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగులు, వైరింగ్, మరుగుదొడ్డి, స్నానాల గది, నాలుగు వైపులా ప్రహరీ గోడలు, చేతి పంపు మొదలైన వాటితో సహా, అందులోని అన్ని సులభతర హక్కులతో కలిపి. తూర్పు: బోచు పోలయ్య ఇల్లు, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: పలేపు వెంకటేశ్వర్లు ఇల్లు, దక్షణం: సిమెంట్ రోడ్డు | | |
| (Loan A/C No.) 23660001088845, మైనంపాటి నరసంహం, సదేపల్లి అనూష | 16-Aug-24 5,92,817/- 13-ఆగస్టు-24 నాటికి ఐదు లక్షల తొంబై రెండు వేల ఎనిమిది వందల పదిహేడు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తి బేరింగ్ నం.శ్రీ శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకుపేట్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, ఇందుకూరుపేట మండలం, సోమరాజుపల్లి గ్రామ పంచాయతీ, సోమరాజుపల్లి గ్రామం, సర్వే నెం.49, 6 అంకణాలు లేదా 48 చ.గజాల స్థలం విస్తీర్ణం No.75, Acc షీట్ హౌస్ మొదలైనవి. ఈ సరిహద్దులలో, అంకనముల విస్తీర్ణం లేదా 48 చదరపు గజాల స్థలం, !నిట్ 432 చదరపు అడుగుల Acc షీటెడ్ హౌస్‌తో పాటు అన్ని ఫిక్స్‌చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు ఇందులోని అన్ని సౌలభ్య హక్కులు ఉన్నాయి. తూర్పు: హౌస్ ఆఫ్ దామర్ల రమణయ్య, పశ్చిమం: బండిల చిన్న నరసయ్య ఇల్లు, ఉత్తరం: ఆములూరు బుజ్జయ్య స్థలం, దక్షణం: సిమెంట్ రోడ్ | | |
| (Loan A/C No.) 22660001118642, కటారి నాగరాజు, కటారి గోవిందమ్మ | 13-Nov-24 9,79,021/- 14-అక్టోబర్-24 నాటికి తొమ్మిది లక్షల డెబ్బై తొమ్మిది వేల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్ రిజిస్ట్రార్, ఇందుకూరుపేట మండలం, కొరుటూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామం, కొలిమిట్టపాలెంలో సర్వే నెం. 278, అసెస్‌మెంట్ నెం. 571లో గల 30 అంకణములు లేదా 240 చదరపు గజాల స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి మరియు ఏసిసి ఇల్లు. 30 అంకణములు లేదా 240 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి మరియు ఏసిసి ఇల్లు, దానితో పాటు నిర్మాణాలు మరియు ఫిక్చర్లు, అలాగే విద్యుత్ సర్వీస్ నెం. 3531302001418 మొదలైన వాటితో సహా. సరిహద్దులు: తూర్పు: కె. మస్తానయ్య స్థలం, పడమర: రాజా వీధి, ఉత్తరం: రాజా వీధి, దక్షణం: రావుస్ కాలేజీ స్థలం. | | |
| (Loan A/C No.) 22660001213663 బట్టల దీప, బట్టల భార్గవి | 21-Aug-24 8,20,292/- 13-ఆగస్టు-24 నాటికి ఎనిమిది లక్షల ఇరవై వేల రెండు వందల తొంబై రెండు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయం, తోటపల్లి గూడూరు మండలం, పోట్లపూడి గ్రామ పంచాయతీ మరియు గ్రామం, సర్వే నెం. 37, 10.35 అంకణములు లేదా 82.8 చదరపు గజాల స్థలం, ఇంటి అసెస్‌మెంట్ నెం. 395, ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు మరియు బాత్రూమ్ యొక్క సరిహద్దులు:- ఈ సరిహద్దుల లోపల 10.35 అంకణములు లేదా 82.8 చదరపు గజాల స్థలం, ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, 483 చదరపు అడుగుల ఆర్‌సిసి బాత్రూమ్, 56 చదరపు అడుగుల విస్తీర్ణం గలది, హెచ్.ఎస్.ఓ నెం. 3531148000819 కలిగి, అన్ని ఫిట్టింగులతో సహా, అందులోని అన్ని సులభతర హక్కులతో కలిపి ఉంది. తూర్పు: కాగొల్లు పాపయ్య ఇల్లు, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: మైనంపతి చెన్నయ్య ఇల్లు, దక్షణం: కొమ్ము యెలిసమ్మ ఇల్లు. | | |
| (Loan A/C No.) 21630000010754 & 21630000010844, కరుప్పయ్య బాలు, బి చిన్ని | 13-Nov-24 39,63,206/- 14-అక్టోబర్-24 నాటికి ముప్పై తొమ్మిది లక్షల అరవై మూడు వేల రెండు వందల ఆరు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నెల్లూరు గ్రామీణ మండలం, అల్లిపురం గ్రామ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్లిపురం ప్రాంతంలో, పట్టా నెం. 66, సర్వే నెం. 27లో 1-00 ఎకరాల విస్తీర్ణం, పట్టా నెం. 12, సర్వే నెం. 21/Aలో 3-40 ఎకరాల విస్తీర్ణంలో, దాని పశ్చిమ వైపున 1-00 ఎకరాల విస్తీర్ణం, పట్టా నెం. 12, సర్వే నెం. 21/Aలో 0-48 సెంట్ల విస్తీర్ణం మరియు పట్టా నెం. 135, సర్వే నెం. 21/Cలో 0-19 సెంట్ల విస్తీర్ణం, మొత్తం 2-67 ఎకరాల విస్తీర్ణంలో, అందులో శివ రామకృష్ణ నగర్ ప్రాంతంలో ఆమోదించబడిన లేఅవుట్ ప్లాట్లలో వేయబడిన 2-37 ఎకరాల భూమిలో, ప్లాట్ నెం. 17లో ఉన్న 27.77 అంకణములు లేదా 222.16 చదరపు గజాల ఖాళీ స్థలం ఈ క్రింది సరిహద్దుల మధ్య ఉంది. ఈ సరిహద్దుల లోపల ఉన్న 27.77 అంకణములు లేదా 222.16 చదరపు గజాల ఖాళీ స్థలం, దానిలోని అన్ని సులభతర హక్కులతో సహా: తూర్పు: 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు, ఈ వైపు కొలతలు - 40 అడుగులు, పశ్చిమ: ప్లాట్ నెం. 20లోని స్థలం, ఈ వైపు కొలతలు ఉ 40 అడుగులు, ఉత్తరం: ప్లాట్ నెం. 16లోని స్థలం, ఈ వైపు కొలతలు ఉ 50 అడుగులు, దక్షణం: ప్లాట్ నెం. 18లోని స్థలం, ఈ వైపు కొలత 50 అడుగులు. | | |
| (Loan A/C No.) 22630000024786, ఈదురు సురేష్, ఈదురు రమణమ్మ | 28-Nov-24 9,19,346/- 13-నవంబర్-24 నాటికి తొమ్మిది లక్షల పంతొనిమిది వేల మూడు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, తోటపల్లి, గూడూరు మండలం, కొత్తపాలెం గ్రామ పంచాయతీ మరియు గ్రామం, సర్వే నెం. 192లో గల 34 అంకణములు లేదా 272 చదరపు గజముల స్థలంలో ఉన్న ఆర్‌సిసి ఇల్లు మరియు ఏసిసి షీట్ బాత్రూమ్, ఈ క్రింది సరిహద్దుల లోపల ఉన్నది. ఈ సరిహద్దులలో గల 0.06 సెంట్లు లేదా 40.83 అంకణములు లేదా 326.64 చదరపు గజములు లేదా 273.152 చదరపు మీటర్ల స్థలంలో స్లాబ్ ఇల్లు, 7 అంకణవములు లేదా 504 చదరపు అడుగుల షీట్ షెడ్, 3 అంకనములు లేదా 216 చదరపు అడుగుల విస్తీర్ణం గలది, హెచ్ఎస్‌సి నెం. 5517, 15523 కలిగి ఉన్నది. అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో పాటు, అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: బాతాల నరసయ్య స్థలం, పడమర: శ్రీరామ్ శ్రీనివాసులు ఇల్లు, ఉత్తరం: ఎదురు మనేమ్మ స్థలం, దక్షణం: సిమెంట్ రోడ్డు కొలతలు ఉ 50 అడుగులు, దక్షణం: ప్లాట్ నెం 18లోని స్థలం ఈ వైపు కొలత 50 అడుగులు. | | |
| (Loan A/C No.) 23630000013255, సిరం వెంకటరమణమ్మ, సిరం కేశవులు | 28-Nov-24 10,24,573/- 13-నవంబర్-24 నాటికి పది లక్షల ఇరవై నాలుగు వేల ఐదు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, తోటపల్లి గూడూరు మండలం, కొత్తపాలెం గ్రామ పంచాయతీ మరియు గ్రామం, సర్వే నెం. 200-బి లోని 24 అంకణములు లేదా 192 చదరపు గజముల స్థలంలో, అసెస్‌మెంట్ నెం. 313 గల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, ఏసీ షీట్ కప్పుతో కూడిన వరండా మరియు బాత్రూమ్ ఈ క్రింది సరిహద్దుల లోపల ఉంది. ఈ సరిహద్దుల లోపల 24 అంకణములు లేదా 192 చదరపు గజముల స్థలంలో, 360 చదరపు అడుగుల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, 216 చదరపు అడుగుల ఏసీ షీట్ కప్పుతో కూడిన వరండా మరియు 72 చదరపు అడుగుల ఏసీ షీట్ కప్పుతో కూడిన బాత్రూమ్ అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో సహా, మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: శ్రీరామ్ మోహన్ స్థలం, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: తోటపల్లి కిష్టమ్మ ఇల్లు, దక్షణం: సిమెంట్ రోడ్డు. | | |
| (Loan A/C No.) 23630000023266, గల్లా లక్ష్మీ, గల్లా మౌల్ల | 24-Dec-24 10.19.833/- 12-డిసెంబర్-24 నాటికి పది లక్షల పంతొనిమిది వేల ఎనిమిది వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, తోటపల్లి గూడూరు మండలం, పోట్లపూడి గ్రామ పంచాయతీ పరిధి, పోట్లపూడి గ్రామం, సర్వే నెం. 37లో 18 అంకణములు లేదా 144 చదరపు గజాల స్థలం మరియు అసెస్‌మెంట్ నెం. 354 గల ఆర్‌సిసి ఇల్లు మరియు ఏసీ షీట్ కప్పుతో కూడిన వరండా. ఈ సరిహద్దుల లోపల 18 అంకణములు లేదా 144 చదరపు గజాల స్థలంలో ప్రస్తుతం 247 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఏసీ షీట్ కప్పు స్లాబ్ బాత్రూమ్ గల ఇల్లు, కరెంట్ సర్వీస్ మీటర్ నెం. 3531148000815, అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో సహా, అందులోని అన్ని సులభతర హక్కులతో పాటు. తూర్పు: గల్లా పెంచలయ్య ఇల్లు, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షణం: కాగోలు పాపయ్య ఖాళీ స్థలం. | | |
| ((Loan A/C No.) 23630000075867, మోచర్ల కేశవులు, మోచర్ల హరిక | 31-Dec-24 2,65,822/- 12-డిసెంబర్-24 నాటికి రెండు లక్షల అరవై ఐదు వేల ఎనిమిది వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** (రిజిస్టర్డ్ సేల్ డీడ్ ప్రకారం, తేదీ: 24.09.2011/ బేరింగ్ డాక్యుమెంట్ నెం.57ఔ2011, శ్రీ మోచర్ల కేశవులు, S/0. వెంకయ్యకు అనుకూలంగా) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, లిమిట్‌లో, మంకుడల్‌గుడ్ పంచాయతీ, మంకుడల్‌గుడ్ పంచాయతీ చిన్న చెరుకూరు గ్రామం, పట్టా నెం.276, సర్వే నెం.70/B, ఒక విస్తీర్ణం AC. 2-06 సెంట్లు, !నిట్ దక్షణం వైపు, ఒక విస్తీర్ణం. 0-42 సెంట్లు, 20 అంకణాలు లేదా 160 చ.క. ఖాళీ స్థలం గజాలు, సరిహద్దులుగా ఉన్నాయి:- ఈ సరిహద్దుల పరిధిలో 20 అంకణాలు లేదా 160 చ.మీ. ఖాళీ స్థలం గజాలు, అందులోని అన్ని సులభ హక్కులను కలిగి ఉంటుంది. తూర్పు: కార్యనిర్వాహకుల భూమి, ఈ వైపు కొలత - 41'-02" అడుగులు, పడమర: కొణతం చిన్నయ్య ఇల్లు, ఈ కొలత - 4V-02" అడుగులు, ఉత్తరం: నల్లం నారాయణ భూమి, ఈ కొలత - 35'-00" అడుగులు, దక్షణం: 16'-00' అడుగులు, ఈ రహదారి - 30' అడుగులు అడుగులు | | |
| (Loan A/C No.) 23660001599393, ముస్తిగుంట నాగమణి, గుస్తిగుంట చెన్నయ్య | 31-Dec-24 7,91,073/- 12-డిసెంబర్-24 నాటికి ఏడు లక్షల తొంబై ఒక్క వేల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** (నమోదిత సెటిల్‌మెంట్ డీడ్ నెం.3242/2023, తేది 23.08.2023 ప్రకారం శ్రీ. ముస్తిగుంట చెన్నయ్య స/0 చిన్న సుబ్బయ్యకు అనుకూలంగా) S.P.S.R నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్ - రిజిస్ట్రార్ కార్యాలయం, మందూర్క్, నూరుకురుపేట్ సబ్ - రిజిస్ట్రార్ కార్యాలయం, మన్నూర్‌పల్లి గ్రామం, సర్వే నెం.36-A, అసెస్‌మెంట్ నెం. 694 ఇల్లు, ఒక విస్తీర్ణం 18 అంకనాలు లేదా 144 చ. గజాల స్థలం యొక్క గజాల సరిహద్దు:( ఆస్తిపన్ను రసీదు డోర్ నెం. 37-3-2116 ప్రకారం) తూర్పు: సిమెంట్ రోడ్, పశ్చిమం: హౌస్ ఆఫ్ మోచర్ల వెంకట రమణయ్య, ఉత్తరం: నవురు రాధయ్య వెట్ ల్యాండ్, దక్షణం: గోగనపల్లి నరసయ్య స్థలం | | |
| (Loan A/C No.) 23660000723739, ద్రోనదుల ఆదిలక్ష్మీ, ద్రోనదుల సాయి వంశీ | 31-Jan-25 9,71,345/- 16-జనవరి-25 నాటికి తొమ్మిది లక్షల డెబ్బై ఒక్క వేల మూడు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్ రిజిస్ట్రార్, నెల్లూరు గ్రామీణ మండలం, గుడిపల్లిపాడు గ్రామ పంచాయతీ మరియు గ్రామం, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, గుడిపల్లిపాడు రెవెన్యూ ఏరియా, సర్వే నెం. 46, అసెస్‌మెంట్ నెం. 1031104558లో, 22 శాతం అంకణములు లేదా 182 చదరపు గజాల ఖాళీ స్థలంలో, 22 శాతం అంకణములు లేదా 182 చదరపు గజాల ఖాళీ స్థలంలో నిర్మించిన, 576 చదరపు అడుగుల ఆర్‌సిసి ఇల్లు మరియు మొదటి అంతస్తులో 288 చదరపు అడుగుల ఏసిసి ఇల్లు, వాటి నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో పాటు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం. 3531152002355, 3531152001843 మొదలైన వాటితో సహా, చుట్టూ సరిహద్దులు: తూర్పు: యెద్దు శ్రీనివాసులు ఇల్లు, పడమర: మంచికలపట్టి రామ కుమారి ఇల్లు, ఉత్తరం: వెంకటేశ్వర్లు గారి స్థలం (భాగం) మరియు కె సుప్రజ గారి ఇల్లు (భాగం), దక్షణం: వీధి. | | |
| (Loan A/C No.) 23660001847248, గోడ ఆది శేషమ్మ, గోడ అజయ్ కుమార్ | 29-Mar-25 9,08,595/- 26-మార్చి-25 నాటికి తొమ్మిది లక్షల ఎనిమిది వేల ఐదు వందల తొంబై ఐదు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్ రిజిస్ట్రేషన్, తోటపల్లి గూడూరు మండలం, పోట్లపూడి గ్రామ పంచాయతీ, ఎల్.పి. ఎం. నెం. 354, సర్వే నెం. 37, పోట్లపూడి గ్రామంలోని అసెస్‌మెంట్ నెం. 420 గల 18 అంకణాల లేదా 146 చదరపు గజాల స్థలంలో నిర్మించిన 324 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి ఇల్లు మరియు 211 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏసిసి ఇల్లు, వాటి నిర్మాణాలతో మరియు అమరికలతో సహా. తూర్పు: జి. కుమార్ ఇల్లు, పడమర: రాజా వీధి (సిమెంట్ రోడ్డు), ఉత్తరం: ఇ. సునీల్ ఇల్లు, దక్షణం: డి. పురుషోత్తం ఇల్లు. | | |
| (Loan A/C No.) 22660000204048, వుంట నాగార్జున, వెంట సక్కుబాయి | 27-Aug-25 5,68,237/-Rs. 26-ఆగస్టు-25 నాటికి ఐదు లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా స్టోన్‌హౌస్ పేట సబ్ రిజిస్ట్రార్ నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ అల్లిపురం ఏరియా ఇంటి తలుపు సర్వే నెం. 35, 16 అంకణములు లేదా 128 చదరపు గజాల స్థలం, అసెస్‌మెంట్ నెం. 1031105047 గల ఏసీ షీట్ ఇల్లు మొదలైనవి. 16 అంకణములు లేదా 128 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన 432 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఏసీ ఇల్లు మరియు ఆ ఇంటికి అమర్చిన తలుపులు, ద్వారబంధాలు, వెంటిలేషన్లు, అలమరాలు, పైకప్పు సామాగ్రి, ఫ్లోరింగ్, బాత్రూమ్, మరుగుదొడ్డి, విద్యుత్ సర్వీస్ నెం. 3511225001519, మీటర్ డిపాజిట్లు మొదలైనవి, అన్ని సులభతర హక్కులు మరియు ఆ ఇంటిపై ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో సహా. సరిహద్దులు: తూర్పు: ఓసూరు కృష్ణయ్య ఇల్లు, ఓసూరు రంగమ్మ స్థలం, పడమర: రాజా వీధి, ఉత్తరం: ఓసూరు రవి ఇల్లు, దక్షణం: కాంటేపల్లి శంకరయ్య మరియు ఇతరుల ఇల్లు. | | |
| (Loan A/C No.) 22660000954835, అంతోటి అనిల్ కుమార్, అంతోటి అంకమ్మ | 6-Aug-25 8,41,210/- 5-ఆగస్టు-25 నాటికి ఎనిమిది లక్షల నలభై ఒక్క వేల రెండు వందల పది రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్టర్ జిల్లా నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్టర్ నెల్లూరు రూరల్ మండలం నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ పెద్దచురుకురు ఏరియా సర్వే నం 47- ఎ ఆ స్థలంలో నిర్మించబడింది ఆర్‌సిసి భవనం తలుపు నం 1 బి-2-328 అసెస్‌మెంట్ నం 10311098010 హెచ్ ఎస్ సి నం 3511222000531 తూర్పు రోడ్డులో సరిహద్దు కాకు పడమర ఇంటి స్థలం బుజమ్మ దక్షణ రోడ్డు ఉత్తరం ఇంటి స్థలం బోల్ల శేషమ్మ స్థలం 34 అడుగుల వెడల్పు 36 అడుగుల పొడవు 17 అంకణాలు స్థలం మరియు ఆ సూట్ నిర్మించిన ఆర్‌సిసి భవనం 6 అంకణాలు మరియు ఆ భవనం అతికించిన తలుపులు డోర్‌ఫ్రేమ్‌లు వెంటిలేషన్లు అలమరాలు పైకప్పు వస్తువులు విద్యుత్ ఫిట్టింగ్‌లు విద్యుత్ మీటర్ లాట్రిన్ బాత్‌బూమ్ మొదలైనవి సాధారణ ప్రవేశం మరియు నిష్క్రమణ అన్ని సౌలభ్య హక్కులు మరియు ఆ భవనం దానిపై అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు తూర్పు: రోడ్డు, పడమర: కాకు ఇంటి స్థలం బుజమ్మ, ఉత్తరం: బోల్ లా శేషమ్మ ఇంటి స్థలం, దక్షణం: రోడ్డు | | |
| (Loan A/C No.) 23660001875334 ఉయ్యాల సుధాకర్, ఉయ్యాల మల్లేశ్వరి | 11-Jun-25 9,52,876/- 4-జూన్-25 నాటికి తొమ్మిది లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తి, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, తోటపల్లి గూడూరు మండలం, చిన్న చెరుకూరు గ్రామం, సర్వే నెం. 230, అసెస్‌మెంట్ నెం. 428లో గల 18 అంకణాల లేదా 144 చదరపు గజాల స్థలంలో, ఆర్‌సిసి పైకప్పు గల ఇల్లు, సరిహద్దులు (ఆస్తి పన్ను రసీదు ప్రకారం డోర్ నెం. 1-428): ఈ సరిహద్దుల లోపల 18 అంకణాల లేదా 144 చదరపు గజాల స్థలంలో, అందులో 9 అంకణాల లేదా 648 చదరపు అడుగుల ఆర్‌సిసి పైకప్పు గల ఇల్లు, ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ సామగ్రి, విద్యుత్ సర్వీస్ హెచ్ఎస్‌సి నెం. 3531153000479 మొదలైనవి మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: మోచెర్ల రమణమ్మ ఇల్లు, పడమర: శోదం పరమేశ్వరులు ఇల్లు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షణం: శోదం రమణయ్య ఇల్లు. | | |
| (Loan A/C No.) 23660001582825, చెల్లరి వెంకట రమణమ్మ, చెల్లరి యేడుకొండలు | 22-Aug-25 7,81,728/- 20-ఆగస్టు-25 నాటికి ఏడు లక్షల ఎనభై ఒక్క వేల ఏడు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తి సంఖ్య మరియు సరిహద్దులు: ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, తోటపల్లి గూడూరు మండలం, పోట్లపూడి గ్రామ పంచాయతీ, పోట్లపూడి గ్రామం, సర్వే నెం. 37, ఎల్.పి.నెం. 354, ఇంటి నెం. 10-12, అసెస్‌మెంట్ నెం. 346, విస్తీర్ణం 0111 అంకణములు లేదా 88 చదరపు గజాల స్థలం, సరిహద్దులు: (ఆస్తి పన్ను రసీదు ప్రకారం ఇంటి నెం. 3-75) ఈ సరిహద్దుల లోపల 11 అంకణములు లేదా 88 చదరపు గజాల స్థలం, అందులో 504 చదరపు అడుగుల ఆర్.సి.సి పైకప్పు గల ఇల్లు ఉంది, ప్రస్తుత సర్వీస్ నెం. 3531148001393 మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: చల్లారి చెన్నయ్య ఇల్లు, ఉత్తరం: అనపల్లి హరిబాబు ఇల్లు, దక్షణం: గుత్తి మల్లికార్జున ఇల్లు. | | |
| (Loan A/C No.) 24660002606024, చెల్లరి వెంకట రమణమ్మ, చెల్లరి యేడుకొండలు | 22-Aug-25 2,98,795/-Rs. 20-ఆగస్టు-25 నాటికి రెండు లక్షల తొంబై ఎనిమిది వేల ఏడు వందల తొంబై ఐదు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** సర్వే నెం. 37, ఎల్.పి. నెం. 354, డోర్ నెం. 10-12, అసెస్‌మెంట్ నెం. 346 గల మరియు ఈ క్రింది సరిహద్దులతో కూడిన స్థిరాస్తి: ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, తోటపల్లి గూడూరు మండలం, పోట్లపూడి గ్రామ పంచాయతీ, పోట్లపూడి గ్రామం, 11 అంకణములు లేదా 88 చదరపు గజాల స్థలం, సరిహద్దులు: (ఆస్తి పన్ను రసీదు ప్రకారం డోర్ నెం. 3-75) ఈ సరిహద్దుల లోపల 11 అంకణములు లేదా 88 చదరపు గజాల స్థలం, అందులో 504 చదరపు అడుగుల ఆర్.సి.సి పైకప్పు గల ఇల్లు ఉంది, ప్రస్తుత సర్వీస్ నెం. 3531148001393 మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: చల్లారి చెన్నయ్య ఇల్లు, ఉత్తరం: అనపల్లి హరిబాబు ఇల్లు, దక్షణం: గుత్తి మల్లికార్జున ఇల్లు. | | |
| (Loan A/C No.) 24660002282801, ఉయ్యాల సుధాకర్, ఉయ్యాల మల్లేశ్వరి | 11-Jun-25 1,86,598/-Rs. 4-జూన్-25 నాటికి ఒక లక్షా ఎనభై ఆరు వేల ఐదు వందల తొంబై ఎనిమిది రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, తోటపల్లి, గూడూరు మండలం, చిన్న చెరుకూరు గ్రామం, సర్వే నెం. 230, అసెస్‌మెంట్ నెం. 428లో గల 18 అంకనములు లేదా 144 చదరపు గజాల స్థలంలో, ఆర్‌సిసి పైకప్పు గల ఇల్లు ఉన్న స్థలం, సరిహద్దులు (ఆస్తి పన్ను రసీదు ప్రకారం డోర్ నెం. 1-428): ఈ సరిహద్దుల లోపల గల 18 అంకనములు లేదా 144 చదరపు గజాల స్థలంలో, 9 అంకనములు లేదా 648 చదరపు అడుగుల ఆర్‌సిసి పైకప్పు గల ఇల్లు ఉంది. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, పైకప్పు సామగ్రి మరియు ఫీట్ సైట్ కరెంట్ సర్వీస్ హెచ్ఎస్‌సి నెం. 3531153000479 మొదలైనవి మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: మోచెర్ల రమణమ్మ గారి ఇల్లు, పడమర: శోదం పరమేశ్వరులు గారి ఇల్లు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షణం: శోదం రమణయ్య గారి ఇల్లు. | | |
| (Loan A/C No.) 24660001962399, కోన సోమరాజు, కోన అంజలి | 8-May-25 5,50,381/- 08-మే-25 నాటికి ఐదు లక్షల యాభై వేల మూడు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 145 చదరపు గజాల విస్తీర్ణం లేదా 121.22 చదరపు మీటర్ల రెసిడెన్షియల్ సైట్‌తో పాటు Rcc రూఫ్డ్ రెసిడెన్షియల్ బిల్డింగ్‌తో పాటు అన్ని హక్కులతో కూడిన సౌలభ్యం కలిగిన R S నెం 302/4 డోర్ నెం 3-77/1 అసెస్‌మెంట్ నం. 256 (గ్రామీణ పీనమ్ పర్ తూరురామ్ పీనం ప్రకారం) తోట్లవల్లూరు మండలం వుయ్యూరు సబ్ రిజిస్ట్రార్ కృష్ణా జిల్లా మరియు తూర్పు సరిహద్దులో ఉంది: మిక్కిలి ఆనందరావు ఆస్తి, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: గురువిందపల్లి వెంకటేశ్వరరావు ఆస్తి, దక్షణం: పంచాయతీ రోడ్డు | | |
| (Loan A/C No.) 24630000037518, అబ్దుల్ రెహమాన్,అబ్దుల్ షరీఫ | 1-Jul-25 12,45,234/- 25-జూన్-25 నాటికి పన్నెండు లక్షల నలభై ఐదు వేల రెండు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ వెంకట రమణ అనే పేరు మరియు శైలిలో ఉన్న మొత్తం 90 చదరపు గజాలు లేదా 75.24 చదరపు మీటర్ల స్థలంలో నుండి 45 చదరపు గజాలు లేదా 37.62 చదరపు మీటర్ల స్థలంలో ఒక నిర్దిష్ట ఉమ్మడి వాటా హక్కు, దానితో పాటుగా ఆర్‌సిసి పైకప్పుతో కూడిన గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తుల నివాస భవనం, ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ నివాస భవనం 400 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు ఉమ్మడి ప్రాంతంతో సహా, ఆర్‌ఎస్ నెం. 699/1, 700, 705/1, ప్లాట్ నెం. 58, డోర్ నెం. 7-1/5A, అసెస్‌మెంట్ నెం. 1144001743, వుయ్యూరు గ్రామం, వుయ్యూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, వుయ్యూరు మండలం, వుయ్యూరు సబ్ రిజిస్ట్రార్, కృష్ణా జిల్లాలో ఉంది మరియు తూర్పు నుండి పడమర మరియు ఉత్తరం నుండి దక్షణం వరకు కొలతలు మరియు సరిహద్దులు: తూర్పు: 1) 33 అడుగుల వెడల్పు గల రహదారి 2) మెట్ల పక్కన 33 అడుగుల వెడల్పు గల రహదారి, పడమర: 1) ప్లాట్ నెం. 5C లోని ఆస్తి 2) ప్లాట్ నెం. 5C లోని ఆస్తి, ఉత్తరం: 1) ప్లాట్ నెం. 5A లోని ఆస్తి 2) ప్లాట్ నెం. 5A లోని ఆస్తి, దక్షణం: 1) కాంపౌండ్ గోడ 2) కాంపౌండ్ గోడ. | | |
| (Loan A/C No.) 23660000980783, పొట్నూరి రాజేష్, పొట్నూరి శ్రీనివాస | 3-Oct-25 11,93,704/- 26-సెప్టెంబర్-25 నాటికి పన్నెండు లక్షల తొంబై వేల ఏడు వందల నాలుగు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 136.8 చ.గజాల భూమిపై స్థిరాస్తి, R.S.No. 125/5, బేరింగ్ డోర్ నెం. 2-170 ఉయ్యూరు రెవెన్యూ గ్రామం వద్ద ఉంది , వుయ్యూరు నగర్ పంచాయతీ ప్రాంతం , వుయ్యూరు మండలం , వుయ్యూరు సబ్ రిజిస్ట్రీ , కృష్ణా జిల్లా సరిహద్దులుగా ఉంది: తూర్పు: పంచాయతీ రోడ్ 22.0 అడుగులు, పశ్చిమం: వీర్ల రాగ్ ప్రాపర్టీ ఆఫ్ వీర్ల నాయుడు, ఎస్.ఎస్. 56.0 అడుగులు, దక్షణం: బొబ్బిలి వీరమ్మ ఆస్తి 56.0 అడుగులు | | |
| (Loan A/C No.) 23660002289770 బందెల రమేష్, బందెల నాగమణి | 6-Sep-25 7,21,393/- 2-సెప్టెంబర్-25 నాటికి ఏడు లక్షల ఇరవై ఒక్క వేల మూడు వందల తొంబై మూడు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** సర్వే నెం 283-3దీ బేరింగ్ డోర్ నెం 4-152లో 60.1944 చదరపు గజాల ఆస్తి చైనా ఓగిరాల గ్రామం చిన్న ఓగిరాల గ్రామపంచాయతీ ప్రాంతం వుయ్యూరు మండలం చైనా ఓగిరాల గ్రామ సచివాలయ ఉప రిజిస్ట్రీ కృష్ణా జిల్లా తూర్పు సరిహద్దులో ఉంది. లక్ష్మణరావు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షణం: బందెల గణేష్ ఆస్తి | | |
| (Loan A/C No.) 23660001383950, వరబత్తిన కుమారి, వనబత్తిన శ్రీనివాసరావు | 27-Aug-25 9,09,061/- 26-ఆగస్టు-25 నాటికి తొమ్మిది లక్షల తొమ్మిది వేల అరవై ఒక్క రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 145.2 చ.గజాల భూమిపై ఆస్తి. R.S.No 396/3 లో Asst.No. 25, బేరింగ్ డోర్ నెం. 1-25 గొల్లగూడెం గ్రామం, గొల్లగూడెం గ్రామ పంచాయితీ ప్రాంతం, కంకిపాడు మండలం, కంకిపాడు సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా సరిహద్దులుగా ఉంది: తూర్పు: ప్రత్తిపాటి కుమార స్వామి ఆస్తి, ఉత్తరం: బాలయ్య ఆస్తి, పశ్చిమం: అన్నవరపు మాదిగయ్య ఆస్తి, పంచాయతీ | | |
| (Loan A/C No.) 23630000092984, శీలం శ్రీను, శీలం మంజుల | 8-Oct-25 12,71,380/- 8-ఆగస్టు-25 నాటికి పన్నెండు లక్షల డెబ్బై ఒక్క వేల మూడు వందల ఎనభై రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** సర్వే నెం 213-1బా బేరింగ్ డోర్ నెం 2-23లో 112.0 చదరపు గజాల స్థలంలో ఉన్న ఆస్తి వుయ్యూరు గ్రామం గండిగుంటలో ఉంది 1 గ్రామ పంచాయితీ విస్తీర్ణం వుయ్యూరు మండలం గండిగుంట 1 ఉప రిజిస్ట్రీ కృష్ణా జిల్లా పశ్చిమం, కాట్‌రేరి ప్రాపర్టీకి చెందిన పశ్చిమాన స్వాతంత్ర్యం ఉంది. కొక్కిలిగడ్డ వీరభద్రరావు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షణం: కొడాలి వెంకటేశ్వరరావు ఆస్తి | | |
| (Loan A/C No.) 22660001028842, సొంగ నాగరాజు, సొంగ మరియమ్మ | 8-Jul-25 5,06,672/- 8-జూలై-25 నాటికి ఐదు లక్షల ఆరు వేల ఆరు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే | 19-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** సర్వే నెం. 585/2, అసెస్మెంట్ నెం. 1186, డోర్ నెం. 8-129 వద్ద ఉన్న 99.0 చదరపు గజాల స్థలం, ఇది కృష్ణ జిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రీ, ఉంగుటూరు మండలం, అత్కూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అత్కూరు గ్రామంలోని కొత్తహరిజనవాడలో ఉంది. దీనికి సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు 23.0 అడుగులు, పడమర: సొంగా దేవదానం గారి ఆస్తి 23.0 అడుగులు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు 38.6 అడుగులు, దక్షణం: సొంగా మాణిక్యాల రావు గారి ఆస్తి 38.6 అడుగులు. | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)** ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది : 23/01/2026
స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## గాజా బోర్డు శాంతి కోసమా? సొంత లాభం కోసమా?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన 'గాజా శాంతి బోర్డు' అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక సంచలనంగా మారింది. సుదీర్ఘకాలంగా సాగుతున్న ఇజ్రాయెల్–గాజా యుద్ధానికి ముగింపు పలికి, యుద్ధానంతర గాజా పునర్నిర్మాణాన్ని పర్యవేక్షించడం ఈ బోర్డు ప్రధాన ఉద్దేశ్యం. దాదాపు 20 అంశాలతో కూడిన సమగ్ర శాంతి ప్రణాళికలో భాగంగా ఈ బోర్డును ట్రంప్ ప్రతిపాదించారు. ఇది కేవలం గాజా ప్రాంతానికే పరిమితం కాకుండా, భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా ఘర్షణలు నెలకొన్న ఇతర ప్రాంతాల్లో కూడా శాంతిని నెలకొల్పే ఒక శాశ్వత అంతర్జాతీయ సంస్థగా ఎదిగే అవకాశం ఉందని ట్రంప్ పేర్కొన్నారు. దీనికి ట్రంప్ స్వయంగా జీవితకాల ఛైర్మన్‌గా వ్యవహరించనుండటం విశేషం.ఈ బోర్డు పనితీరు మరియు నిర్మాణం పట్ల ప్రపంచవ్యాప్తంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గాజాలో పాలనను నిర్వహించడానికి ఒక సాంకేతిక పాలస్తీనా కమిటీని ఏర్పాటు చేయడం, హమాస్‌ను నిరాయుధులను చేయడం మరియు అక్కడ అంతర్జాతీయ భద్రతా దళాలను మోహరించడం వంటివి ఈ బోర్డు బాధ్యతలలో ఉన్నాయి. అయితే, ఈ బోర్డులో శాశ్వత సభ్యత్వం కావాలంటే దాదాపు ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ. 9,000 కోట్లు) విరాళం ఇవ్వాలనే నిబంధన ఉన్నట్లు వస్తున్న వార్తలు వివాదానికి దారితీశాయి. వైట్‌హౌస్ ఈ వార్తలను ఖండించినప్పటికీ, ఐక్యరాజ్యసమితికి ప్రత్యామ్నాయంగా ఈ బోర్డును ట్రంప్ తీర్చిదిద్దుతున్నారని విమర్శకులు భావిస్తున్నారు. హంగేరీ, పాకిస్థాన్, యూఏఈ వంటి దేశాలు ఇప్పటికే ఇందులో చేరడానికి ఆసక్తి చూపగా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలు ప్రస్తుతానికి దూరంగా ఉన్నాయి. దాదాపు 60 దేశాలకు ఆహ్వానాలు పంపినప్పటికీ, స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన సంతకాల వేడుకపై కేవలం 19 దేశాల ప్రతినిధులు మాత్రమే కనిపించారు. ముఖ్యంగా భారత్ ఈ కార్యక్రమానికి దూరంగా ఉండటం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ప్రధాని మోదీకి వ్యక్తిగత ఆహ్వానం అందినప్పటికీ, దీని వెనుక ఉన్న నిబంధనలు మరియు ఐక్యరాజ్యసమితి ప్రాధాన్యతను తగ్గించేలా ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యల పట్ల భారత్ ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రస్తుతం వేచి చూసే ధోరణిని అవలంబిస్తోంది.ఇజ్రాయెల్‌తో భారత్‌కు అత్యంత సన్నిహిత వ్యూహాత్మక సంబంధాలు ఉండటంతో పాటు, పాలస్తీనాకు కూడా భారత్ నిరంతరం మానవతా సహాయం అందిస్తూ వస్తోంది. కాబట్టి, గాజా పునర్నిర్మాణంలో భారత్ పాత్ర కీలకమని అమెరికా భావిస్తోంది. ఇజ్రాయెల్ మరియు పాలస్తీనా రెండింటికీ ఆమోదయోగ్యమైన దేశంగా భారత్‌కు ఉన్న గుర్తింపు ఈ ఆహ్వానానికి ప్రధాన కారణం. ఈ బోర్డులో చేరని దేశాల జాబితాలో భారత్‌తో పాటు బ్రిటన్, ఫ్రాన్స్, నార్వే, స్వీడన్ మరియు స్లోవేనియా వంటి కీలక యూరోపియన్ దేశాలు ఉన్నాయి. ఈ దేశాలన్నీ ప్రధానంగా ఒకే విషయాన్ని నొక్కి చెబుతున్నాయి;ఈ బోర్డు ఐక్యరాజ్యసమితికి ప్రత్యామ్నాయంగా పనిచేయడం అంతర్జాతీయ నిబంధనలకు విరుద్ధమని అవి భావిస్తున్నాయి. ముఖ్యంగా ఒక బిలియన్ డాలర్ల విరాళం ఇస్తేనే శాశ్వత సభ్యత్వం ఇవ్వాలనే కార్పొరేట్ మోడల్ నిబంధనను భారత్ వంటి దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. శాంతి స్థాపన అనేది ఆర్థిక లావాదేవీలతో ముడిపడి ఉండకూడదన్నది భారత్ వాదన. అలాగే, ఈ బోర్డు కేవలం గాజాకే పరిమితం కాకుండా ఇతర అంతర్జాతీయ సమస్యల్లో కూడా జోక్యం చేసుకుంటుందని ట్రంప్ చేసిన ప్రకటన భారత్‌కు కొంత ఇబ్బందికరంగా మారింది. మరోవైపు, ఈ బోర్డులో పాకిస్థాన్, సౌదీ అరేబియా, యూఏఈ, టర్కీ మరియు ఈజిప్ట్ వంటి ఇస్లామిక్ దేశాలు చేరడం గమనార్హం. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం, అక్కడ ఆయనకు లభించిన ప్రాధాన్యతను భారత్ నిశితంగా గమనిస్తోంది. తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ ఈ బోర్డులో ఉండి, శాంతి చర్చల్లో భాగస్వామి కావడం భారత్‌కు కొంత వ్యూహాత్మక సవాలుగా మారింది. ఒకవేళ భారత్ ఇందులో చేరకపోతే, ఈ ప్రాంతంలో అమెరికా తీసుకునే నిర్ణయాల్లో పాకిస్థాన్ ప్రభావం పెరిగే అవకాశం ఉందని దౌత్యవేత్తలు హెచ్చరిస్తున్నారు. భారత్ ప్రస్తుతం తన నిర్ణయాన్ని వాయిదా వేయడానికి బలమైన కారణాలు ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి చట్టం వెలుపల ఇటువంటి సమాంతర వ్యవస్థలను ప్రోత్సహించడం వల్ల భవిష్యత్తులో కాశ్మీర్ వంటి అంశాలపై కూడా ఇటువంటి బోర్డులు జోక్యం చేసుకునే ప్రమాదం ఉందని భారత్ భయపడుతోంది. అయితే, ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై అమెరికా సుంకాలను పెంచుతామని హెచ్చరిస్తున్న నేపథ్యంలో, ఈ బోర్డులో చేరడం ద్వారా అమెరికాతో సంబంధాలను కాపాడుకోవాలని ఒక వర్గం వాదిస్తోంది. జనవరి 30న జరిగే అరబ్ లీగ్ దేశాల సమావేశం తర్వాత భారత్ ఈ విషయంలో తన తుది నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది. ట్రంప్ ఈ బోర్డుకు స్వయంగా శాశ్వత ఛైర్మన్‌గా వ్యవహరించడం మరియు ఐక్యరాజ్యసమితితో సంబంధం లేకుండా దీనిని ఒక సమాంతర వ్యవస్థగా తీర్చిదిద్దడం పట్ల న్యూఢిల్లీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా, ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ. 9,000 కోట్లు) విరాళం ఇస్తేనే శాశ్వత సభ్యత్వం కల్పిస్తామనే నిబంధనను భారత్ వ్యతిరేకిస్తోంది. శాంతి స్థాపన అనేది ఆర్థిక పెట్టుబడితో కూడిన వ్యాపారం కాదని, అది అంతర్జాతీయ నిబంధనల ప్రకారం జరగాలని భారత్ భావిస్తోంది. అలాగే ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ వంటి పశ్చిమ దేశాలు కూడా ఈ బోర్డు ఐక్యరాజ్యసమితి ఉనికిని దెబ్బతీస్తుందనే కారణంతో దీనికి దూరంగా ఉన్నాయి.

మరోవైపు, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ వేదికపై ట్రంప్‌తో కలిసి కనిపించడం భారత్‌కు కొంత ఇబ్బందికరంగా మారింది. ట్రంప్ తన ప్రసంగంలో భారత్–పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తాను ఆపగలిగానని మరోసారి పేర్కొనడం, ఈ బోర్డు కేవలం గాజాకే కాకుండా కాశ్మీర్ వంటి ఇతర వివాదాల్లో కూడా జోక్యం చేసుకుంటుందని సూచించడం భారత విదేశాంగ వర్గాలను అప్రమత్తం చేశాయి. ఒకవేళ భారత్ ఈ బోర్డులో చేరకపోతే, ఆ వేదికను పాకిస్థాన్ తన ప్రయోజనాల కోసం వాడుకునే అవకాశం ఉందని, అదే సమయంలో చేరితే అమెరికా ఒత్తిళ్లకు లొంగాల్సి వస్తుందని భారత్ ద్వంద్వ స్థితిలో ఉంది. ఈ గాజా శాంతి బోర్డు ఏర్పాటు వెనుక ట్రంప్ ఆశయాలు ప్రపంచ శాంతి కంటే కూడా వ్యక్తిగత ప్రతిష్ట మరియు రాజకీయ స్వలాభం కోసమేనన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. తనే స్వయంగా యుద్ధాలను ఆపగలనని, తన వల్లే ప్రపంచంలో అలజడులు తగ్గుతాయని ట్రంప్ నిరంతరం గొప్పలు చెప్పుకోవడం ఆయన అహంకారానికి నిదర్శనంగా కనిపిస్తోంది. ఈ బోర్డుకు ఆయనే జీవితకాల ఛైర్మన్‌గా ఉండాలనుకోవడం మరియు సభ్యత్వం కోసం ఒక బిలియన్ డాలర్ల భారీ విరాళం డిమాండ్ చేయడం చూస్తుంటే, ఇది ఒక శాంతి ప్రయత్నంలా కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఒక లాభదాయకమైన వ్యాపార ఒప్పందంలా కనిపిస్తోంది. శాంతిని కూడా తన బ్రాండ్‌గా మార్చుకుని, తన ఆర్థిక సామ్రాజ్యాన్ని లేదా రాజకీయ ప్రభావాన్ని ప్రపంచవ్యాప్తం చేసుకోవడమే దీని వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యమని స్పష్టమవుతోంది.

భారత్ మరియు ఇతర 20 దేశాలు ఈ కార్యక్రమానికి దూరంగా ఉండటం ట్రంప్ ఏకపక్ష వైఖరికి దక్కిన గట్టి ఎదురుదెబ్బ. ఐక్యరాజ్యసమితి వంటి వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, ప్రపంచ దేశాలను తన చెప్పుచేతల్లో ఉంచుకోవాలనే ఆయన ప్రయత్నాన్ని భారత్ పసిగట్టింది. తనను తాను ఒక రక్షకుడిగా చిత్రించుకుంటూ, ఇతర దేశాలపై సుంకాల పేరుతో ఒత్తిడి తెచ్చి ఈ బోర్డులో చేర్చుకోవాలని చూడటం దౌత్యపరమైన బ్లాక్‌మెయిలింగ్‌కు నిదర్శనం. చివరికి, ఈ బోర్డు గాజా ప్రజల కష్టాలను తీర్చడం కంటే, ట్రంప్ తన వ్యక్తిగత చరిష్మాను పెంచుకోవడానికి మరియు ప్రపంచ వేదికపై తన ఆధిపత్యాన్ని చాటుకోవడానికి వేసిన ఒక ప్రమాదకరమైన ఎత్తుగడగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# ట్రంప్ యూ టర్న్




■ అంతర్జాతీయ వాణిజ్య రంగంలో సంచలనాలు ■ తనను వ్యతిరేకించిన దేశాలపై భారీ సుంకాలు ■ ఐరోపా దేశాల విషయంపై ఊహించని విధంగా వెనక్కి ■ ట్రంప్ తాజా నిర్ణయంతో చల్లారులుతన్న వాణిజ్య యుద్ధం ■ కుప్పకూలుతున్న వాల్ స్ట్రీట్ - అంతర్జాతీయ షేర్ మార్కెట్లు

తేజస్విని
హైదరాబాద్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండో విడత పాలనలో అంతర్జాతీయ వాణిజ్య రంగంలో మరోసారి సంచలనం సృష్టించారు. గ్రీన్‌లాండ్ భూభాగాన్ని స్వాధీనం చేసుకునే విషయంలో తనను వ్యతిరేకించిన ఐరోపా దేశాలపై విధిస్తానన్న భారీ సుంకాలపై ఆయన ఊహించని విధంగా వెనక్కి తగ్గారు. జనవరి 17, 2026న ప్రకటించిన ఈ కఠిన ఆంక్షలు ప్రపంచవ్యాప్తంగా పెను దుమారాన్ని రేపాయి. ముఖ్యంగా డెన్మార్క్, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాల ఎగుమతులపై 10 శాతం అదనపు పన్నులు విధిస్తామని, జూన్ నాటికి ఇది 25 శాతానికి చేరుతుందని ట్రంప్ హెచ్చరించారు. అయితే, జనవరి 21న దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు వేదికగా ట్రంప్ తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో జరిపిన చర్చల ఫలితంగా గ్రీన్‌లాండ్ మరియు ఆర్కిటిక్ ప్రాంత భద్రతపై ఒక సమగ్ర ఒప్పందం కుదిరిందని, కాబట్టి ప్రస్తుతం సుంకాల అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ అనూహ్య మార్పు అంతర్జాతీయ మార్కెట్లలో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, అగ్రరాజ్యాల మధ్య వాణిజ్య యుద్ధం తలెత్తుతుందన్న ఆందోళనలను ప్రస్తుతానికి చల్లార్చింది.

**గ్రీన్‌లాండ్ వివాదం :** ట్రంప్ మొదటిసారి అధికారంలో ఉన్నప్పటి నుంచే డెన్మార్క్ పాలనలో ఉన్న గ్రీన్‌లాండ్ ద్వీపాన్ని కొనుగోలు చేయాలన్న ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. ఆర్కిటిక్ ప్రాంతంలో చైనా, రష్యాల ప్రాబల్యాన్ని అడ్డుకోవడానికి మరియు అమెరికా రక్షణ కవచం అయిన గోల్డెన్ డోమ్ ప్రాజెక్టుకు ఈ ప్రాంతం ఎంతో కీలకమని ఆయన వాదిస్తున్నారు. ఈ క్రమంలో గ్రీన్‌లాండ్ రక్షణ కోసం సైన్యాన్ని పంపిన డెన్మార్క్, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, ఫిన్లాండ్, నార్వే మరియు స్వీడన్ దేశాలపై ఫిబ్రవరి 1 నుండి 10 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. ఇది అమెరికా మిత్రదేశాల మధ్యే తీవ్ర విభేదాలకు దారితీసింది.

**ట్రంప్ ఎందుకు వెనక్కి తగ్గారు?** ట్రంప్ ఈ స్థాయిలో యూ–టర్న్ తీసుకోవడానికి కొన్ని కీలక రాజకీయ మరియు ఆర్థిక కారణాలు కనిపిస్తున్నాయి.

**నాటో చర్చల విజయం:** ట్రంప్ తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి ప్రధాన కారణం నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో జరిపిన సుదీర్ఘ చర్చలు. గ్రీన్‌లాండ్ కేవలం డెన్మార్క్‌కు సంబంధించిన భూభాగం మాత్రమే కాదని, అది మొత్తం నాటో కూటమి భద్రతకు అత్యంత కీలకమైన ప్రాంతమని రుట్టే ట్రంప్‌కు వివరించారు. ఈ చర్చల ఫలితంగా, గ్రీన్‌లాండ్‌లో ఆర్కిటిక్ భద్రతను పర్యవేక్షించేందుకు ఒక ఉమ్మడి భద్రతా చట్రం రూపొందించడానికి అంగీకారం కుదిరింది. ఈ కొత్త ఒప్పందం ప్రకారం, అమెరికా ఒంటరిగా కాకుండా నాటో మిత్రదేశాల సహకారంతో గ్రీన్‌లాండ్‌లో తన రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసుకోవచ్చు. దీనివల్ల ఐరోపా దేశాల సార్వభౌమాధికారానికి భంగం కలగకుండానే, అమెరికా తన వ్యూహాత్మక లక్ష్యాలను సాధించే అవకాశం కలిగింది. రష్యా మరియు చైనాలు ఆర్కిటిక్ ప్రాంతంలో తమ ఉనికిని పెంచుకుంటున్న తరుణంలో, మిత్రదేశాల మధ్య విభేదాలు శత్రువులకు లాభిస్తాయని ట్రంప్ గ్రహించారు. అంతేకాకుండా, ఈ చర్చల్లో ఐరోపా దేశాలు గ్రీన్‌లాండ్ భద్రత కోసం మరింత బడ్జెట్‌ను కేటాయించడానికి సిద్ధమని హామీ ఇచ్చాయి. ట్రంప్ ఎప్పుడూ నాటో సభ్య దేశాలు తమ రక్షణ కోసం తగినంత ఖర్చు చేయడం లేదని విమర్శిస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు వారు గ్రీన్‌లాండ్ విషయంలో ముందడుగు వేయడంతో, సుంకాల ద్వారా ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం లేదని ఆయన భావించారు.

**ఐరోపా ప్రతిస్పందన :** ట్రంప్ సుంకాల ప్రకటన చేయగానే ఐరోపా సమాఖ్య అత్యంత కఠినంగా స్పందించింది. ఐరోపా దేశాలు అమెరికాపై ట్రేడ్ బజూకా అనే శక్తివంతమైన ఆర్థిక ఆయుధాన్ని ప్రయోగించడానికి సిద్ధమయ్యాయి. దీని కింద అమెరికా నుంచి వచ్చే వస్తువులపై భారీగా ప్రతీకార సుంకాలు విధించడం, అమెరికా కంపెనీలను ఐరోపా టెండర్లలో పాల్గొనకుండా నిషేధించడం వంటి తీవ్రమైన చర్యలు ఉన్నాయి. ముఖ్యంగా ఫ్రాన్స్, జర్మనీ వంటి పెద్ద ఆర్థిక వ్యవస్థలు అమెరికా ఉత్పత్తులపై నిషేధం విధిస్తామని హెచ్చరించాయి. దీనివల్ల అమెరికాలోని వ్యవసాయం, సాంకేతికత మరియు వాహన రంగాలు భారీగా నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. దాదాపు 2 లక్షల కోట్ల డాలర్ల విలువైన ద్వైపాక్షిక వాణిజ్యం ప్రమాదంలో పడటంతో, అమెరికాలోని దిగ్గజ సంస్థలు ట్రంప్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చాయి.

ఐరోపా పార్లమెంట్ కూడా అమెరికాతో జరగాల్సిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద చర్చలను నిలిపివేసింది. ఇలాంటి ప్రతిఘటన వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకే ఎక్కువ నష్టం జరుగుతుందని ఆర్థిక విశ్లేషకులు నివేదికలు ఇచ్చారు. తన సొంత దేశంలోని వ్యాపారవేత్తల నుంచి వ్యతిరేకత రావడంతో, మొండిగా ముందుకు వెళ్లడం కంటే దౌత్యపరంగా సమస్యను పరిష్కరించుకోవడమే మేలని ట్రంప్ నిర్ణయించుకున్నారు.

**మార్కెట్ల కుంగుబాటు:** ట్రంప్ సుంకాల ప్రకటన వెలువడిన వెంటనే అమెరికాలోని వాల్ స్ట్రీట్ మరియు అంతర్జాతీయ షేర్ మార్కెట్లు కుప్పకూ లాయి. పెట్టుబడిదారులు తీవ్ర ఆందోళనకు గురై తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం మొదలుపెట్టారు. ముఖ్యంగా డాలర్ విలువలో అస్థిరత ఏర్పడటం, ద్రవ్యోల్బణం పెరిగే సూచనలు కనిపించడంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ కూడా అప్రమత్తమైంది.ఆర్థిక వ్యవస్థలో ఏర్పడిన ఈ అలజడి ట్రంప్ రాజకీయ ప్రతిష్టకు భంగం కలిగిస్తుందని ఆయన సలహాదారులు సూచించారు. అమెరికా ప్రజలపై నిత్యావసర వస్తువుల ధరల భారం పడితే, అది రాబోయే ఎన్నికల ఫలితాలపై లేదా ఆయన పాపులారిటీపై ప్రభావం చూపుతుందని ఆయన భావించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య యుద్ధం జరిగితే అది ప్రపంచ ఆర్థిక మాంద్యానికి దారితీస్తుందని నిపుణులు హెచ్చరించారు. స్టాక్ మార్కెట్లు ఒక్కరోజులోనే బిలియన్ల కొద్దీ డాలర్ల సంపదను కోల్పోవడంతో, ట్రంప్ వెంటనే రంగంలోకి దిగారు. దావోస్ సదస్సులో ఆయన సానుకూల ప్రకటన చేయగానే మార్కెట్లు మళ్ళీ పుంజుకున్నాయి. మార్కెట్ల మీద తనకున్న ప్రభావాన్ని నిరూపించుకోవడానికి మరియు ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటానికి ట్రంప్ ఈ యూ–టర్న్ తీసుకున్నారు.

**గోల్డెన్ డోమ్ ప్రాజెక్టు:** ట్రంప్ కలల ప్రాజెక్టు అయిన గోల్డెన్ డోమ్ ఒక అత్యా ధునిక క్షిపణి రక్షణ కవచం. ఇది అమెరికా భూభాగాన్ని విదేశీ క్షిపణుల నుండి కాపాడటానికి రూపొందించబడింది. ఈ వ్యవస్థలో భాగంగా గ్రీన్‌లాండ్‌లో శక్తివంతమైన రాడార్లు మరియు ఇంటర్‌సెప్టర్లను ఏర్పాటు చేయడం అత్యవసరం. ఎందుకంటే రష్యా లేదా చైనా నుండి వచ్చే క్షిపణులు ఆర్కిటిక్ మార్గం గుండానే అమెరికాకు త్వరగా చేరుకోగలవు. అయితే, గ్రీన్‌లాండ్‌లో ఈ రక్షణ వ్యవస్థను నిర్మించాలంటే అక్కడి స్థానిక ప్రభుత్వం మరియు డెన్మార్క్ అనుమతి తప్పనిసరి. బలాత్కారంగా లేదా సుంకాలతో బెదిరించడం ద్వారా ఈ అనుమతులు లభించవని ట్రంప్ గ్రహించారు. ఐరోపా దేశాలతో స్నేహపూర్వకంగా ఉంటేనే భూగర్భంలో భారీ పరికరాలను అమర్చడానికి, సైనిక స్థావరాలను విస్తరించడానికి సహకారం అందుతుంది.ప్రస్తుతం కుదిరిన నాటో ఒప్పందం ప్రకారం, గ్రీన్‌లాండ్‌లో అమెరికా తన రక్షణ వ్యవస్థలను ఉమ్మడి భద్రత పేరిట ఏర్పాటు చేసుకోవచ్చు. ఇది గోల్డెన్ డోమ్ ప్రాజెక్టును వేగవంతం చేయడానికి సహాయపడుతుంది. అందుకే, కేవలం సుంకాల ద్వారా వచ్చే ఆదాయం కంటే, దేశ రక్షణకు అవసరమైన ఈ ప్రాజెక్టును పూర్తి చేయడమే ముఖ్యమని భావించి ట్రంప్ తన పట్టుదలను వదులుకున్నారు.

**భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం :**

**స్టాక్ మార్కెట్ల పెరుగుదల – పెట్టుబడుల సరళి:** అమెరికా అధ్యక్షుడు ఐరోపా దేశాలపై సుంకాలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన వెంటనే, భారత స్టాక్ మార్కెట్లలో (ముఖ్యంగా సెన్సెక్స్ మరియు నిఫ్టీ) భారీ ఉత్సాహం నెలకొంది. అంతర్జాతీయవాణిజ్య యుద్ధం తలెత్తుతుందనే భయంతో గత కొన్ని రోజులుగా అమ్మకాల ఒత్తిడికి గురైన మార్కెట్లు, ఈ సానుకూల వార్తతో ఒక్కసారిగా కోలుకున్నాయి. ప్రపంచంలోని రెండు పెద్ద ఆర్థిక శక్తుల (అమెరికా మరియు ఐరోపా) మధ్య సయోధ్య కుదరడం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు తప్పిందని పెట్టుబడిదారులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ నిర్ణయం వల్ల అంతర్జాతీయంగా రిస్క్–ఆన్ (–) వాతావరణం ఏర్పడింది. అంటే, అనిశ్చితి తగ్గినప్పుడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు () తమ నిధులను భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలోకి మళ్ళిస్తారు. ఐరోపా మరియు అమెరికా మధ్య ఉద్రిక్తతలు తగ్గిపోవడంతో, గ్లోబల్ ఫండ్స్ ఇప్పుడు భారతీయ ఈక్విటీలలో పెట్టుబడులు పెట్టడానికి మొగ్గు చూపుతున్నాయి. ఇది రూపాయి విలువ స్థిరపడటానికి కూడా దోహదపడింది.అయితే, ఈ మార్కెట్ పెరుగుదల కేవలం సెంటిమెంట్‌పైనే కాకుండా, వాస్తవ ఆర్థిక అంశాలపై కూడా ఆధారపడి ఉంటుంది. ఐరోపాలో ఆర్థిక స్థిరత్వం ఉంటేనే భారతీయ ఐటీ కంపెనీలకు మరియు ఫార్మా రంగానికి అక్కడి నుండి ఆర్డర్లు లభిస్తాయి. ట్రంప్ వెనక్కి తగ్గడం వల్ల ఐరోపా ఆర్థిక వ్యవస్థకు ఏర్పడిన ముప్పు తొలగింది, దీని పరోక్ష ఫలితంగా భారతీయ కంపెనీల ఆదాయ మార్గాలు మెరుగు పడతాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

**ఎగుమతులపై పరోక్ష ప్రయోజనం:** అమెరికా మరియు ఐరోపా దేశాల మధ్య వాణిజ్య యుద్ధం జరిగి ఉంటే, అది ప్రపంచ సరఫరా గొలుసును పూర్తిగా అస్తవ్యస్తం చేసేది. ఐరోపా నుంచి అమెరికాకు వెళ్ళే విడిభాగాలు లేదా అమెరికా నుంచి ఐరోపాకు వచ్చే సాంకేతిక పరికరాలపై ఆంక్షలు పడితే, ఆ ప్రభావం ఆ వస్తువులను ఉపయోగించి ఇతర ఉత్పత్తులు తయారు చేసే భారతదేశం వంటి దేశాలపై కూడా పడుతుంది. ప్రస్తుత ట్రంప్ నిర్ణయం ఈ గొలుసుకట్టు నష్టాన్ని నివారించింది.

భారతదేశం నుండి ఐరోపాకు ఏటా బిలియన్ల డాలర్ల విలువైన వస్త్రాలు, ఇంజనీరింగ్ వస్తువులు మరియు రసాయనాలు ఎగుమతి అవుతాయి. అమెరికా ఆంక్షల వల్ల ఐరోపా దేశాల కొనుగోలు శక్తి తగ్గి ఉంటే, అవి భారత్ నుంచి దిగుమతులను తగ్గించుకునేవి. ఇప్పుడు ఐరోపా దేశాలు అమెరికా సుంకాల నుండి తప్పించుకోవడంతో, భారతీయ ఎగుమతిదారులకు ఒక ప్రధాన మార్కెట్ సురక్షితంగా ఉంది. ఇది మన దేశ విదేశీ మారక నిల్వలను పెంచడానికి తోడ్పడుతుంది.మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, అమెరికా–ఐరోపా మధ్య సయోధ్య కుదరడం వల్ల సరుకు రవాణా ఛార్జీలు స్థిరంగా ఉంటాయి. వాణిజ్య యుద్ధాలు జరిగినప్పుడు బీమా ఖర్చులు మరియు రవాణా సమయం పెరిగిపోతాయి, ఇది ఎగుమతిదారుల లాభాలను తగ్గిస్తుంది. ఇప్పుడు ఆ ముప్పు తప్పడంతో, భారతీయ కంపెనీలు తమ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ ధరలకు విక్రయించే అవకాశం ఉంది.

**చమురు రాజకీయాలు:** ట్రంప్ ఐరోపాపై సానుకూలత ప్రదర్శించినప్పటికీ, భారతదేశం విషయంలో ఆయన వైఖరి ఇంకా కఠినంగానే ఉంది. ముఖ్యంగా రష్యా నుంచి భారత్ భారీగా ముడి చమురు దిగుమతి చేసుకోవడాన్ని ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనికి నిరసనగా భారతీయ వస్తువులపై 25 శాతం నుండి 50 శాతం వరకు రిసిప్రోకల్ సుంకాలు విధించే అవకాశం ఉందని ఆయన హెచ్చరిస్తున్నారు. ఇది భారత ఐటీ మరియు ఉత్పాదక రంగాలకు పెద్ద సవాలుగా మారింది.రష్యా నుంచి చమురు కొనడం వల్ల రష్యా యుద్ధ యంత్రాంగానికి భారత్ సహకరిస్తోందని అమెరికా వాదన. అయితే, తమ 140 కోట్ల జనాభాకు ఇంధన భద్రత కల్పించడం అత్యవసరమని భారత్ స్పష్టం చేస్తోంది. రష్యా చమురుపై అమెరికా ఒత్తిడి పెంచితే, భారత్ తన దిగుమతుల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవాల్సి వస్తుంది. దీనివల్ల మన చమురు దిగుమతి బిల్లు ఏడాదికి దాదాపు 10 బిలియన్ డాలర్ల వరకు పెరిగే ప్రమాదం ఉందని అంచనా.

ఈ నేపథ్యంలో, భారత ప్రభుత్వం అమెరికాతో నిరంతర చర్చలు జరుపుతోంది. మరోవైపు, ఐరోపా సమాఖ్యతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని వేగవంతం చేయడానికి ప్రయత్నిస్తోంది. ఐరోపా దేశాలపై ట్రంప్ సుంకాలు ఉపసంహరించుకోవడం వల్ల, ఆ దేశాలు కూడా ఇప్పుడు భారత్‌తో వాణిజ్య బంధాన్ని పెంచుకోవడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయి. ఈ అంతర్జాతీయ రాజకీయ చదరంగంలో భారత్ తన స్వయంప్రతిపత్తిని కాపాడుకుంటూనే ఆర్థిక ప్రయోజనాలను ఎలా పొందుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

**భవిష్యత్ పరిణామాలు– వ్యూహాత్మక మార్పులు :** ట్రంప్ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవడం అనేది కేవలం వాణిజ్యానికి సంబంధించినది మాత్రమే కాదు, ఇది ప్రపంచ భౌగోళిక రాజకీయాల్లో రాబోయే పెద్ద మార్పులకు సంకేతం. ఐరోపా దేశాలు అమెరికా రక్షణ గొడుగు కింద ఉంటూనే, తమ సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం చైనా మరియు రష్యాలతో సంబంధాలను కొనసాగిస్తున్నాయి. ట్రంప్ విధిస్తున్న సుంకాల ఒత్తిడి వల్ల, ఈ దేశాలు అమెరికాకు మరింత చేరువయ్యేలా లేదా కనీసం గ్రీన్‌లాండ్ వంటి వ్యూహాత్మక ప్రాంతాలలో అమెరికాకు పూర్తి స్వేచ్ఛనిచ్చేలా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి.

రెండవది, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లో కూడా మార్పులు వచ్చే అవకాశం ఉంది. గ్రీన్‌లాండ్ చుట్టూ ఉన్న ఆర్కిటిక్ ప్రాంతంలో అపారమైన సహజ వాయువు మరియు చమురు నిల్వలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఈ నిల్వలపై పట్టు సాధించడం ద్వారా భవిష్యత్తులో గల్ఫ్ దేశాలపై మరియు రష్యాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని అమెరికా భావిస్తోంది. ఐరోపా దేశాలతో కుదిరిన ప్రస్తుత సయోధ్య వల్ల, ఈ ప్రాంతంలో ఉమ్మడి పరిశోధనలు మరియు వెలికితీత పనులకు మార్గం సుగమం అవుతుంది. చివరగా, ట్రంప్ అనుసరిస్తున్న ఈ హెచ్చరించడం–వెనక్కి తగ్గడం అనే వ్యూ హం ఇతర దేశాలకు ఒక హెచ్చరికగా కూడా పనిచేస్తుంది. తాను అనుకున్నది సాధించడానికి దేనికైనా సిద్ధమని ఆయన నిరూపిస్తున్నారు. ఐరోపా దేశాలు తమ రక్షణ బడ్జెట్‌ను పెంచడం ద్వారా అమెరికాపై భారం తగ్గించడానికి అంగీకరించడం ట్రంప్ సాధించిన దౌత్యవిజయం.ఇది భవిష్యత్తులో ఆసియా దేశాలతో, ముఖ్యం గా చైనాతో జరగబోయే వాణిజ్య చర్చలపై కూడా ప్రభావం చూపుతుంది. డొనాల్డ్ ట్రంప్ ఐరోపాపై సుంకాలను ఉపసంహరించుకోవడం అనేది అంతర్జాతీయ వాణిజ్య చరిత్రలో ఒక కీలక మలుపు. ఇది కేవలం ఆర్థిక సంక్షోభాన్ని నివారించడమే కాకుండా, అట్లాంటిక్ మిత్రదేశాల మధ్య చితికిపోతున్న బంధాన్ని మళ్ళీ బలోపేతం చేసింది. గ్రీన్‌లాండ్ అంశాన్ని అడ్డం పెట్టుకుని ఐరోపా దేశాల నుండి రక్షణ పరమైన హామీలను పొందడంలో ట్రంప్ విజయవంతమయ్యారని విశ్లేషకులు భావిస్తున్నారు.

భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఈ పరిణామం మిశ్రమ ఫలితాలను ఇస్తుంది. ఒకవైపు ప్రపంచ వాణిజ్య యుద్ధం ఆగిపోవడం వల్ల ఆర్థిక స్థిరత్వం లభిస్తుంటే, మరోవైపు అమెరికా అమెరికా ఫస్ట్ విధానంతో భారత్‌పై కూడా ఒత్తిడి పెంచే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా రష్యా నుంచి చమురు దిగుమతులు మరియు రక్షణ ఒప్పందాల విషయంలో భారత్ తన దౌత్య నైపుణ్యాన్ని ప్రదర్శించాల్సి ఉంటుంది.

మొత్తానికి, ట్రంప్ తీసుకున్న ఈ యూ–టర్న్ ప్రపంచానికి ఒక విషయాన్ని స్పష్టం చేసింది: వాణిజ్యం మరియు రక్షణ అనేవి ఒకే నాణేనికి ఉన్న రెండు పార్శ్వాలు. అమెరికా తన రక్షణ ప్రయోజనాల కోసం వాణిజ్యాన్ని ఒక ఆయుధంగా వాడుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ప్రపంచ దేశాలన్నీ తమ ఆర్థిక విధానాలను మార్చుకుంటూ, అమెరికా డిమాండ్లకు మరియు తమ సొంత జాతీయ ప్రయోజనాలకు మధ్య సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతిరూపం జాతరలు

డా. వెన్నెల గద్దర్, చైర్ పర్సన్,
తెలంగాణ సాంస్కృతిక సారథి.

తెలంగాణ పల్లె పల్లెలో జాతరలు జరుగుతున్నాయి. వాటిలో కొన్ని మాత్రమే ప్రముఖంగా కనిపిస్తాయి. సమ్మక్క సారలమ్మ జాతర అనేది ములుగు జిల్లా, తాడ్వాయి మండలానికి చెందిన మేడారం గ్రామంలో జరిగే ఒక గిరిజన జాతర.ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది. భారతదేశంలో కుంభమేళా తరువాత అత్యధికులు హాజరయ్యే పండుగ ఇదే. వివిధ రాష్ట్రాల నుంచి పది కోట్ల మందికి పైగా హాజరు అవుతారని అంచనా.ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన జాతర జరుగుతుంది. సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపద్భాంధవులుగా, కేవలం తెలంగాణలోనే గాక అఖిల భారతదేశంలోనే వనదేవతలుగా పూజలందుకుంటున్నారీ సమ్మక్క–సారక్క. దేశంలోనే అతి పెద్ద గిరిజన జాతరగా గణతికెక్కిన మేడారం జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది.మన రాష్ట్రం నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఒడిషా, చత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి కూడా లక్షల కొద్దీ భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.

: **నాగోబా జాతర** యేటా పుష్యమాసము అమావాస్య రోజున జాతర



ప్రారంభ మవుతుంది. సర్పజాతిని పూజించడమే ఈ జాతర ప్రత్యేకత. పుష్యమాసము అమావాస్య రోజున తమ ఆరాధ్య దైవమైన నాగోబా (శేషనారాయణమూర్తి) పురివిప్పి నాట్యమాడుతాడని గిరిజనుల నమ్మకం. అమావాస్య నాడు సరిగ్గా సాయంత్రం ఏడు గంటల నుంచి రాత్రి పన్నెండు గంటల మధ్య కాలంలో గిరిజన పూజారులకు తమ ఆరాధ్య దైవం ఆదిశేషువు కనిపిస్తాడని,వారందించే పాలు తాగి ఆశీర్వదించి అదృశ్యమవుతాడని గిరిజనులు విశ్వసిస్తారు.ఆదిమ గిరిజనుల్లో మేస్రం వంశీయుల ఆరాధ్యదైవం నాగోబా గోండుల దేవుడు. నాగోబా దేవాలయం ఆదిలాబాద్ కు 40 కిలోమీటర్ల దూరంలో ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ దగ్గర కెస్లాపూర్ గ్రామంలో ఉంది.కెస్లాపూర్‌లో జరిగే ఈజాతరను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది. కెస్లాపూర్ జనాభా 400 కు మించదు. కాని పండగనాడు లక్షలాది మందితో అది జనారణ్యంగా మారుతుంది. నాగోబాను కొలిస్తే పంటలు బాగా పండుతాయని, శాంతి విరాజిల్లుతుందని, రోగాలు మటు మాయమవుతాయని గిరిజనుల నమ్మకం.

నాగోబా చరిత్రను గోండు గిరిజనులు రకరకాలుగా చెప్పుకుంటారు. పూర్వం మేస్రం కుటుంబానికి చెందిన నాగాయిమోతి రాణికి నాగేంద్రుడు కలలో కనిపించి సర్పం రూపంలో ఆమె గర్భాన జన్మిస్తానని చెప్పాడని, ఆ కల నిజమైందని గోండుల నమ్మకం. సర్పరూపంలోని నాగేంద్రునికి తల్లి అంటే రాణి తన తమ్ముడి కూతురు గౌరీతో వివాహం జరిపించింది. అత్త ఆజ్ఞ మేరకు గౌరీ భర్తను బుట్టలో పెట్టుకుని గోదావరి ప్రయాణం కాగా, ఒకచోట పాము ఉడుం రూపంలో కనిపించగా ఆ ఊరు ఉడుంపూరైంది. ఆ తర్వాత గౌరి ధర్మపురి వద్ద గోదావరిలో స్నానం చేయడానికి వెళ్లగా ఆమెను చూసి నాగేంద్రుడు మనిషి రూపంలోకి మారాడని, అయితే పేరు ప్రతిష్టలు కావాలో, సంప్రదాయం కావాలో తేల్చుకో అనగా గౌరి సంప్రదాయాలను లెక్కచేయక పోవడంతో తిరిగి పాముగా మారాడని కథ. ఆ తర్వాత ఉడుంపూర్ నుంచి గరిమెల వరకు అతని కోసం వెతికిన గౌరి గోదావరి లో సత్యవసి గుండంలో కలిసిపోయిందని, నాగేంద్రుడు ఆమె వెంట ఉంచిన ఎద్దు రాయిగా మారిందని భక్తుల విశ్వాసం. ఆ తర్వాత పెళ్లి అయిన ప్రతి జంటకు నాగేంద్రుడి సన్నిధిలో పరిచయం చేయాలని (భేటి కోరియాక్) చెప్పి నాగేంద్రుడు కెస్లాపూర్ గుట్టల్లోకి వెళ్లిపోయాడని చెప్తుంటారు. అదే కెస్లాపూర్ గ్రామంగా మారి పోయింది. నాగేంద్రుడు వెళ్లిన గుట్ట వద్ద నాగోబా దేవాలయాన్ని నిర్మించారు. మేస్రం వంశం కింద 22 తెగలు వస్తాయి. ఏడుగురు దేవతలను కొలిచే వారంతా మేస్రం వంశీయుల కిందికి వస్తారు. మడావి, మర్సకోల, పుర్క, మేస్రం, వెడ్మ, పంద్రా, పుర్వెత ఇంటి పేర్లు గలవారంతా మేస్రం వంశంలో వస్తారు. నాగోబా జాతర ప్రపంచంలోని అతిపెద్ద గిరిజన జాతరల్లో

కోడి పందేలు, జూదం, పేకాట, అస్లీల నృత్యాలు హోరెత్తించే పందెం రాయుళ్లకు, బెట్టింగ్ బంగారాజులకు, అల్ట్రా కల్చర్ కు భిన్నంగా తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటి చెప్పే విధంగా జాతరలు జరుగుతున్నాయి.

# హామీల 'చీర' చినిగిందా? ఓట్ల 'తీర' మారిపోయిందా?

ఫిరోజ్ ఖాన్,
9640466464

తెలంగాణ రాజకీయ రంగస్థలంపై మున్సిపల్ ఎన్నికల ముంగిట వినిపిస్తున్నది సంగీతం కాదు, మండే ప్రశ్నల మోగుడు. ఐదేళ్ల నిశ్శబ్దం తర్వాత ఒక్కసారిగా గల్లీల్లోకి దిగిన నేతలకు ఓటరు లోకం రెడ్ కార్పెట్ పరచలేదు. రఫ్ ట్రీట్మెంట్‌తో ఎదుర్కొంది. హామీలతో వేసిన చీరలు కాలం చెల్లాయని, ఓట్లు ఇక తాయిలాలతో దొరకవని ప్రజలు స్పష్టంగా సంకేతాలిస్తున్నారు. ఎన్నికల వేళ ఒక్కసారిగా గుర్తుకొచ్చిన ప్రజాప్రేమపై అనుమానం పెరుగుతోంది. అప్పుల భారం నడుమ ఆర్భాటాల రాజకీయానికి ఓటరు ఇచ్చే స్పందన మౌనంగా లేదు. అది ప్రశ్నల రూపంలో, అసహనంగా బయటపడుతోంది.

**తాయిలాల రాజకీయానికి ఎదురుదెబ్బ:** చీరలు, ప్యాకేజీలు, హడావిడిగా మొదలైన పంపిణీ కార్యక్రమాలు ఆశించిన 'పబ్లిసిటీ ఫలితం' ఇవ్వకపోగా, కొన్ని చోట్ల వివాదాలకు దారి తీస్తున్నాయి. ఇది యాదృచ్ఛికం కాదు క్షేత్ర స్థాయిలో పేరుకుపోయిన అసంతృప్తి బయటకు వస్తున్న సూచన. ఐదేళ్ల పాటు గల్లీ సమస్యలను గాలికొదిలేసి, ఎన్నికల ముంగిట ఒక్కసారిగా సేవాభావం గుర్తుకు తెచ్చుకోవడం ఓటరికి జీర్ణం కావడం లేదు. "ఇన్నాళ్లూ ఎక్కడున్నారు." అన్న ప్రశ్న ఇప్పుడు ప్రతి సభలో వినిపిస్తోంది. ప్రజలు ఇక వినేవాళ్లు కాదు నిలదీసేవాళ్లుగా మారారు.

**ప్రచారం కాదు.. ప్రతిఘటన:** మంత్రులు, ఎమ్మెల్యేలు శంకుస్థాపనల పేరుతో ప్రజల మధ్యకు వెళ్తున్నా, అక్కడ ఎదురవుతున్నది చప్పట్లు కాదు, ప్రశ్నల వర్షం. మధిర నుంచి మక్తల్ వరకు, సంగారెడ్డి నుంచి సూర్యాపేట వరకూ మహిళలు ముందుండి పాలకులను నిలదీస్తున్న దృశ్యాలు రాజకీయంగా కీలక మలుపుగా మారాయి. పెన్షన్లఆలస్యం, గ్యాస్ సబ్సిడీలు, నిత్యావసరాల ధరల భారం. ఈఅంశాలే ఇప్పుడు రాజకీయ అజెండాగా మారాయి. ఆదిలాబాద్ సంజయ్‌నగర్ 44వ వార్డులో చోటుచేసుకున్న చీరల పంపిణీకి సంబంధించిన వివాదం ఒక్క ఘటన కాదు, అది రాష్ట్రవ్యాప్తంగా కనిపిస్తున్న ఓటరు మూడ్‌కు ప్రతీక. సంక్షేమ పథకాలు అవసరమే, కానీ అవి ప్రచార ఆయుధాలుగా మారినప్పుడు ప్రజల సహనం ఎక్కడ తెగిపోతుందో ఈ సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి.

**దావోస్ ఆశలు.. గల్లీ వాస్తవాలు:** ఒకవైపు అంతర్జాతీయ వేదికలపై పెట్టుబడుల గణాంకాలు, మరోవైపు గల్లీల్లో పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు ఈ రెండు మధ్య వ్యత్యాసమే నేటి తెలంగాణ రాజకీయాల అసలు సారాంశం. గ్లోబల్ లెక్కలు సామాన్యుడి ఇంటి దాకా చేరుతున్నాయా అన్న ప్రశ్నకు క్షేత్రస్థాయిలో ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేదు. అప్పుల కుప్పపై నిలబడి హంగుల ప్రదర్శన సాగుతుండటంపై మేధావి వర్గాల్లోనూ, సోషల్ మీడియాలోనూ విమర్శలు పెరుగుతున్నాయి. స్థానిక సమస్యలను పక్కనపెట్టి ఈవెంట్లు, బ్యానర్లు, ప్రకటనలకే ప్రాధాన్యం ఇస్తున్న పాలన తీరుపై ప్రజల్లో అసహనం మరింత పెరుగుతోంది.

**ఓటరు మారాడు రాజకీయం మారుతుందా?** రాజకీయం అంటే ఐదేళ్లకోసారి జరిగే ఉత్సవం కాదని, అది నిరంతర జవాబుదారీతనమని ఓటరు తన ప్రవర్తనతో గుర్తు చేస్తున్నాడు. ఇళ్ల పథకాల ఆలస్యం, పెన్షన్ల వెయిటింగ్, జీవన వ్యయ భారంతో విసిగిపోయిన ప్రజలు ఇప్పుడు తాత్కాలిక హామీలకు తలొగ్గే పరిస్థితిలో లేరు. ప్రకటనల హోరుతో ప్రజా విశ్వాసం తిరిగి వస్తుందన్న అంచనా భ్రమగా మారుతోంది. ఈ మున్సిపల్ సమరంలో గెలుపు ఎవరిది అన్నది సభల శబ్దంతో కాదు బ్యాలెట్ బాక్సుల్లో చెరబోతున్న సామాన్యుడి నిశ్శబ్ద తీర్పే తేల్చనుంది. ఒక విషయం మాత్రం స్పష్టం తెలంగాణ ఓటరు ఇక తేలికగా మోసపోయే మూడ్‌లో లేదు.

# బిజినెస్

## పేడు బిఎస్ఇలో అప్‌టిక్ అంతర్జాతీయ సమావేశం

గ్రోవ్‌క్యాప్ ఫిన్‌టెక్ లో భాగమైన అప్‌టిక్, జనవరి 24, 2026 శనివారం ముంబైలోని బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బి ఎ స్ ఇ) లో ని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ హాల్‌లో పెట్టుబడులు ఉ ప్రపంచ వ్యవహారాలపై అంతర్జాతీయ సమావేశాన్ని నిర్వహించనుంది. ఈ సమావేశంలో ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడి సంస్థలు, కుటుంబ కార్యాలయాలు, సలహా సంస్థలు మరియు విధాన-ఆధారిత సంస్థల నుండి సీనియర్ వాటాదారులు పాల్గొనటంతో పాటుగా , వృద్ధి చెందుతున్న ప్రపంచ పెట్టుబడి అవకాశాలు, బాధ్యతాయుతమైన మరియు పారదర్శక రీతిలో పెట్టుబడిని అనుమతించడంలో నియంత్రణ కార్యాచరణ పాత్రపై చర్చించనుంది. ఈ సదస్సు గురించి అప్‌టిక్ సహ వ్యవస్థాపకుడు ఉ సీఈఓ వినోద్ వర్మ అయినంపూడి మాట్లాడుతూ, "ప్రపంచ మార్కెట్లు పరస్పరం అనుసంధానించబడినందున, పెట్టుబడిదారులు సంక్లిష్టమైన నియంత్రణ, ఆర్థిక మరియు భౌగోళిక రాజకీయ అంశాలను అన్వేషించాల్సిన అవసరం ఎక్కువగా ఉంది. ఈ సమావేశం ఈ ఇతివృత్తాల చుట్టూ సమాచార సంభాషణను పెంపొందించడానికి ఉద్దేశించబడింది, అదే సమయంలో పెట్టుబడి నిర్ణయం తీసుకోవడంలో పారదర్శకత, పాలన మరియు దీర్ఘకాలిక క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను బలోపేతం చేస్తుంది"అని అన్నారు.

## కొత్త సిగ్నేచర్ రంగులో ఎంజి సెలెక్ట్ సైబర్‌స్టర్ ఆవిష్కరణ

జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా తన లగ్జరీ బ్రాండ్ ఛానల్ ఎంజీ సెలెక్ట్ ద్వారా, ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఎంజీ అయిన సైబర్‌స్టర్ కోసం కొత్త సిగ్నేచర్ ఎక్స్‌టీరియర్ ఫినిష్ 'ఐరిస్ సియాన్'ను ఆవిష్కరించింది. ఈ ఐరిస్ సియాన్, నీలం--ఆకుపచ్చ శైలిలో ప్రత్యేకమైన వ్యక్తీకరణను అందిస్తూ, దాని ఏరోడైనమిక్ ఆకృతిని మరియు పనితీరు కేంద్రిత స్వభావాన్ని మరింత హైలైట్ చేస్తుంది.జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ఎంజి సెలెక్ట్ విభాగాధిపతి మిలింద్ షా మాట్లాడుతూ, "ఎంజి సైబర్‌స్టర్‌లోని ఐరిస్ సియాన్ కేవలం ఒక రంగు ఎంపిక మాత్రమే కాదు. ఇది ఆత్మవిశ్వాసం మరియు సృజనాత్మకతను ప్రతిబింబిస్తూ, వాహనం యొక్క ప్రోగ్రెసివ్ స్వభావాన్ని ప్రతిఫలింపజేస్తున్నే, దాని పనితీరు కేంద్రిత డి.ఎన్.ఏ.కు నిబద్ధంగా ఉంటుంది. ఎంజి సెలెక్ట్ లో, మేము తీసుకునే ప్రతి నిర్ణయానికి రూపకల్పనే మార్గదర్శకం. ప్రతి కొత్త జోడింపును మరింత వ్యక్తిగతమైన మరియు అధిక స్థాయి లగ్జరీ అనుభూతిని అందించేలా జాగ్రత్తగా అభివృద్ధి చేస్తాము. దీని ద్వారా, కస్టమర్లు తమ సైబర్‌స్టర్‌తో మరింత లోతైన వ్యక్తిగత అనుబంధాన్ని నిర్మించుకునే అవకాశం లభిస్తుంది" అన్నారు.

## జిహెచ్ఆర్ ఇన్ఫ్రా బడ్జెట్ అంచనా



ప్రీమియం మరియు జీవనశైలి కేంద్రీకృత అభివృద్ధి కోసం, రియల్ ఎస్టేట్ ఎ మౌలిక సదుపాయాలు నిజమైన విలువ గుణకం. మా దృక్కోణంలో, బడ్జెట్ 2026 అనేది అధిక నాణ్యత గల రవాణా లింకులు, సామాజిక మౌలిక సదుపాయాలు మరియు జీవన అనుభవాన్ని పెంచే గ్రీన్ ప్రమాణాలలో పెట్టుబడులను బలోపేతం చేయడానికి ఒక అవకాశం అని జిహెచ్ ఆర్ ఇన్ఫ్రా సిఈఓ కరేష్ రెడ్డి చెప్పారు. ఈ బడ్జెట్ తదుపరి తరం పట్టణీకరణకు టోన్‌ను సెట్ చేయగలదు, ఇక్కడ మౌలిక సదుపాయాలు మరియు రియల్ ఎస్టేట్ కలిసి పనిచేస్తాయి. మెట్రో పొడిగింపులకు వలిలిటీ గ్యాప్ ఫండింగ్ మరియు ఇంధన సామర్థ్య భవనాలకు పన్ను ప్రయోజనాలు వంటి చర్యలు ప్రీమియం సరఫరా, పెరుగుతున్న ఆకాంక్షలు మరియు ఆర్థిక గుణకాల యొక్క సద్గుణ చక్రాన్ని సృష్టిస్తాయి. ఈ దార్శనికతకు తోడ్పడగలరని జిహెచ్ ఆర్ ఇన్ఫ్రా ఎదురుచూస్తోందన్నారు.

## ఆర్థిక మంత్రిని కలిసిన ఎఫ్‌సివి పొగాకు రైతుల ప్రతినిధి బృందం



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ఎఫ్‌సివి పొగాకు రైతుల ప్రతినిధి బృందం, రాజ్యసభ ఎంపీ శ్రీమతి సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి మరియు పొగాకు బోర్డు ఛైర్మన్ శ్రీ యశ్వంత్ కుమార్ చిదిపోతుల్ కలిసి, ఈ మధ్యాహ్నం గౌరవ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్‌ను కలిసింది. ఇటీవల పెంచిన పన్ను మరియు దాని వల్ల నియంత్రిత ఎఫ్‌సివి పొగాకు వ్యవస్థపై, రైతుల జీవనోపాధిపై పడబోయే తీవ్ర ప్రతికూల ప్రభావాలపై వారు తమ తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు.

ఎంపీ శ్రీమతి పురందేశ్వరి చర్చను ప్రారంభించి, పన్నుల పెంపు వల్ల ఎఫ్‌సివి పొగాకు సాగుపై ఆధారపడిన లక్షలాది రైతు కుటుంబాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని, నియంత్రిత మార్కెటింగ్ వ్యవస్థకు అంతరాయం కలుగుతుందని వివరించారు. చట్టబద్ధమైన వ్యాపార రంగం వల్ల ప్రభుత్వానికి రావడి నష్టం వాటిల్లుతుందని, అలాగే అక్రమ వ్యాపారం విస్తరించే తీవ్ర ప్రమాదం ఉందని, ఇది జాతీయ ఆదాయాన్ని, అమలు ప్రయత్నాలను బలహీనపరుస్తుందని ఆమె నొక్కి చెప్పారు. రైతుల ఆదాయాలను నిలబెట్టడానికి, వేలం స్థిరత్వానికి మరియు మొత్తం డిమాండ్‌కు కీలకమైన తక్కువ-నాణ్యత పొగాకు స్థిరమైన లభ్యత మరియు వినియోగాన్ని నిర్ధారించడం ద్వారా దేశీయ పరిశ్రమను రక్షించుకోవాల్సిన అవసరాన్ని కూడా ఆమె నొక్కి చెప్పారు.

## కమలనయన్ బజాజ్ జీవన వారసత్వ స్మరణ




వర్ధా ప్రాంతంలో కమలనయన్ బజాజ్ జన్మదిన ఈ సందర్భంగా, దశాబ్దాల్లో వర్ధాన్ని పునస్మరించుకొని బజాజ్ కుటుంబం రూపొందించిన ప్రత్యేక దృశ్య కథనం ఆయన అసాధారణ జీవన ప్రయాణాన్ని హృద్యంగా ఆవిష్కరిస్తుంది. చిన్న వయసులోనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, స్వదేశీ భావనను ఆచరణలో పెట్టిన కమలనయన్ బజాజ్ పరిశ్రమను వ్యక్తిగత సంపాదనకే పరిమితం కాకుండా దేశ సేవకు ఒక సాధనంగా భావించారు. ఆయనకు తండ్రి జమ్నాలాల్ బజాజ్ నుంచి వచ్చిన త్యాగబుద్ధి, మహాత్మా గాంధీ నుంచి పొందిన నైతిక మార్గదర్శనం, వినోబా భావే ప్రభావంతో అలవడిన సాదాసీదా జీవన విధానం ఆయన ఆలోచనలకు బలమైన పునాది అయ్యాయి. దేశానికి ఆర్థిక స్వావలంబన అవసరమైన కాలంలో దిగుమతులపై ఆధారాన్ని తగ్గించే పరిశ్రమలను స్థాపించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ జాతీయ అభివృద్ధికి దోహదపడ్డారు. ప్రజాసేవలో భాగంగా వర్ధా ప్రాంతానికి ప్రతినిధిగా దీర్ఘకాలం ప్రజాజీవితంలో కొనసాగుతూ విద్య, వైద్య సేవలు, గ్రామీణ సంక్షేమం, విపత్తు సహాయం వంటి రంగాల్లో నిశ్శబ్దంగా కానీ ప్రభావవంతంగా పనిచేశారు. బజాజ్‌కు దేశ సేవకు ఒక ఆలోచన కేంద్రమై అనేక జాతీయ నాయకులను ఆహ్వానిస్తూ సంభాషణలు, ఆలోచనలకు వేదికగా నిలిచింది.ఈ దృశ్య కథనం పాత చిత్రాలను పునరుజ్జీవింపజేస్తూ యువతకు చరిత్రను సజీవంగా చేరువ చేస్తుంది.

## మళ్లీ నష్టాల బాట పట్టిన సూచీలు..

### ఒత్తిడిలో అదానీ గ్రూప్ షేర్లు.. -2,549 కోట్ల రూపాయల విలువైన షేర్లను అమ్మేసిన విదేశీ మదుపర్లు




వరుస నష్టాల నుంచి గురువారం కాస్త కోలుకున్న సూచీలు శుక్రవారం మళ్లీ నష్టాల బాట పట్టాయి. విదేశీ మదుపర్లు గురువారం 2,549 కోట్ల రూపాయల విలువైన షేర్లను అమ్మేయడం నెగిటివ్‌గా మారింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయికి పడిపోవడం, క్రూడాయిల్ ధరలు పెరగడం, అదానీ గ్రూప్ హెవీ వెయిట్ షేర్లలో అమ్మకాలు, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు సూచీలను వెనక్కి లాగాయి. దీంతో సెనెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి

గత సెషన్ ముగింపు (81,537)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఉదయం లాభాల్లోనే కొనసాగాయి. ఒక దశలో దాదాపు 200 పాయింట్లు లాభపడి 82,516 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే మధ్యాహ్నం తర్వాత సూచీలు భారీగా పతనమయ్యాయి. చివరకు సెన్సెక్స్ 769 పాయింట్ల నష్టంతో 81,537 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 241 పాయింట్ల నష్టంతో 25,048 వద్ద స్థిరపడింది .

సుమారు 265 బిలియన్ డాలర్ల లంచం, మోసానికి సంబంధించిన ఆరోపణల కేసులో గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీలకు అమెరికా రెగ్యులేటరీ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ చట్టబద్ధమైన సమన్లు పంపడానికి యూఎస్ కోర్టు అనుమతి కోరడంతో అదానీ గ్రూప్ సంస్థల షేర్లు భారీగా పతనమయ్యాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ (14.5 శాతం), అదానీ ఎనర్జీ (12.12 శాతం), అదానీ ఎంటర్‌ప్రైజెస్ (10.65 శాతం), అదానీ పోర్ట్స్ (7.48 శాతం) మొదలైన షేర్లు నష్టపోయాయి. సెన్సెక్స్‌లో బంధన్ బ్యాంక్, హిందుస్థాన్ జింక్, వోల్టాస్, నాల్కో, రెడ్డీస్ ల్యాబ్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి బ్యాంక్ నిఫ్టీ 727 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1,045 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 91.94గా ఉంది.

## టాటా ఎక్స్‌ప్రెస్ పెట్రోల్, సిఎన్‌జి వాహనాల విస్తరణ




రెండు వేల ఇరవై ఆరు జనవరి ఇరవై మూడవ తేదీన టాటా మోటార్స్ ప్రయాణికుల వాహన విభాగం తమ ఎక్స్‌ప్రెస్ శ్రేణిలో పెట్రోల్ మరియు ద్వంద్వ సిలిండర్ సిఎన్‌జి వాహనాలను ప్రవేశపెట్టింది. ఈ కొత్త వాహనాల ప్రాముఖ్యంగా వాణిజ్య వాహన వినియోగదారులను లక్ష్యంగా పెట్టుకుని రూపకల్పన చేయబడ్డాయి. ప్రారంభ ధరలు పెట్రోల్ వాహనానికి ఐదు లక్షల అయిదు వందల కంటే ఎక్కువ రూపాయలుగా, సిఎన్‌జి వాహనానికి ఆరు లక్షల కంటే ఎక్కువ రూపాయలుగా నిర్ణయించబడ్డాయి.

పెట్రోల్ మరియు సిఎన్‌జి వాహనాలు 1.2 లీటర్ రేవోట్రాన్ ఇంజిన్ ద్వారా శక్తి పొందాయి మరియు మాన్యువల్ ట్రాన్స్మిషన్‌తో లభిస్తాయి. సిఎన్‌జి వాహనంలో తొలిసారిగా 70 లీటర్ల ద్వంద్వ సిలిండర్ ఇంధన ట్యాంక్ ఏర్పాటు చేయబడింది. ఇది ఎక్కువ దూరం ప్రయాణించడానికి అనుకూలంగా ఉంటుంది. ఈ ప్రత్యేక వ్యవస్థ వాహనంలో నిల్వ స్థలాన్ని తగ్గించకుండా, వ్యాపారిక వాహనాల సామాను సులభంగా ఉంచేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది. పెట్రోల్ వాహనం విభాగంలో అత్యంత పెద్ద సామాను నిల్వ స్థలాన్ని 419 లీటర్లుగా అందించడం వాణిజ్య వినియోగదారుల అవసరాలను తీర్చే కీలక అంశంగా నిలుస్తుంది. వాహనాల నిర్వహణ ఖర్చు కిలోమీటర్‌కు ₹0.47 మాత్రమే, దీర్ఘకాల హామీ మరియు ప్రత్యేక ఆర్థిక పథకాలతో కలిపి ఇది వాణిజ్య వాహనాల విభాగంలో అత్యుత్తమ కొనుగోలుగా నిలుస్తుంది.

టాటా మోటార్స్ వాణిజ్య వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక, ఫ్లీట్ కేంద్రాలను ఏర్పాటుచేసింది. వీటి ద్వారా వేగవంతమైన సేవ, అధిక వాహన లభ్యత మరియు సుస్థిర మద్దతు లభిస్తుంది. ఎక్స్‌ప్రెస్ శ్రేణి (పెట్రోల్, సిఎన్‌జి మరియు ఎలక్ట్రిక్) విస్తరణతో విమానాశ్రయ రవాణా, అద్దె కార్లు, ఉద్యోగ రవాణా, పర్యాటక టాక్సీలు వంటి విభాగాల్లో విస్తృత వృద్ధి అవకాశాలు సృష్టిస్తుంది.

## 'ఎలైవ్' ప్రారంభం.. 2025 అక్టోబర్ నుంచే

హైదరాబాద్ : ప్రత్యేక టెక్నాలజీ ఆధారంగా క్యూరేట్ చేసిన, ప్రత్యేకమైన, విభిన్న అనుభవాలను అందించే భారత తొలి లైవ్-స్టెక్ ప్లాట్‌ఫామ్ 'ఎలైవ్' హైదరాబాద్ లో తన కార్యకలాపాల ను ప్రారంభించినట్లు ప్రకటించింది. 2025 అక్టోబర్‌లలో నే నగరంలో ఈ ప్లాట్‌ఫామ్ లైవ్ అయ్యింది. రూపర్లు, క్రియేటర్ల నుంచి పెరిగిన డిమాండ్, అనుభవాల ఆధారం గా నగరాన్ని మరింత కొత్తగా తెలుసుకోవాలనుకునే యువత ద్యోగుల సంఖ్య హైదరాబాద్‌లో పెరగడం ఈ విస్తరణ కు ప్రధాన కారణం గా నిలిచింది. 'ఎలైవ్' 16 కొత్త, ప్రత్యేక అనుభవాలను అందుబాటులో కి తెచ్చింది. ఇప్పటి వరకు వీటిలో 2,000 మందికి పైగా పాల్గొన్నారు. అప్పటి తర్వాత నగరం లో 116% వృద్ధిని 'ఎలైవ్' నమోదు చేసింది. రాత్రోయ్ 6--12 నెలల్లో తననుకిని గణనీయంగా పెంచాలని 'ఎలైవ్' లక్ష్యంగా పెట్టుకుంది. వచ్చే ఆరునెలల్లో 50కి పైగా కొత్త అనుభవాలను ప్రారంభించనుంది. ఎలైవ్ వ్యవస్థాపకులు వివేక్ కుమార్ మాట్లాడుతూ, "మాకు ఇప్పటి వరకు హైదరాబాద్ ప్రోత్సాహకర ఆవిష్కరణలలో ఒకటిగా నిలిచింది. నగరంలోయువ, జిజ్ఞాసగల ఆడియన్స్ ఉన్నారు. నగరాన్నితెలుసుకోవాలనుకునే ప్రజలకు బలంగా ఉండేవే మనమ్మ కాన్ని మరింత బలపరిచింది" అని తెలిపారు.

## జాతీయ డ్రైవర్ దినోత్సవాన్ని జరిపిన సైకిల్ ప్యూర్ అగర్బత్తి




భారతదేశంలోని అతిపెద్ద అగర్బత్తి తయారీదారులలో ఒకటైన సైకిల్ ప్యూర్ అగర్బత్తి, భారతదేశం అంతటా డ్రైవర్లను సత్కరించింది. ఈ చొరవను ఓలా కన్స్యూమర్, విజర్ ఎల్ కర్నాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్-బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్, మహారాష్ట్ర రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మరియు ఢిల్లీ రవాణా సంస్థ సహకారంతో జాతీయ డ్రైవర్ దినోత్సవం కోసం అమలు చేశారు.

డ్రైవర్ దినోత్సవం సందర్భంగా, సైకిల్ ప్యూర్ అగర్బత్తి ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, కోల్ కతా, పూణే, అహ్మదాబాద్, లక్నో మరియు జైపూర్‌లోని పది నగరాల్లో సుమారు 10 లక్షల వైట్ పవర్ ఫ్లవర్ ఎయిర్ ఫ్రెషనర్ సాచెట్లను పంపిణీ చేసింది. వైట్ పవర్ బ్యాగ్ ఎయిర్ ఫ్రెషనర్ పైనాపిల్ పంచ్, పింక్ బ్లోసమ్ మరియు అబిల్ నిస్మెరాస్‌తో తయారు చేయబడింది; వాహనాన్ని తాజాగా, ప్రశాంతంగా మరియు డ్రైవర్ మరియు ప్రయాణికుల మనస్సులను శాంతపరిచే సువాసనలు, దేశవ్యాప్తంగా ఎల్లప్పుడు లభ్యమవుతాయి ఉంది. ప్రజలను, నగరాలను మరియు కమ్యూనిటీలను అనుసంధానించే భారతదేశ డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలియజేయడానికి ప్రత్యేకంగా ఎంపిక చేయబడ్డాయి. ఈ చొరవ గురించి సైకిల్ ప్యూర్ అగర్బత్తి మేనేజింగ్ డైరెక్టర్ అర్జున్ రంగ మాట్లాడుతూ, "డ్రైవర్లు భారతదేశాన్ని ప్రతిరోజూ కదిలించే అదృశ్య శక్తి. సైకిల్ ప్యూర్ అగర్బత్తిలో, సువాసన ఎల్లప్పుడూ ప్రశాంతత మరియు భావోద్వేగ శ్రేయస్సు యొక్క క్షణాలను సృష్టించడం గురించి. మేము కృతజ్ఞతా భావాన్ని చిన్నగా కానీ అర్థవంతమైన సంజ్ఞను అందించాలనుకుంటున్నాము, రోడ్డుపై వారి సుదీర్ఘ గంటలలో డ్రైవర్ల సౌకర్యం, తాజాదనం మరియు విశ్రాంతిని అనుభవించడంలో సహాయపడటమే." అని అన్నారు.

## హైదరాబాద్‌లో సుజుకి మత్సురి మోటార్‌సైక్లింగ్ ఫెస్ట్




రెండు వేల ఇరవై ఆరు జనవరి ఇరవై మూడవ తేదీన సుజుకి మోటార్‌సైకిల్ ఇండియా సుజుకి మత్సురి ఫ్లాగ్‌షిప్ మోటార్‌సైక్లింగ్ ఉత్సవాన్ని హైదరాబాద్‌లో నిర్వహిస్తోంది. ఈ ఒక రోజంతా జరిగే ఉత్సవం 25 జనవరి 2026న షమీర్‌పేట్‌లోని చికెన్ సర్క్యూట్‌లో జరుగుతుంది. ఈ ఉత్సవం రెండు చక్రాల వాహనదారులు, అభిమానులను కలిపి సముదాయం వర్గంలో నిర్వహించబడుతుంది.

ఉత్సవంలో సుజుకి స్కూటర్లు, మోటార్‌సైకిళ్లు, బిగ్ బైక్స్ మరియు మొదటి ఎలక్ట్రిక్ రెండు చక్రాల వాహనం సుజుకి ఈ-ఆక్సెస్ ప్రదర్శించబడతాయి. సందర్శకులు సుజుకి వాహనాలను నేరుగా నడిపిస్తూ, స్పోర్ట్ ప్రదర్శనను, అడ్వెంచర్ టూర్ లక్షణాలను అనుభవించవచ్చు. స్టంట్ షోలు, ఆటోమోటివ్ ఇన్ ఫ్యూయెన్సర్లతో పరస్పర చర్చలు, టాటూ, కేరికేచర్, కొఫ్ఫీ వంటి సృజనాత్మక ప్రదర్శనలు ఉత్సవానికి ఆకర్షణ కల్పిస్తాయి.

ఈ సందర్భంగా సుజుకి మోటార్‌సైకిల్ ఇండియా 1 కోటి వాహన ఉత్పత్తి ఘట్టాన్ని జరుపుకుంటుంది మరియు 1 కోట్ల ఆక్సెస్ యూనిట్ విజేతను గౌరవిస్తుంది. సందర్శకులు సోషల్ మీడియా పోస్ట్ ఉ విజేతల పోటీలలో పాల్గొనవచ్చు, లక్కీ డ్రా లో బహుమ అవ్వవచ్చు, సుజుకి సరంజామాలు కొనుగోలు చేసుకోవచ్చు మరియు ఉచిత సర్వీస్ చెక్-అప్ పొందవచ్చు.

ఉత్సవం జీవంతంగా ఉండేందుకు థార్యిక్, త్రియారి బ్యాండ్ మరియు డీజే కిస్ ఏసీ ప్రదర్శనలు ఉంటాయి. సుజుకి మత్సురి హైదరాబాద్ టికెట్లు సుజుకి డీలర్‌షిప్‌లలో లభ్యమవుతాయి.

ఈ ఉత్సవం రెండు చక్రాల అభిమానులు మరియు కుటుంబాల కోసం వినోదాయించేలని అనుభవాన్ని అందిస్తుంది.

## ఆప్టిమిస్ట్ భారతానికి భవిష్యత్తు-సిద్ధ ఏసీ పరిష్కారాలు



హైదరాబాద్‌లో స్థాపితమైన ఆప్టిమిస్ట్, భవిష్యత్తు-సిద్ధ ఎయిర్ కండిషనింగ్ పరిష్కారాలను రూపొందించే స్టార్టప్,యాక్సెల్ మరియు అర్థం వెంచర్స్ నాయకత్వంలోని సీడ్ రౌండ్‌లో 12 మిలియన్ డాలర్ల సొమ్ము సమీకరించింది. ఈ నిధులు విద్యా, పరిశోధన, మరియు మార్కెట్ లో ప్రవేశానికి వినియోగించబడతాయి.

ఆప్టిమిస్ట్ 2024లో అనిష్ గోయెల్ మరియు ప్రణవ్ చోప్రా స్థాపించారు, భారతదేశపు వాస్తవ వాతావరణ పరిస్థితులకు సరిపోయే, తక్కువ విద్యుత్ ఖర్చుతో పనిచేసే ఏసీలు రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఆప్టిమిస్ట్ తన ఇన్-హౌస్ ఆర్‌అండి ల్యాబ్, నాలెడ్జ్ ద్వారా గృహ వాతావరణ పరిస్థితుల్లో అనేక పరీక్షా చక్రాల ద్వారా ఉత్పత్తులను అభివృద్ధి చేసింది. ఈ విధానం ఉత్పత్తి అభివృద్ధి కాలాన్ని తగ్గించడమే కాక, భారతీయ గృహాల విద్యుత్ పరిస్థితులకు సరిపోయే విశ్వసనీయ, తక్కువ ఖర్చు గల ఏసీ పరిష్కారాలను అందిస్తుంది. ఉ

ఇది "మేక్ ఇన్ ఇండియా" లక్ష్యానికి కూడా సహకరిస్తుంది, దేశీయ తయారీ మరియు సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేస్తూ.

యాక్సెల్ మరియు అర్థం వెంచర్స్ భాగస్వామ్యంతో ఆప్టిమిస్ట్, అధిక్యం స్థాయిలో నివాస మరియు చిన్న వాణిజ్య కస్టమర్ల కోసం రిటైల్ వినియోగదారుల చానల్ మరియు ఆప్టిమిస్ట్ బ్రాండ్ స్టోర్ల ద్వారా ఉత్పత్తులను విక్రయించనుంది. ఫిబ్రవరి 2026 నుండి ఢిల్లీ ఎన్‌సిఆర్, రాజస్థాన్, తెలంగాణ మరియు బెంగళూరులో ప్రారంభం, తరువాత ఇతర నగరాలకు విస్తరించనుంది.

స్థిరమైన సమర్థవంతమైన, తక్కువ ఖర్చు మరియు శక్తి-సరిపడే ఏసీ పరిష్కారాలను అందించడం ద్వారా వేడి సమస్యలను ఎదుర్కొనే లక్ష్యంతో ఉంది. ఆప్టిమిస్ట్ ద్వారా, ఇంకా చాలా మంది భారతీయులకు, ఎవరికి ఇప్పటివరకు ప్రాప్యం లేని, శక్తి-సమర్థవంతమైన శీతలీకరణ పరిష్కారాలు అందించే అవకాశాన్ని సృష్టించడం జరుగుతుంది.

## బెంగళూరులో మెర్సిడెస్ మేబాచ్ లగ్జరీ కేంద్రం




బెంగళూరు నగరంలో మెర్సిడెస్ బెంజ్ కంపెనీ తన అధిక ప్రాధాన్యం కలిగిన మేబాచ్ బ్రాండ్ ద్వారా ఈ కొత్త సేల్స్ మరియు సర్వీస్ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కేంద్రం అత్యాధునిక సౌకర్యాలతో, వినియోగదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది. బెంగళూరు, యువత నాయకులను ఆకర్షిస్తున్న నూతన లగ్జరీ కార్ల వినియోగ ప్రముఖంగా మారింది. ఈ కేంద్రంలో కర్ణాటక రాష్ట్రంలో తొలి 'మెర్సిడెస్‌మేబాచ్ లౌంజ్'ను ఏర్పాటు చేశారు. మేబాచ్ రీటెయిల్ కిట్ ద్వారా కస్టమర్లకు ప్రత్యేకంగా తయారు చేయబడిన అనుకూలీకరణ ఎంపికలు అందించబడుతున్నాయి. ఈ లౌంజ్ ప్రైవేట్ మరియు సెమీ-ప్రైవేట్ కన్సల్టేషన్ ప్రాంతాలు, ప్రత్యేక హ్యాండోవర్ ఏర్పాట్లు ఉన్నాయి. కస్టమర్లకు అత్యుత్తమ అనుభవాన్ని అందించడమే ప్రధాన లక్ష్యం.

సేల్స్ కేంద్రం 10,400 చ.అ. విస్తీర్ణంలో, నాలుగు అంతస్తులుగా, ఆరు కార్ల ప్రదర్శన స్థలాలు మరియు ఒక డెలివరీ బేతో రూపొందించబడింది. సర్వీస్ కేంద్రం 16,600 చ.అ. విస్తీర్ణంలో, 19 పనిమనుగడ బేస్‌లతో, EV ఛార్జింగ్ సౌకర్యంతో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం కస్టమర్లకు పూర్తి సేవా అనుభవాన్ని, వేగవంతమైన పరిష్కారాలను అందిస్తుంది.

వీవా స్టార్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకారం, ఈ సౌకర్యం బెంగళూరులో లగ్జరీ మార్కెట్‌ను మరింత విస్తరించడానికి, వినియోగదారులకు ప్రత్యేకమైన అనుభవాన్ని అందించడానికి సహాయపడుతుంది. ఈ కంపెనీ భవిష్యత్తులో నవీన మార్కెట్లలో విస్తరణ అవకాశాలను పరిశీలిస్తుంది. ఈ కేంద్రం అత్యాధునిక సాంకేతికత, కస్టమర్ ప్రాధాన్యతతో, మెర్సిడెస్ లగ్జరీ బ్రాండ్ గుర్తింపును మరింత బలపరిచే విధంగా రూపొంది ఉంది.ఈ లగ్జరీ కేంద్రం సాంకేతిక, వినియోగదారుల అనుకూలతను మిళితం చేస్తూ, అత్యాధునిక హాస్పిటాలిటీ సౌకర్యాలను అందిస్తుంది. కస్టమర్లు ప్రైవేట్ హ్యాండోవర్, ప్రత్యేక డ్రైవర్ లౌంజ్, షెఫ్ వాలె వంటి ప్రత్యేక అంశాల ద్వారా అత్యంత విలువైన అనుభవాన్ని పొందగలరు. కేంద్రం లోనికి వచ్చిన ప్రతి కస్టమర్ వ్యక్తిగత సేవ, ఆధునాతన పరిష్కారాలు, వేగవంతమైన సర్వీస్ అందించడం లక్ష్యంగా పెట్టబడింది.

## యువ భారతీయుల నూతన సంవత్సర సంకల్ప ఆరంభం




నూతన సంవత్సర ఆరంభంలో హైదరాబాద్ యువ భారతీయులు నిర్వహించిన మార్గదర్శక సమావేశం భవిష్యత్ దిశను స్పష్టంగా నిర్ధారించిన ఒక ప్రేరణాత్మక సందర్భంగా నిలిచింది. దేశ నిర్మాణ లక్ష్యంతో యువ పారిశ్రామికవేత్తలు, వృత్తి నిపుణులు, నాయకులను ఏకం చేసే యువ భారతీయుల వేదిక ద్వారా సామాజిక అభివృద్ధి, యువ నాయకత్వం, ఆవిష్కరణలు, విధాన పరమైన చర్చలు ముందుకు తీసుకెళ్లే సంకల్పం ఈ సమావేశంలో ప్రతిఫలించింది. నూతన నాయకత్వం ఆధ్వర్యంలో సంవత్సర కాల ప్రణాళికను వివరిస్తూ అందరికీ అందుబాటు పరిష్కారాలు, పర్యావరణ పరిరక్షణ, హరిత కార్యక్రమాలు, ఉపాధి అవకాశాల ప్రోత్సాహం, ఆరోగ్య అవగాహన, విద్యా సంస్థల్లో యువత భాగస్వామ్యం, బాలల భద్రత వంటి అంశాలపై దృష్టి సారించారు. సభ్యుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, గ్రామీణ అభివృద్ధి, రహదారి భద్రత, క్రీడలు, యువ నాయకత్వ వికాసం, సమాజానికి ఉపయోగపడే విధాన సూచనలు వంటి కార్యక్రమాలు సమిష్టిగా సమాజంపై గణనీయమైన ప్రభావం చూపేలా రూపొందించబడ్డాయి. పెద్ద సంఖ్యలో సభ్యులు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా సంస్థలో ఉన్న ఐక్యత, అంకితభావం స్పష్టంగా కనిపించింది.

## భారతదేశంలో ప్రీమియం వాహన తయారీ ఆరంభం




భారతదేశంలో ప్రీమియం వాహనాలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో వోక్స్‌వాగన్ సంస్థ మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్ కర్మాగారంలో తమ అత్యుత్తమ క్రీడా వినియోగ వాహనాన్ని దేశీయంగా అసెంబ్లీ చేయడం ప్రారంభించింది. ఇది భారత వాహన రంగంలో సంస్థకు మరో కీలక ఘట్టంగా నిలుస్తూ, నాణ్యమైన జర్మన్ సాంకేతికతను స్థానిక తయారీ ద్వారా వినియోగదారులకు అందించాలనే దీర్ఘకాల దృష్టిని ప్రతిబింబిస్తోంది. ఏడు మందికి విశాలంగా సౌకర్యం కలిగించే ఈ వాహనం రోజువారీ వినియోగానికి అనుకూలతతో పాటు క్రీడాత్మక రూపకల్పనను కలిగి ఉండటం ద్వారా ప్రీమియం విభాగంలో ప్రత్యేక గుర్తింపును సంతరించుకుంటుంది. తక్కువ కాలంలోనే ప్రపంచ పరిచయం నుంచి దేశీయ తయారీ దశకు చేరుకోవడం భారత మార్కెట్‌పై సంస్థకు ఉన్న నమ్మకాన్ని, భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉన్న సామర్థ్యాన్ని చాటుతోంది. ఈ ఉత్పత్తి ప్రారంభంతో భారత వాహన పరిశ్రమలో స్థానిక తయారీ బలపడటమే కాకుండా, ఉన్నత స్థాయి వాహనాలను కోరుకునే వినియోగదారులకు కొత్త ఎంపిక లభించనుంది.

## కొల్హాపూర్ గ్రంథాలయ అభివృద్ధికి డియాజియో భారత్ సహకారం



రెండు వేల ఇరవై ఆరు జనవరి నెలలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ సమీపంలోని కొల్హాపూర్ ప్రాంతంలో ఉన్న ఆదర్శ ప్రజా గ్రంథాలయ మౌలిక సదుపాయాలను డియాజియో భారత్ సంస్థ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేసింది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వ పర్యాటక, సంస్కృతి, పురావస్తు, నిషేధం మరియు ఎక్సైజ్ శాఖల గౌరవ మంత్రి జూపల్లి కృష్ణారావు గారు ప్రారంభించారు. మెరుగైన పఠన స్థలాలు, కూర్చోవడానికి సౌకర్యాలు, వెలుతురు, విస్తృత గ్రంథ సంపద, ఆధునిక సాంకేతిక వనరులు మరియు చిన్నారుల కోసం ప్రత్యేక అవసరాలున్న వారికి అనుకూల సదుపాయాలు ఈ అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ గ్రంథాలయం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఐదు వందల మంది యువతకు విద్యావకాశాలను మెరుగుపరచనుంది. ఈ ప్రాజెక్టును డియాజియో భారత్ సంస్థ తమ భాగస్వామి టార్క్ ఫౌండేషన్ సహకారంతో అమలు చేసింది.

## యువ నాయకుల కార్యక్రమానికి విశేష ఇంటర్న్‌షిప్ అవకాశాలు

రెండు వేల ఇరవై ఆరు జనవరిలో భారతీయ వ్యాపార పాఠశాల యువ నాయకుల కోసం ప్రారంభించిన నిర్వహణలో పీజీ కార్యక్రమం తొలి బృందానికి గ్రీష్మకాల శిక్షణ నియామకాలు విజయవంతంగా పూర్తయ్యాయి. రెండు వేల ఇరవై ఐదు నుండి రెండు వేల ఇరవై ఏడు బ్యాచ్‌కు చెందిన విద్యార్థులందరికీ వందకు వంద శాతం అవకాశాలు లభించగా, వివిధ రంగాలకు చెందిన ముప్పై ఏనిమిది సంస్థల నుంచి నూరి ఇరవై ఐదుకు పైగా ఆఫర్లు వచ్చాయి. సగటు శిక్షణ వేతనం మూడు లక్షల ఇరవై వేల రూపాయలుగా ఉండగా, అత్యధికంగా ఏడు లక్షల ముప్పై వేల రూపాయలు నమోదయ్యాయి. సలహా సేవలు, ఆర్థిక వ్యవహారాలు, వినియోగ వస్తువులు, సాంకేతికత, ఉత్పత్తి నిర్వహణ, సమూహ సంస్థలు వంటి రంగాల్లో విస్తృత భాగస్వామ్యం కనిపించింది. ప్రాయోగిక విద్య, వాస్తవ వ్యాపార సమస్యలపై పని చేసే విధానం, నవోత్తేజం మరియు రూపకల్పన ఆధారిత ఆలోచనల ఈ ఫలితాలకు ప్రధాన కారణమని పాఠశాల అధ్యాపకులు తెలిపారు.

## మహిళా కళాకారుల సాధికారతకు ఫ్లిప్‌కార్ట్ ప్రత్యేక విక్రయం

రెండు వేల ఇరవై ఆరు సంవత్సరంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్లిప్‌కార్ట్ సంస్థ భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ప్రత్యేక విక్రయ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా రెండు వేల మూడు వందలకుపైగా కళాకారులు, నేయూగాళ్లు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక బృందాలు మరియు మహిళా ఉత్సాహవంతులు పాల్గొనగా, లక్ష ఎనభై వేలకుపైగా ప్రత్యేక హస్తకళా ఉత్పత్తులు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. వార్లీ, పటచిత్ర, మధుబని, పిచ్చాయ్, మట్టి కళలతో పాటు చెక్క బొమ్మలు, వస్త్రాలు, గృహోపకరణాలు ప్రదర్శించబడతాయి. రెండవ మరియు మూడవ స్థాయి పట్టణాల నుంచి వచ్చిన మహిళా నేతృత్వంలోని సంస్థలకు ఈ కార్యక్రమం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, లక్షలాది జీవనోపాధులకు తోడ్పడనుంది. సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా సంస్థల డిజిటల్ వాణిజ్యం ద్వారా అభివృద్ధి చెందేందుకు ఈ వేదిక దోహదపడుతుందని సంస్థ తెలిపింది.

## అనంతపురంలో ఇసుజు కొత్త సేవా కేంద్రం ప్రారంభం




రెండు వేల ఇరవై ఆరు జనవరి ఇరవై మూడవ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురంలో ఇసుజు మోటార్స్ ఇండియా సంస్థ నూతన అధీకృత సేవా కేంద్రాన్ని ప్రారంభించింది. టోలీ మోటార్స్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం రాష్ట్రంలో సంస్థకు ఎనిమిదవ సేవా కేంద్రంగా నిలిచింది. ఆధునిక సదుపాయాలతో ఎనిమిది వేల రెండు వందల యాభై చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటైన చేసిన ఈ కేంద్రంలో పద్నాలుగు సేవా విభాగాలు ఉన్నాయి. శిక్షణ పొందిన సిబ్బందితో నాణ్యమైన నిర్వహణ మరియు మరమ్మత్తు సేవలు అందించేందుకు ఇది సిద్ధంగా ఉంది. ఈ కేంద్రం ద్వారా ప్రాంతీయ వినియోగదారులకు సేవలు మరింత సమీపంగా అందుతూ, వేగవంతమైన సేవా అనుభవం మరియు దీర్ఘకాలిక విశ్వాసాన్ని పెంపొందించనుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## స్టెరాయిడ్ వినియోగంతో కంటి పీడన వ్యాధి ముప్పు



రెండు వేల ఇరవై ఆరు జనవరిలో దేశవ్యాప్తంగా వైద్యులు హెచ్చరిస్తున్నట్లు, వైద్యుల పర్యవేక్షణ లేకుండా స్టెరాయిడ్ మందుల వినియోగం కంటి పీడన వ్యాధికి ప్రధాన కారణంగా మారుతోంది. అలర్జీలు, చర్మ సమస్యలు, శ్వాసకోశ వ్యాధులు మరియు కంటి చుక్కల రూపంలో వాడే స్టెరాయిడ్లు దీర్ఘకాలం ఉపయోగిస్తే కంటిలో పీడనం పెరిగి నరాలకు శాశ్వత నష్టం కలిగించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి లక్షణాలు మొదట కనిపించకపోవడం వల్ల ఎక్కువ మంది ఆలస్యంగా గుర్తించబడుతూ చూపు కోల్పోయే ప్రమాదం ఉంది. మధుమేహం, అధిక రక్తపోటు, కుటుంబ చరిత్ర, దీర్ఘకాల స్టెరాయిడ్ వినియోగం ఉన్నవారు ఎక్కువ ప్రమాదంలో ఉండగా, సంబద్ధ పిల్లలు కూడా పైగా ఉన్నవారు క్రమం తప్పకుండా సమగ్ర కంటి పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా మధుమేహ రోగులకు ఉచిత కంటి పీడన పరీక్షలు నిర్వహించారు. గ్లౌకోమా అవగాహన మాసంలో భాగంగా, నిపుణులు సాధారణ కంటి పరీక్షల వల్ల వ్యాధి ప్రభావాన్ని ముందే గుర్తించవచ్చని పేర్కొన్నారు. 40 ఏళ్లు పైబడిన వ్యక్తులు ప్రతి ఒకటి నుండి రెండు సంవత్సరాలకు ఒకసారి సమగ్ర పరీక్ష చేయించుకోవాలి, అయితే అధిక ప్రమాదం ఉన్న వర్గాలకు ఏటా పరీక్ష అవసరం. కంటి ఒత్తిడి మరియు ఆప్టిక్ నరాల ఆరోగ్యాన్ని అంచనా వేయకుండా కేవలం దృష్టి పరీక్షలు మాత్రమే సరిపోవు.

# కేరళలోనూ గుజరాత్ సీన్ రిపీట్

● త్వరలో అధికార మార్పు తప్పదు ● కేరళలోనూ బీజేపీ అధికారం లోకి వస్తుంది ● తిరువనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలే అందుకు నిదర్శనం ● పేదల సంక్షేమం కోసం ఒక కార్యక్రమం ప్రారంభించాం ● పీఎం స్వనిధి క్రెడిట్ కార్డు ప్రారంభించాం ● అమృత్ భారత్ సూపర్ ఫాస్ట్ రైలును ప్రారంభించిన ప్రధాని





తొరువనంతపురం: గుజరాత్లో కేవలం ఒక నగరంలో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం, ఆ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే వరకు వెళ్లిందని, ఇప్పుడు కేరళలోనూ అదే జరుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇటీవల తిరువనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలే అందుకు నిదర్శనమని చెప్పారు. కేరళ ప్రజలు బీజేపీపై విశ్వాసంతో ఉన్నారని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేరళలో ప్రభుత్వ మార్పు తప్పదని విశ్వాసం వ్యక్తం చేశారు. తిరువనంతపురం నుంచి అమృత్ భారత్ సూపర్ఫాస్ట్ రైలును ప్రధాని ప్రారంభించిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేరళ సీఎం పినరయి విజయన్, గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ పాల్గొన్నారు. ఈ రోజు ఇక్కడ నేను ఓ కొత్త ఆశను చూస్తున్నాను. మీలోని ఉత్సాహం చూస్తుంటే, కేరళలో నిజంగానే మార్పు వచ్చే అవకాశం ఉందని మాకు విశ్వాసాన్ని ఇస్తోంది. 1987కి ముందు, గుజరాత్లో బీజేపీ ఒక సాధారణ పార్టీగా ఉండేది. 1987లో మొదటిసారిగా బీజేపీ అమ్దావాద్ మున్సిపల్ కార్పోరేషన్ను గెలుచుకుంది. సరిగ్గా ఈ రోజు మీరు తిరువనంతపురంలో గెలిచినట్లే. అక్కడి నుంచి గుజరాత్లో ప్రారంభమైన పరంపరలో, ప్రజలు మా పనిని చూశారు. మా పార్టీ ప్రవర్తనను అంచనా వేశారు. దాని ఫలితంగా, గత అనేక దశాబ్దాలుగా అక్కడి ప్రజలు మాకు అవకాశాలు ఇస్తూనే ఉన్నారు. ఇదంతా ఒక నగరంతో ప్రారంభమైంది. కేరళలో కూడా, ఇది ఒక నగరంతోనే ప్రారంభమైంది. అందుకే నేను చెబుతున్నాను. కేరళ ప్రజలు బీజేపీపై విశ్వాసంతో మాతో జతకట్టారు.

తిరువనంతపురాన్ని ఎల్డీఎఫ్, యూడీఎఫ్ నిర్లక్ష్యం చేశాయి : ప్రధాని మోదీ

తిరువనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఎల్డీఎఫ్, యూడీఎఫ్ అవినీతి పాలన నుంచి కేరళను విముక్తి చేయాలనే దృఢ సంకల్పానికి లభించిన విజయమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఎల్డీఎఫ్, యూడీఎఫ్ కూటములు తిరువనంతపురాన్ని నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. రాష్ట్ర రాజధాని నగరమైన తిరువనంతపురంలో కనీస సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను కల్పించడంలో విఫలమయ్యాయని విమర్శించారు."వామపక్షాలు, కాంగ్రెస్ కేరళ ప్రజల అవసరాలను తీర్చడంలో నిరంతరం విఫలమయ్యాయి. అయితే, మా బీజేపీ బృందం ఇప్పటికే వికసిత్ తిరువనంతపురం కోసం పనిచేయడం ప్రారంభించింది. నగర ప్రజలకు నేను చెప్పేది ఒక్కటే. మాపై నమ్మకం ఉంచండి, చాలా కాలంగా రావాల్సిన మార్పును తీసుకొస్తున్నాం. తిరువనంతపురం యావత్ దేశానికి ఒక ఆదర్శ నగరంగా మారుతుంది. తిరువనంతపురాన్ని దేశంలోని అత్యుత్తమ నగరాల్లో ఒకటిగా మార్చడానికి నేను నా పూర్తి మద్దతును అందిస్తాను." అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం వైపు యావత్ దేశం సమష్టిగా పనిచేస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. వికసిత్ భారత్లో మన నగరాలు కీలక పాత్ర పోషించనున్నాయని పేర్కొన్నారు. గత 11 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం పట్టణ మౌలిక సదుపాయాలపై భారీగా పెట్టుబడులు పెడుతోందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పట్టణ పేద కుటుంబాల కోసం కూడా ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందన్నారు. పీఎం ఆవాస్ యోజన కింద దేశంలో 4 కోట్లకు పైగా ఇళ్లు నిర్మించి పేదలకు అందజేశామని తెలిపారు. వీటిలో కోటి కంటే ఎక్కువ ఇళ్లు పట్టణ పేదల కోసం నిర్మించామని చెప్పారు. కేరళలోని పట్టణ పేదలే సుమారు 1.25 లక్షల పక్కా ఇళ్లను పొందారని పేర్కొన్నారు."ఈ రోజు కేరళ అభివృద్ధి కోసం కేంద్రం చేస్తున్న ప్రయత్నాలకు కొత్త ఊపు లభించింది. ఈ రోజు నుంచి కేరళ రైలు కనెక్టివిటీ మరింత బలోపేతం అయింది. తిరువనంతపురాన్ని దేశంలో ఒక ప్రధాన స్టార్టప్ హబ్గా మార్చడానికి గణనీయమైన ప్రయత్నాలు జరిగాయి. కేరళ నుంచే దేశవ్యాప్తంగా పేదల సంక్షేమం కోసం ఒక కార్యక్రమం ప్రారంభించాం. ఈ రోజు పీఎం స్వనిధి క్రెడిట్ కార్డు ప్రారంభించాం. దీనివల్ల దేశవ్యాప్తంగా వీధి వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు, ఫుట్పాత్ వ్యాపారులకు ప్రయోజనం చేకూరుతుంది" అని మోదీ అన్నారు.

నాలుగు రైళ్లను జెండా ఊపి ప్రారంభించిన మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం కేరళలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంతీయ రైలు కనెక్టివిటీని మెరుగుపరచడానికి సహాయపడే మూడు అమృత్ భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లను, త్రిస్సూర్-గురువాయూర్ ప్యాసింజర్ రైలును, పూజప్పుర హెడ్ పోస్ట్ ఆఫీస్ను ప్రారంభించారు. అలాగే సీఎస?ఆర్-ఎన?ఐఎస్టీ ఇన్నోవేషన్, టెక్నాలజీ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ హబ్, శ్రీ చిత్ర తిరునల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీలో అత్యాధునిక రేడియోసర్జరీ కేంద్రానికి శంకుస్థాపన చేశారు. అలాగే పీఎం స్వనిధి క్రెడిట్ కార్డును ప్రారంభించారు. ఈ క్రమంలో కొందరు లబ్దిదారులకు క్రెడిట్ కార్డులను పంపిణీ చేశారు.

# ప్రధాని మోడీ గొప్ప వక్రీకారుడు

● గాంధీని మర్చిపోయేలా చేస్తున్నారు' ● నేతాజీ జయంతి వేళ కాంగ్రెస్ విమర్శలు ● ప్రధాని మోడీపై జైరాం రమేశ్ కీలక వ్యాఖ్యలు ● ఆయనో 'డిస్టోరియన్', చరిత్రను తనకు నచ్చినట్లు మార్చేస్తున్నారంటూ ఆరోపణలు



న్యూఢిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోదీని దేశంలోనే 'అత్యంత గొప్ప చరిత్ర వక్రీకారుడు' అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన ప్రధానిపై అనేక విమర్శల్ను చశారు. గత నెలలో పార్లమెంటు వేదికగా 'వందేమాతరం' గీతంపై జరిగిన చర్చలో మోదీ చరిత్రను వక్రీకరించారని, రవీంద్రనాథ్ ఠాగూర్కు అపఖ్యాతి తెచ్చేలా వ్యవహరించారని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం ద్వారా, జాతిపిత మహాత్మా గాంధీ జ్ఞాపకాలను, వారసత్వాన్ని మోదీ తుడిచిపెట్టేస్తున్నారని ఆరోపించారు.

అసలేం జరిగింది?

జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా ప్రధానిపై విరుచుకుపడ్డారు. "గత నెలలో పార్లమెంటులో జాతీయ గేయంపై చర్చ జరిగింది. ఆ సమయంలో ప్రధాని, ఆయన సహచరులు వాస్తవాలను వక్రీకరించారు. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా మాట్లాడారు. కానీ చివరికి వారి బండారం బయటపడింది. ప్రధాని ఉద్దేశపూర్వకంగానే చరిత్రను తప్పుదోవ పట్టిస్తున్నారు. అందుకే ఆయన దేశంలోనే 'గ్రేటెస్ట్ డిస్టోరియన్' (చరిత్రను వక్రీకరించేవాడు)" అని జైరాం రమేశ్ ఘాటుగా విమర్శించారు.

నేతాజీ పాత్రను దాచిపెట్టారు నేతాజీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని జైరాం రమేశ్ కొన్ని చారిత్రక అంశాలను ప్రస్తావించారు. "1937లో వందేమాతరం గీతంలోని తర్వాతి చరణాలపై ఒక వివాదం నడిచింది. ఆ వివాదాన్ని పరిష్కరించడంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారు. కానీ పార్లమెంటు చర్చలో ప్రధాని మోదీ ఈ విషయాన్ని ఉద్దేశపూర్వకంగానే దాచిపెట్టారు. ప్రజలకు నిజాలు తెలియకుండా చేశారు" అని ఆరోపించారు.

జనగణమన, జై హింద్ : నేతాజీకి సంబంధించిన మరికొన్ని ఆసక్తికర విషయాలను ఆయన గుర్తు చేశారు. ప్రముఖ చరిత్రకారుడు, నేతాజీ మనవడు సుగత బోస్ రాసిన విషయాలను జైరాం రమేశ్ ఉదాహరించారు. 1942 నవంబర్ 2న బెర్లిన్లో 'ఫ్రీ ఇండియా సెంటర్'ను నేతాజీ ప్రారంభించారు. అక్కడే ఆయన 'జనగణమన'ను జాతీయ గీతంగా ఎంపిక చేశారు. అలాగే 1943 అక్టోబర్ 2న సింగపూర్లో ఆజాద్ హింద్ ప్రభుత్వ నినాదంగా 'జై హింద్'ను ఎంచుకున్నారు. "దురదృష్టవశాత్తు ప్రధాని మోదీ గానీ, ఆయన పార్టీ నేతలు గానీ ఎప్పుడూ 'జై హింద్' అనే నినాదాన్ని నోటితో పలకరు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని వారు విస్మరిస్తున్నారు" అని విమర్శించారు.

'మహాత్ముడిని చంపేస్తున్నారు' : గాంధీజీ వారసత్వంపై మోదీ సర్కార్ దాడి చేస్తోందని కాంగ్రెస్ మండిపడింది. "1944 జూలై 6న సింగపూర్ రేడియో నుంచి మాట్లాడుతూ, నేతాజీ తొలిసారిగా మహాత్మా గాంధీని 'జాతిపిత' అని సంబోధించారు. కానీ నేటి ప్రధాని మోదీ, ఆ జాతిపిత ఆశయాలను సమాధి చేస్తున్నారు. గాంధీ పేరును ప్రజల జ్ఞాపకాల నుంచి చెరిపేయాలని చూస్తున్నారు. ఉపాధి హామీ పథకం రద్దు చేయడమే ఇందుకు తాజా నిదర్శనం. ఇది గాంధీ వారసత్వాన్ని దెబ్బతీయడమే" అని జైరాం రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

వందేమాతరంపై రచ్చ : గత నెలలో జరిగిన పార్లమెంటు సమావేశాల్లో 'వందేమాతరం' గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రోజంతా చర్చ జరిగింది. ఈ చర్చలో అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. జాతీయవాదం అంశంపై మాటల యుద్ధం నడిచింది. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ వాద్రా ఈ చర్చలో పాల్గొని బీజేపీకి గట్టి కౌంటర్ ఇచ్చారు. నెహ్రూ విధానాలను సమర్థించుకుంటూనే, మోదీ సర్కార్పై విమర్శలు గుప్పించారు. అలాగే బీజేపీ వ్యూహాన్ని కాంగ్రెస్ బయటపెట్టింది. "వచ్చే ఏడాది బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో లబ్ధి పొందడానికే బీజేపీ ఇప్పుడు వందేమాతరం చర్చను తెరపైకి తెచ్చింది. చరిత్రను వక్రీకరించి ఓట్లు దండుకోవాలని చూస్తోంది. దీనికి రాజకీయ రంగు పులుముతోంది" అని విపక్షాలు ఆరోపించాయి. మరోవైపు కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందని అధికార పక్షం ఎదురుదాడి చేసింది.



# అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధ మేఘాలు

● ఇరాన్ దిశగా పెద్దసంఖ్యలో అమెరికా యుద్ధ నౌకలు ● ప్రకటించిన ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ● యురేనియం శుద్ధిని మొదలుపెడితే దాడి తప్పదని హెచ్చరిక ● వేలు ట్రిగ్గర్ పైనే ఉందన్న ఇరాన్

వాషింగ్టన్ : అమెరికా – ఇరాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. పెద్దసంఖ్యలో అమెరికా యుద్ధ నౌకలు ఇరాన్ దిశగా కదులుతున్నాయని ప్రెసిడెంట్ ట్రంప్ వెల్లడించగా, తమ వేలు ట్రిగ్గర్పైనే ఉందని ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్(ఐఆర్జీసీ) హెచ్చరించింది. ఇరాన్పై సైనిక చర్యను చేపట్టే ఆప్షన్ కూడా తమ ఎదుట ఉందని ట్రంప్ మొదటి నుంచే చెబుతున్నారు. ఈనేపథ్యంలో ఇప్పుడు మరోసారి ఇరుదేశాలు పరస్పర హెచ్చరికలు చేసుకున్నాయి. దీంతో మళ్లీ అమెరికా – ఇరాన్, ఇరాన్ – ఇజ్రాయెల్ సైనిక ఘర్షణ జరుగుతుందనే ప్రచారానికి బలం చేకూరుతోంది.

ఇరాన్ వైపుగా పెద్దసంఖ్యలో మా యుద్ధనౌకలు : ట్రంప్ స్విట్జర్లాండ్లోని దావోస్లో జరిగిన ప్రపంచ ఆర్థిక ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) సదస్సుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హాజరయ్యారు. అక్కడి నుంచి అమెరికాకు బయలుదేరే ముందు మీడియాతో మాట్లాడుతూ ఆయన కీలక వివరాలను వెల్లడించారు. చాలా యుద్ధ నౌకలపై పెద్దసంఖ్యలో అమెరికా సైన్యం గల్ఫ్ ప్రాంతంలో ఇరాన్ వైపుగా కదులుతున్నారని ట్రంప్ తెలిపారు. ఏమీ జరగకుండా ఆపడమే తనకు ఇష్టమని, తాము ఇరాన్ను చాలా నిశితంగా పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేక నిరసనకారులను చంపడాన్ని ఇక ఆపాలని ఇరాన్ను మరోసారి ట్రంప్ హెచ్చరించారు.అణ్వస్త్ర కార్యక్రమాన్ని మళ్లీ మొదలుపెట్టాలనే ఆలోచనను కూడా పక్కనపెట్టాలని ఇరాన్కు ఆయన హితవు పలికారు. ఇరాన్ను కట్టడి చేయడానికే ఈ మోహరింపు తప్ప, సైనిక చర్య కోసం కాదని స్పష్టం చేశారు. ఒకవేళ యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని ఇరాన్ మళ్లీ మొదలుపెడితే, అమెరికా తప్పక స్పందిస్తుందని ట్రంప్ తేల్చి చెప్పారు. ఇరాన్లోని ఏ ప్రదేశంలో యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించినా, అక్కడికి వెళ్లి దాడి చేస్తామన్నారు. తన హెచ్చరికల తర్వాత దాదాపు 840 మంది నిరసనకారులను ఉరితీయడాన్ని ఇరాన్ ఆపిందన్నారు. ఒకవేళ ఆ నిరసనకారులను ఇరాన్ ఉరితీస్తే, మునుపెన్నడూ జరగనంత తీవ్రదాడిని ఇరాన్పై చేస్తామని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని చిన్నాభిన్నం చేసేలా తమ దాడి ఉంటుందన్నారు.

అమెరికా సైనిక స్థావరాల రక్షణ కోసమే : ట్రంప్ తాజా ప్రకటనను అమెరికా అధికార వర్గాలు సైతం ధ్రువీకరించాయి. యుద్ధ విమానాలతో కూడిన యూఎస?స్ అబ్రహం లింకన్ యుద్ధ నౌక, పలు గైడెడ్ మిస్సైల్ డెస్ట్రాయర్లు త్వరలోనే పశ్చిమాసియా ప్రాంతంలోకి చేరుకుంటాయని వెల్లడించాయి. పశ్చిమాసియా ప్రాంతంలో ఇప్పటికే ఉన్న అమెరికా సైనిక స్థావరాలు, సైనిక దళాల రక్షణ కోసం గల్ఫ్ సముద్ర జలాల్లో ఈ అదనపు గగనతల రక్షణ వ్యవస్థలను అమెరికా మోహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ సైనిక ఘర్షణ మొదలైతే, ఇరాన్ క్షిపణి దాడుల నుంచి తమ సైనిక స్థావరాలకు రక్షణ కల్పించేందుకే ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

ఈసారి దాడి చేస్తే తీవ్ర పర్యవసానాలు : ఇరాన్ అంతకుముందు అమెరికాకు ఇరాన్ కీలక హెచ్చరిక చేసింది. గల్ఫ్ సముద్ర జలాల్లో అమెరికా సైనిక మోహరింపులను నిశితంగా పరిశీలిస్తున్నామని వెల్లడించింది. తమ వేలు ట్రిగ్గర్పైనే ఉందని ఇరాన్ ఐఆర్జీసీ కమాండర్ మహ్మద్ పక్పౌర్ వార్నింగ్ ఇచ్చారు. తప్పుడు అంచనాలతో ఇరాన్పై దాడులు చేస్తే తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికా, ఇజ్రాయెల్లు తెలుసుకోవాలన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ నుంచి ఆదేశాలు అందిన మరుక్షణమే తాము శత్రువులపై విరుచుకుపడతామని తేల్చి చెప్పారు. మునుపెన్నడూ లేని రీతిలో ఈసారి తాము సైనిక ఘర్షణకు సిద్ధంగా ఉన్నామని మహ్మద్ పక్పౌర్ తెలిపారు. ఈమేరకు మహ్మద్ పక్పౌర్ విడుదల చేసిన లిఖిత ప్రకటనను ఇరాన్ ప్రభుత్వ మీడియాలో ప్రసారం చేశారు.

అమెరికా దాడి చేస్తే, మా ప్రతిదాడి ధర్మబద్ధమైందే : "ఈసారి మా దేశంపై అమెరికా దాడి చేస్తే ఊరుకోం. పశ్చిమాసియా ప్రాంతంలో ఉన్న అన్ని అమెరికా సైనిక స్థావరాలపై దాడులు చేస్తాం. అమెరికా ప్రభావం కలిగిన అన్ని ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంటాం. అమెరికా విషయంలో మా ప్రతిదాడిని ధర్మబద్ధమైందిగా, సక్రమమైందిగా పరిగణించాల్సి ఉంటుంది. అమెరికా ఆచితూచి స్పందిస్తే మంచిది" అని ఇరాన్కు చెందిన హై ర్యాంకింగ్ మిలిటరీ అధికారి జనరల్ అలీ అబ్దుల్లాహీ ఆలియాబాదీ హెచ్చరించారు.

చనిపోయిన నిరసనకారుల్లో 2,427 మంది అమరులు : ఇరాన్ ప్రభుత్వ వ్యతిరేక నిరసనలపై తాజాగా బుధవారం రోజున ఇరాన్ సర్కారు అధికారిక వివరాలను విడుదల చేసింది. దీని ప్రకారం నిరసనల్లో దాదాపు 3,117 మంది చనిపోయారు. నిరసనల్లో చనిపోయిన వారిలో 2,427 మంది అమరులు అని ఇరాన్ ప్రభుత్వానికి చెందిన ఫౌండేషన్ ఫర్ మార్టైర్స్ అండ్ వెటరన్స్ వెల్లడించింది. అమరుల కేటగిరీలో ఇరాన్ భద్రతా బలగాల సభ్యులు, అమాయక ప్రజలు ఉన్నారని తెలిపింది. చనిపోయిన మిగతవారంతా అమెరికా ప్రేరేపిత అల్లరి మూకలు అని స్పష్టం చేసింది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. శాంతియుత నిరసనకారులకు, అమాయకుల రక్తాన్ని కళ్లజూసిన నిరసనకారులకు మధ్య చాలా తేడా ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికాకు చెందిన హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్ న్యూస్ ఏజెన్సీ ప్రకారం ఇరాన్ నిరసనల్లో 4,902 మంది చనిపోయారు. దాదాపు 26,541 మంది ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.

# డబ్ల్యూహెచ్ఓకు అమెరికా గుడ్బై

● కరోనాకు లింక్ పెడుతూ అమెరికా కీలక ప్రకటన ● కరోనా మహమ్మారి విషయంలో విఫలమవ్వడం వల్లే వైదొలిగామని స్పష్టీకరణ




వాషింగ్టన్ : ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)నుంచి తమ దేశం వైదొలిగే ప్రక్రియ పూర్తయిందని అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. చైనాలోని వూహాన్లో ఉద్భవించిన కరోనా మహమ్మారిని నిర్వహించడంలో డబ్ల్యూహెచ? విఫలమైనందు వల్లే ఆ సంస్థ నుంచి వైదొలిగామని వెల్లడించింది. కరోనా మహమ్మారి కట్టడికి అత్యవసర చర్యలను డబ్ల్యూహెచ్ఓచేపట్టలేదని పేర్కొంది. కొన్ని దేశాల అక్రమ రాజకీయ ప్రభావం నుంచి బయటికొచ్చి స్వతంత్రంగా పనిచేయడంలోనూ ఆ సంస్థ విఫలమైందని అమెరికా సర్కారు ఆరోపించింది. ఈ మేరకు శుక్రవారం అమెరికా ఆరోగ్య శాఖ మంత్రి రాబర్ట్ ఎఫ్ కెనడీ జూనియర్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో సంయుక్త ప్రకటనను విడుదల చేశారు.

అమెరికాకు వ్యతిరేకంగా డబ్ల్యూహెచ్ఓ పనులు

"డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజే 14155 కార్యనిర్వాహక ఆదేశాన్ని జారీ చేశారు. దాని ప్రకారమే ఇప్పుడు డబ్ల్యూ హెచ్ఓనుంచి అమెరికా తప్పుకుంది. డబ్ల్యూ హెచ్ఓ వల్ల ఎదురవుతున్న పలు రకాల అడ్డంకులను అధిగమించేందుకే ఈ నిర్ణయాన్ని తీసుకున్నాం. కరోనా మహమ్మారి ప్రబలిన సమయంలో డబ్ల్యూ హెచ్ఓసరిగ్గా పనిచేయలేదు. ఆ వ్యాధిని కట్టడి చేయడంలో విఫలమైంది. దీని ప్రతికూల ప్రభావాన్ని అమెరికా ప్రజలు అనుభవించాల్సి వచ్చింది. చాలా అంతర్జాతీయ సంస్థలలాగే డబ్ల్యూహెచ? కూడా చేసిన ప్రమాణాలపై నిలువలేకపోయింది. దాని ప్రాథమిక లక్ష్యం నుంచి డబ్ల్యూహెచ? దారి తప్పింది. అమెరికా జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పదేపదే పనులు చేసింది. కరోనా మహమ్మారి గురించి అమెరికాకు సకాలంలో డబ్ల్యూహెచ? సమాచారాన్ని ఇచ్చి ఉంటే, ఎంతోమంది అమెరికన్ల ప్రాణాలను కాపాడి ఉండేవాళ్లం" అని అమెరికా ప్రభుత్వం ప్రకటించింది.

శత్రుదేశాలకు డబ్ల్యూహెచ్ఓ లొంగిపోయింది

"డబ్ల్యూ హెచ్ఓ వ్యవస్థాపక దేశాల్లో అమెరికా ఒకటి. ఆ సంస్థకు ఏటా భారీ విరాళాలు ఇచ్చే దేశం కూడా మాదే. అయినప్పటికీ అమెరికా శత్రుదేశాలకు అనుకూలంగా డబ్ల్యూహెచ్ఓ పనులు చేసింది. ఆయా దేశాల రాజకీయ ప్రభావానికి లోబడి నిర్ణయాలు తీసుకుంది. అమెరికా నుంచి చేకూరిన ప్రయోజనాలను డబ్ల్యూ హెచ్ఓమర్చిపోయింది. తన వైఫల్యాలకు 'ప్రజారోగ్య ప్రయోజనాలు' అనే ముద్రను డబ్ల్యూ హెచ్ఓ వేసుకుంది. చివరకు స్విట్జర్లాండ్లోని జెనీవాలో డబ్ల్యూహెచ? ప్రధాన కార్యాలయం ఎదుటనున్న అమెరికా జెండాను అప్పగించేందుకూ డబ్ల్యూహెచ? నిరాకరించింది. అమెరికా నిష్క్రమణకు ఇంకా ఆమోదముద్ర వేయలేదని ఆ సంస్థ వాదిస్తోంది. మా దేశం పరిహారాన్ని చెల్లించాల్సి ఉందనేలా అది ప్రచారం చేస్తోంది. చాలా ఏళ్లుగా ఈవిధమైన అవమానాలను అమెరికా భరించింది. ఇకపై అలా జరగదు" అని అమెరికా ప్రభుత్వం తెలిపింది.

కరోనాతో చనిపోయిన అమెరికన్ల కోసమే ఈ నిర్ణయం

"అమెరికా ప్రజల ఆరోగ్యం, భద్రత కోసమే డబ్ల్యూహెచ? నుంచి వైదొలిగాం. డబ్ల్యూహెచ? సిబ్బంది నిర్వహణకు, కార్యక్రమాల కోసం నిధులను మంజూరు చేయడాన్ని ఆపేశాం. ప్రజారోగ్యంలో ప్రపంచ సారథిగా అమెరికా నిలుస్తుంది. సాంక్రమిక వ్యాధులు అమెరికా గడ్డపైకి చేరకుండా అన్ని చర్యలు చేపడతాం. ఇందుకోసం ప్రత్యక్ష, ద్వైపాక్షిక, పరస్పర ప్రయోజనకర భాగస్వామ్యాలను కుదుర్చుకుంటాం. ప్రపంచ దేశాలతో పాటు మేం విశ్వసించే కొన్ని ఆరోగ్య సంస్థలతో భాగస్వామ్యాన్ని కొనసాగిస్తాం. డబ్ల్యూహెచ? నిర్వహణ యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. అంతర్జాతీయ రాజకీయాలు, పలు దేశాల ప్రయోజనాల పరిరక్షణకు పాకులాడుతూ సరి చేయలేని దుస్థితికి డబ్ల్యూహెచ? చేరుకుంది. డబ్ల్యూహెచ? వైఫల్యం వల్ల కరోనా కాలంలో ప్రాణాలు కోల్పోయిన ఎంతోమంది అమెరికన్ల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని అమెరికా ప్రభుత్వం వెల్లడించింది.

రూ.1191 కోట్లు ఇవ్వకుండానే అమెరికా నిష్క్రమణ : డబ్ల్యూహెచ?కు ఏటా భారీగా నిధులను అందిస్తున్న దేశాల జాబితాలో నంబర్ 1 స్థానంలో అమెరికా ఉంది. అమెరికా అందించే నిధుల్లో ఎక్కువ భాగం బిల్ గేట్స్ ఫౌండేషన్, గ్లోబల్ అలయన్స్ ఫర్ వ్యాక్సిన్స్ అండ్ ఇమ్యునైజేషన్ (జీఏవీఐ), ది వ్యాక్సిన్ అలయన్స్ నుంచే సమకూరుతాయి.




విబిజి రామ్ జి బిల్లుకు వ్యతిరేకంగా

# తమిళ అసెంబ్లీ తీర్మానం

ఎక్స్‌లో మోడీ స్టాలిన్ మధ్య డైలాగ్ వార్



చెన్నై: అసెంబ్లీ ఎన్నికల వేళ తమిళనాడులో రాజకీయాలు హాట్హాట్గా సాగుతున్నాయి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. "తమిళనాడు ఎన్డీఏతోనే ఉంది" అంటూ ప్రధాని మోడీ ధీమా వ్యక్తం చేశారు. అవినీతితో నిండిన డీఎంకే ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే వీడ్కోలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ట్వీట్లో పేర్కొన్నారు. చెన్నై సమీపంలోని మధురాంతకంలో జరగబోయే ర్యాలీకి ముందు ప్రధాని ఎక్స్లో పోస్ట్ చేశారు. ప్రధాని వ్యాఖ్యలకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. మోడీ చెప్పినట్టుగా తమిళనాడు ఎన్డీఏతో లేదని.. బదులుగా "ఎన్డీఏ చేసిన ద్రోహాలను తమిళనాడు లెక్కపెడుతోంది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. తాజాగా ఉపాధి హామీ పథకం పేరును జీ రామ్ జీ కింద మార్చడాన్ని స్టాలిన్ సర్కార్ తప్పుపట్టింది. జీ రామ్ జీ కింద కొత్త నిధుల విధానాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడు అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈ మేరకు శాసనసభ తీర్మానాన్ని ఆమోదించింది. తమిళనాడులో మోడీ పర్యటనకు కొన్ని గంటల ముందే తీర్మానం ఆమోదం పొందడం విశేషం.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (వీ+బీ=జు+ూా) పేరు మార్చడం.. నిధుల నిర్మాణాన్ని మార్చాలనే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ స్టాలిన్ సర్కార్ శుక్రవారం తమిళనాడు అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. గ్రామీణ ఉద్యోగాల కార్యక్రమానికి మహాత్మా గాంధీ పేరునే ఉంచాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పౌరుల 'పని హక్కు'ను రక్షించాలని.. మహిళలు, వికలాంగులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు ఈ పథకం కింద ప్రాథమిక లబ్ధిదారులుగా ఉన్నారని ప్రభుత్వం పేర్కొంది.అసెంబ్లీ తీర్మానం ఆమోదం కాగానే తమిళనాడు బీజేపీ నేత అన్నామలై.. డీఎంకే ప్రభుత్వంపై మండిపడ్డారు. కేంద్ర-రాష్ట్ర సమస్యలను రాజకీయం చేస్తున్నారని.. ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చడంలో స్టాలిన్ సర్కార్ విఫలమైందని అన్నామలై ఆరోపించారు.

మోడీకి స్టాలిన్ కౌంటర్..

తమిళనాడు ఎన్డీఏతోనే ఉంది" అంటూ ప్రధాని మోడీ ధీమా వ్యక్తం చేశారు. అవినీతితో నిండిన డీఎంకే ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే వీడ్కోలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ట్వీట్లో పేర్కొన్నారు. చెన్నై సమీపంలోని మధురాంతకంలో జరగబోయే ర్యాలీకి ముందు ప్రధాని ఎక్స్లో పోస్ట్ చేశారు. దీనికి స్టాలిన్ కౌంటర్ ఎటాక్ చేశారు.తమిళ భాష అభివృద్ధికి సంబంధించిన నిధుల పరిస్థితి ఏంటో చెప్పాలని, ఎంజీఎన్రేగా వంటి ఉపాధి పథకాల భవిష్యత్తు ఏమవుతుందో స్పష్టం చేయాలని స్టాలిన్ కోరారు. ఎన్నేళ్లుగా ఆలస్యం అవుతున్న మదురై ఎయిమ్స్ ప్రాజెక్టును ఎద్దేవా చేస్తూ.. దాన్ని "ప్రపంచంలోని ఎనిమిదో అద్భుతం"లా మార్చేశారని విమర్శించారు. అంతేకాదు, ప్రకృతి విపత్తుల సహాయ నిధుల ఆలస్యం, హోసూర్ విమానాశ్రయం, కోయంబత్తూరు, మదురై మెట్రో రైలు ప్రాజెక్టులకు ఆమోదం లేకపోవడం వంటి అంశాల్ని కూడా లేవనెత్తారు. వైద్య ప్రవేశ పరీక్ష నీట్ నుంచి తమిళనాడుకు మినహాయింపు ఇవ్వాలన్న డిమాండ్ను మరోసారి గుర్తు చేశారు. "బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ తమిళనాడును మోసం చేస్తూనే ఉంటే, ప్రజలు కూడా ఆ కూటమిని ఓడిస్తూనే ఉంటారు" అని స్టాలిన్ ట్వీట్లో పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీ మీటింగ్‌కి శశి థరూర్ డుమ్మా!



న్యూఢి ల్లీ : కాంగ్రెస్ పార్టీలో మరోసారి అంతర్గత కలహాలు బయటకు వచ్చాయి. రాహుల్ గాంధీ హాజరైన ఓ కార్యక్రమంలో అవమానం జరిగిందనే భావనతో కాంగ్రెస్ సీనియర్ ఎంపీశశి థరూర్ పార్టీ కీలక సమావేశానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికలపై చర్చించేందుకు కాంగ్రెస్ హైకమాండ్ కీలక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ ముఖ్యమైన మీటింగ్కు థరూర్ హాజరుకావడం లేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇటీవల కొచ్చిలో జరిగినమహాపంచాయత్ కార్యక్రమంలో ఈ వివాదానికి బీజం పడింది. ఆ కార్యక్రమానికి రాహుల్ గాంధీతో పాటు శశి థరూర్ కూడా హాజరయ్యారు. అయితే అక్కడ మాట్లాడే క్రమం, కూర్చునే ఏర్పాట్ల విషయంలో గందరగోళం చోటుచేసుకుంది. తొలుత "థరూర్ తర్వాత మాట్లాడేది కేవలం రాహుల్ గాంధీ మాత్రమే" అని ఆయనకు చెప్పారని పార్టీ వర్గాలు తెలిపాయి. కానీ రాహుల్ గాంధీ వచ్చిన తర్వాత థరూర్ మాట్లాడారు. అనంతరం రాహుల్ గాంధీ కాకుండా మరికొందరు నేతలు ప్రసంగించడంపై థరూర్కు అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రత్యేకంగా తన సీనియారిటీకి తగ్గ గౌరవం ఇవ్వలేదన్న భావన థరూర్లో బలంగా ఉందని సమాచారం. మాట్లాడే క్రమంలో జరిగిన మార్పులు, ప్రోటోకాల్ పాటించకపోవడం ఆయనకు బహిరంగ అవమానంలా అనిపించిందని చెబుతున్నారు. దీనికితోడు, ఆ కార్యక్రమంలో రాహుల్ గాంధీ తన ప్రసంగంలో శశి థరూర్ పేరును ఎక్కడా ప్రస్తావించకపోవడం చర్చనీయాంశంగా మారింది. కేరళలో, పార్టీలో ఆయనకు ఉన్న స్థాయిని దృష్టిలో ఉంచుకుంటే ఈ నిర్లక్ష్యం మరింత అసంతృప్తికి కారణమైందని పరిశీలకులు అంటున్నారు. ఈ ఘటన తర్వాత శశి థరూర్ పార్టీ రాష్ట్ర నాయకత్వంతో పాటు కేంద్ర నాయకత్వంపైనా అసంతృప్తిగా ఉన్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

## టెక్సాస్‌లో భారీ హెచ్-1బి వీసా కుంభకోణం

● నకిలీ కంపెనీల గుట్టురట్టు చేసిన ఇన్వెస్టిగేటివ్ రిపోర్టర్ ●ఇంటి అడ్రస్‌లతో సాఫ్ట్ వేర్ కంపెనీల పేరిట హెచ్-1బి వీసాలు ● నకిలీ కంపెనీల గుట్టురట్టు చేసిన ఇన్వెస్టిగేటివ్ రిపోర్టర్

వాషింగ్టన్ : అమెరికాలో భారతీయులకు అత్యంత కీలకమైన హెచ్-1బి వీసాల విషయంలో ఒక భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. టెక్సాస్ రాష్ట్రంలోని ఇర్వింగ్, ప్లానో నగరాల్లో నివాస గృహాలను, వర్చువల్ ఆఫీసులను అడ్రస్లుగా చూపిస్తూ వందలాది హెచ్-1బి వీసాలను పొందుతున్న వైనాన్ని యూఎస్ రిపోర్టర్ సారా గొంజాలెజ్ తన ఇన్వెస్టిగేషన్ ద్వారా బహిర్గతం చేశారు.

**నివాస గృహాలే టెక్ కంపెనీలా?**

సారా తన పరిశోధనలో భాగంగా 3బిఎస్ టెక్నాలజీస్ అనే కంపెనీని సందర్శించారు. రికార్డుల ప్రకారం ఈ కంపెనీకి 2022-2025 మధ్య 27 హెచ్-1బి వీసాలు మంజూరయ్యాయి. అయితే, ఆ అడ్రస్ వద్దకు వెళ్లి చూడగా అది ఒక సాధారణ నివాస గృహం. అక్కడ ఎటువంటి సాఫ్ట్వేర్ ఇంజనీర్లు లేరు. ఆఫీసు లేదు. ఓ కుటుంబం అక్కడ నివసిస్తోంది. పొరుగువారు కూడా అక్కడ ఎప్పుడూ ఉద్యోగుల సందడి చూడలేదని తెలిపారు.

**వర్చువల్ ఆఫీసుల మాయాజాలం** : మరో కంపెనీ క్విబిట్జ్ టెక్ సిస్టమ్స్ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. 12 మంది వీసా ఉద్యోగులు ఉండాల్సిన ఉన్నాయి.




# వ్యవసాయం ఒక విజ్ఞానం

● ఇది జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్‌గా మారింది ● రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

● హుజూర్‌నగర్‌లో వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన ● రానున్న రోజుల్లో ఐటీ, ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుంది

● వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వెల్లడి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వ్యవసాయం ఒక విజ్ఞానమని ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని సందర్శించి లబ్ధిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. "వ్యవసాయం ఒక విజ్ఞానమని", ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రొసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు.రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాడ ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85% మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. మట్టపల్లి ఆధ్యాత్మికత తన వంతు శాయ శక్తుల ఇదివరకే కృషి చేశానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. హుజూర్‌నగర్ నుండి మట్టపల్లి వరకు 80 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, గతంలో 50 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించామని చెప్పారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కుల కాపాడుకునేందుకు ఏ పోరాటానికైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్‌నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వేర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చిన వారు వ్యవసాయ రంగంలో పనిచేసే పరిస్థితి వస్తుందని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతతో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్లు 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు.

# "తెలంగాణ రైజింగ్ 2047" పై మా విజన్ సుస్పష్టం

● 2047 నాటికి తెలంగాణను వీ3 ట్రిలియన్ ఎకానమీగా మార్చడమే మా టార్గెట్ ● గ్లోబల్ సమ్మిట్‌లో 5.75లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం ● ఔటర్ రింగ్ రోడ్డు నుండి రీజినల్ రింగ్ రోడ్డు కు 39 రేడియల్ రోడ్లు నిర్మిస్తున్నాం

● ఐటీ,ఫార్మా,ఏఐ లాంటి పోటీ రంగాలను ప్రోత్సహిస్తున్నాం ● పెట్టుబడులకు స్వర్గధామంగా హైదరాబాద్

● పొల్యూషన్ ఫ్రీ సిటీ అంశాన్ని దృష్టిలో పెట్టుకున్నాం ● ఇక్కడ జరిగిన ఇంత మంచి చర్చపై క్యాబినెట్‌లో ప్రస్తావిస్తా..

● మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : "తెలంగాణ రైజింగ్ 2047" పై మా విజన్ సుస్పష్టం అని, 2047 నాటికి తెలంగాణను వీ3 ట్రిలియన్ ఎకానమీగా మార్చడమే మా టార్గెట్ అని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ వేదికగా హైటెక్స్ లో జరుగుతున్న "ఏస్ టెక్ హైదరాబాద్ 2026"కు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏస్ టెక్ ఫౌండర్ చైర్మన్ సుమిత్ గాంధీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్యానల్ డిస్కషన్ నిర్వహించగా ప్యానల్ సభ్యులు, పలువురు అడిగిన ప్రశ్నలకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమాధానం ఇచ్చారు. "ఇన్ఫ్రాస్ట్రక్చర్,ఆర్కిటెక్చర్,రియల్ ఎస్టేట్,ఫ్యూచర్ ఆఫ్ హైదరాబాద్" అంశంపై జరిగిన ప్యానల్ డిస్కషన్ లో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన నిర్మాణరంగ ప్రముఖులు ఎస్పీ రెడ్డి, దామోదరన్, ఫైసల్ వోహ్రా,రూపాన రెడ్డి,స్నేహిత్ రెడ్డి మేడ, సుప్రజా రావు, వీర్ ప్రకాశ్ యాదవ్,పార్థ కర్మాకర్,స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు. ప్యానల్ డిస్కషన్ లో పలువురు బిల్డర్లు,ఆర్కిటెక్ట్ లు లేవనెత్తిన పలు ప్రశ్నలు,సందేహాలను మంత్రి నివృత్తి చేశారు. నిర్మాణ రంగానికి ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహంను మంత్రి ఈ సందర్భంగా వివరించడంతో హర్షధ్వానాలు వ్యక్తం అయ్యాయి. పొల్యూషన్ ఫ్రీ సిటీ అంశం పై యువ బిల్డర్ అడిగిన ప్రశ్నకు మంత్రి అభినందించారు. క్యాబినెట్ దృష్టికి ఇక్కడి చర్చను తీసుకువెళ్తానని చెప్పారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వివిధ సంస్థల స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి,కలియ తిరిగారు. అక్కడ ఏర్పాటుచేసిన బిల్డర్ల ఏర్పాటు చేసిన ఒక్కో స్టాల్ సంబంధిత అంశాలపై మంత్రి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ గురించి చెప్పాలంటే మన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం చాలా ఫాస్ట్‌గా ముందుకు వెళ్తోందన్నారు. మంచి రోడ్లు, స్ట్రాంగ్ బిల్డింగ్స్, ఫాస్ట్ సిటీస్, మోడ్రన్ కనెక్టివిటీ ---- ఇవన్నీ మా ప్రభుత్వ ఫస్ట్ ప్రియారిటీలు.

ఈ డెవలప్‌మెంట్‌లో కన్‌స్ట్రక్షన్, డిజైన్ రంగాల పాత్ర చాలా ఇంపార్టెంట్. ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ 2047" అనే స్పష్టమైన విజన్‌తో పనిచేస్తోంది. 2047 నాటికి తెలంగాణను వీ3 ట్రిలియన్ ఎకానమీగా మార్చడమే మా టార్గెట్. ఈ దిశలోనే గత ఏడాది భారత్ ఫ్యూచర్ సిటీలో చేసిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ -- 2025 చాలా పెద్ద సక్సెస్ అయింది. దాని ద్వారా దాదాపు రూ. 5.75 లక్షల కోట్ల ఇన్వెస్ట్‌మెంట్స్ వచ్చాయి. ఇప్పుడు దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం -- 2026లో కూడా తెలంగాణ విజన్ 2047 గురించి మాట్లాడుతూ ఐటీ, ఏఐ, లైఫ్ సైన్సెస్, మాన్యుఫ్యాక్చరింగ్ లాంటి సెక్టార్స్‌లో ఇంకా ఎక్కువ ఇన్వెస్ట్‌మెంట్స్ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాం.

**మా గోల్ చాలా క్లియర్ :** 2047 లోపు వీ3 ట్రిలియన్ టార్గెట్ రీచ్ చేయాలి. దానికి కావాల్సిన ప్లాన్ మీద ఇప్పటికే పని జరుగుతోంది, ఈ టార్గెట్ మేం తప్పకుండా అచీవ్ చేస్తామన్న నమ్మకం నాకు ఉంది. ఏసీఈ టెక్? వంటి ఈవెంట్స్ వల్ల ప్రపంచంలో ఏం జరుగుతోంది అన్నది మనకు తెలుస్తుంది. గ్రీన్ బిల్డింగ్స్, సస్టైనబుల్ కన్‌స్ట్రక్షన్, స్మార్ట్ మెటీరియల్స్ - ఇవన్నీ ఫ్యూచర్‌కి చాలా ఇంపార్టెంట్ అన్నారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా, ఈ రంగాలను ఇంకా బెటర్‌గా తీసుకెళ్లడమే నా కమిట్‌మెంట్. ఇక్కడ ఉన్న మీ అందరి ఎక్స్‌పీరియన్స్, ఐడియాస్ మాకు చాలా ఉపయోగపడతాయి. మన లక్ష్యం కేవలం ఈరోజు వరకే కాదు. ఫ్యూచర్ జనరేషన్స్‌కి కూడా మంచి లివింగ్ కండిషన్స్ ఇవ్వాలి.బెటర్ లైఫ్, మోర్ జాబ్స్, స్ట్రాంగ్ ఎకానమీ కావాలంటే ట్రాన్స్‌పోర్ట్ చాలా కీలకమైన విషయం. అందుకే ప్రభుత్వం హెచ్‌ఏఎం (హైబ్రిడ్ యాన్యుటీ మోడ్) రోడ్ల పాలసీ తీసుకొచ్చింది. ఫస్ట్ ఫేజ్‌లో 6,000 కిలోమీటర్ల రోడ్లు, దాదాపు రూ. 11,399 కోట్ల ఖర్చుతో డెవలప్ చేయబోతున్నాం. ఈపీసీఈ టెక్? ఎడిషన్‌లో 300కి పైగా ఇండియన్ & ఇంటర్నేషనల్ బ్రాండ్లు పాల్గొనడం చాలా హ్యాపీగా ఉంది. తెలంగాణ గ్రోత్‌లో భాగం కావాలనుకునే వాళ్లతో ప్రభుత్వం కలిసి పని చేయడానికి రెడీగా ఉంది. ఇది హైదరాబాద్ బిజినెస్, ఇన్వెస్ట్‌మెంట్‌కు ఎంత బెస్ట్ డెస్టినేషన్ అనేదానికి ఇది నిదర్శనం అని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు.

# నా ప్రశ్నలకు సిట్ అధికారులే నీళ్లు నమిలారు

● మాజీ మంత్రి కేటీఆర్ ● ఎందుకు లీకులు ఇస్తున్నారని సిట్ అధికారులను ప్రశ్నించాను ● హీరోయిన్ల పేరుతో దుష్ప్రచారం చేశారు, అది నిజమేనాలని సిట్‌ను అడిగాను ● సిట్ విచారణ అనంతరం మీడియాతో కేటీఆర్

● సిట్ నోటీసుల పేరుతో సీఎం డ్రామాలు ఆడుతున్నారని హరీశ్‌రావు విమర్శ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఎందుకు లీకులు ఇస్తున్నారని సిట్? అధికారులను ప్రశ్నించినట్టు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చెప్పారు. హీరోయిన్ల పేరుతో దుష్ప్రచారం చేశారు కదా? అది నిజమేనా అని సిట్‌ను అడిగానని ఆయన తెలిపారు. తమను అలాంటి వార్తలు మీడియాకు చెప్పలేదని సిట్? అధికారులు చెప్పారని వివరించారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ అనంతరం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తప్పుడు వార్తలు ఇచ్చాడని మీడియా సంస్థలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నట్లు, తమకు కూడా కుటుంబాలు ఉన్నాయని కేటీఆర్ తెలిపారు. రెండేళ్ల అసమర్థ పాలన నుంచి దృష్టి మళ్లించేందుకే ప్రభుత్వం కాలక్షేప కథాచిత్రాలు నడుపుతోందని ఎద్దేవా చేశారు. సిట్? విచారణకు పూర్తిగా సహకరించినట్టు తెలిపారు. ఇప్పుడు తమ ఫోన్లు ట్యాప్? కావటం లేదా? అని సిట్‌ను అడిగినట్టు కేటీఆర్ తన ప్రశ్నలకు అధికారులు నీళ్లు నమిలారని చెప్పారు. ఏవో కొన్ని పేర్లు చెప్పి వాళ్లు తెలుసా అని అడిగింది అధికారి అన్నారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికినా, వాటిపై హరీశ్‌రావు ఆధారాలు ఇచ్చినా చర్యలు ఎందుకు లేవని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. స్వయంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమారుడు గుండాగిరి చేస్తున్నా చర్యలెందుకు లేవు, సిట్ ఎందుకు లేదు? అని ప్రశ్నించారు.సీఎం బావమరిది సృజన్ రెడ్డి కింగ్? పిన్ అని ఆధారాలు ఇచ్చినా సిట్? ఎందుకు ఉండదు? అని కేటీఆర్ అన్నారు. న్యాయం, ధర్మం, భారీబిక్ అంద రికీ ఒకేరకంగా ఉండాలని కోరారు. ఆదిలోనే అధికారం, తిప్పితిప్పి అడిగి విరాళం పెట్టారని ఆక్షేపించారు. తమ విచారణ పట్ల లీకులు వంటి మీడియాకు ఇస్తున్నారని కేటీఆర్? మండిపడ్డారు. ఈరోజు తనను ఎవరితోనూ కలిపి విచారించలేదని స్పష్టం చేశారు. ఇవాళ విచారణలో తన పక్కన ఎవరూ లేరని అన్నారు.

**సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు : హరీశ్‌రావు విమర్శ**

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ధైర్యం ఉంటే సిట్? విచారణ వీడియో బయటపెట్టాలని సవాల్ విసిరారు. లీకులతో ప్రభుత్వాన్ని ఎంతకాలం నడుపుతారు..? అని ప్రశ్నించారు. రెండేళ్ల దాటినా లీక్ రాజకీయాలే నడుపుతారా..? అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌ది డైవర్షన్? పాలిటిక్స్? అని సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నాడు కోల్? స్కాం యూపీఏ ప్రభుత్వ పతనానికి కారణమైందని ప్రస్తావించారు. నేడు కాంగ్రెస్? ప్రభుత్వ పతనానికి కోల్? స్కాం నాందిగా మారిందని తెలిపారు. సీఎం రేవంత్??రెడ్డి బామ్మర్ది బాగోతం బయటపెట్టినందుకే నోటీసులు పంపించారని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్??రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిట్?.. పొట్టు.. ఎట్టికి భయపడేది లేదని ఎద్దేవా చేశారు. మీ అవినీతిని బయటపెట్టే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగరేణిలో సోలార్? పవర్? స్కాం బయటపడిందని ఆరోపించారు. నాడు సింగరేణి సిరుల గనిగా ఉండేదని తెలిపారు. నేడు సింగరేణి స్కామ్? గనిగా మారిందని విమర్శలు చేశారు. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. మంత్రుల పంచాయతీ కాంగ్రెస్‌కు ఊరితాడులా మారిందని ఆక్షేపించారు. సృజన్? వ్యవహారం బయటపెట్టిన తర్వాత.. కాంగ్రెస్? ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేదని విమర్శించారు.

**తప్పుడు ప్రచారం చేస్తున్నారు :** అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహించారు. సిట్ విచారణపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. లోపల ఏదో జరుగుతోందని తప్పుడు లీకులు ఇస్తున్నారని ఆరోపించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కట్టుకథలతో ఇంకెన్నాళ్లు ప్రభుత్వాన్ని నడుపుతారని నిలదీశారు. కోల్? స్కాంపై సీబీఐ లేదా సిట్టింగ్? జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ ఉడత బెదిరింపులకు భయపడేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు.

# మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌కు స్పీకర్ నోటీసులు

తనపై నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించారని ఆగ్రహం



హైదరాబాద్ : తనపై నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించిన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లీగల్ నోటీసులు పంపించారు. మానసికంగా క్షోభ పెట్టినందుకు రూ. 10 కోట్ల నష్టపరిహారం చెల్లించడంతో పాటుగా వారం రోజుల్లో బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి అని ప్రసాద్ కుమార్ డిమాండ్ చేశారు. లేని యెడల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ నెల 14, 19 తేదీల్లో మెతుకు ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ.. తనపై నిరాధార, తప్పుడు, అసత్య, అభూత కల్పనలు, కట్టు కథలతో కూడిన అవినీతి ఆరోపణలు చేశారని స్పీకర్ పేర్కొన్నారు. తన వ్యక్తిగత జీవితానికి, గౌరవానికి భంగం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేశారని ఆయన నోటీసుల్లో పేర్కొన్నారు.మెతుకు ఆనంద్ ఏమన్నారంటే..?

జనవరి 19న మీడియాతో మాట్లాడుతూ.. శాసన వ్యవస్థలో అత్యున్నతమైన శాసన సభాపతి పదవిని అవమానించే విధంగా శాసనసభ్యుల అనర్హత అంశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వందల కోట్లు లంచంగా తీసుకున్నారని మెతుకు ఆనంద్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది రాజ్యాంగ బద్ధమైన పదవిని అవమానించడమే. ఆదివాసీలకు విరాకాబాద్ పురపాలక సంఘాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నారంటే కట్టు కథలు అల్లారని స్పీకర్ పేర్కొన్నారు.జనవరి 14 నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తనను బుల్లెట్ రాజు అంటూ అవహేళనగా మాట్లాడి వ్యక్తిగతంగా మనసును గాయపరిచారు. ఆదేవిధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్ల నుండి లంచాలు వసూలు చేస్తున్నానని తీవ్ర వ్యాఖ్యలు చేశారని ప్రసాద్ కుమార్ తెలిపారు.

# రేపు ప్రజాతంత్ర మహిళా సంఘం భారీ బహిరంగ సభ

● సుందరయ్య పార్క్ నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వరకు మహిళల ర్యాలీ ● హాజరుకానున్న జాతీయ నేతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరిగే 14వ జాతీయ మహాసభల సందర్భంగా హైదరాబాదులో జరిగే బహిరంగ సభ స్థలాన్ని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ అధ్యక్ష కార్యదర్శులు మరియు దావలే, పీకే శ్రీమతితో పాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీనియర్ నాయకురాలు జ్యోతి , పట్టిసీటీ కన్వీనర్ మహమ్మద్ అబ్బాస్, ఆశలత , సరళ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చారిత్రాత్మకమైన జాతీయ మహాసభలు భూమికోసం , భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మహిళా దళానికి నాయకత్వం వహించిన కామ్రేడ్ మల్లు స్వరాజ్యం పేరు మీద బహిరంగ సభ ప్రాంగణం ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే వేలాదిమంది మహిళా ర్యాలీ సుందరయ్య పార్క్ నుండి నారాయణగూడ ఫ్లైఓవర్, అశోక్ నగర్ మీదుగా ఆర్టీసీ క్రాస్ రోడ్డు వరకు జరుగుతుంది . హైదరాబాద్ నగరంలో మొదటిసారి జరుగుతున్న జాతీయ మహాసభ లకు ప్రాధాన్యత ఉంది అని చెప్పారు నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ల డిపో బంధం బలపడిందని, సరళీకరణ ఉదారవాద విధానాలు మహిళలను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని అన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి మతోన్మాద శక్తులు మహిళలను ద్వితీయ పౌరులుగా వంటింటికే పరిమితం చేయాలని చూస్తుందని చెప్పారు . మహిళా రిజర్వేషన్లను అమలు చేయడం , పని ప్రదేశంలో మహిళలకు రక్షణ కల్పించడం , సమాన పనికి సమాన వేతనం కల్పించడం , ఆస్తి హక్కు కల్పించడం వంటివి నేటికీ నెరవేరలేదని చెప్పారు , గృహ హింసను, లైంగిక హింసను అరికట్టడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు , నిరుద్యోగం ఆకాశాన అంటాయి అని అన్నారు. హక్కుల పైన ప్రజాస్వామ్య హక్కుల పైన దాడి చేయడానికి పెరిగిందని మహిళల హక్కుల కోసం రాజీలేని పోరాటాలను దేశవ్యాప్తంగా రూపకల్పన చేయడానికి ఈ మహాసభలు తోడ్పడుతాయని అన్నారు మొదటి రోజు జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వేదికను పరిశీలించిన వారిలో బహిరంగ సభ కమిటీ సభ్యుడు, భూపాల్ బి ప్రసాద్ అధ్యక్షులు శోభన్ నాయక్, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి ఉన్నారు.

## 28న ఫార్మాసిస్ట్ పోస్టులకు జాబ్-మేళా

100 ఫార్మాసిస్ట్ పోస్టుల భర్తీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 28 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. అపోలో ఫార్మసీ లోని ఫార్మాసిస్ట్స్, అసిస్టెంట్ ఫార్మసిస్ట్ లకు చెందిన 100 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు డీ ఫార్మసీ, బీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, మరియు ఏదైనా డిగ్రీ చేసిన యువతీ యువకులకు18 నుండి 35 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్? ఒక ప్రకటనలో తెలియజేసింది.

## మేడారం జాతరకు రూ.3 కోట్ల 70 లక్షల కేంద్ర నిధులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చొరవతో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ మరియు గిరిజన మంత్రిత్వ శాఖలు రూ.3 కోట్ల 70లక్షలు విడుదల చేశాయి. కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మేడారం చుట్టుపక్కల ఉన్న ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామెరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించడం కోసం 'గిరిజన సర్క్యూట్ పేరిట' గతంలో రూ.80 కోట్లతో ఆయా ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే కాకుండా పలు అభివృద్ధి పనులను కూడా చేపట్టింది. అదే విధంగా, యునెస్కో గుర్తింపు లభించిన రామప్ప దేవాలయ అభివృద్ధి కోసం రూ.140 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తోంది. అమ్మవార్లకు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచి, చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతర జరిగే నాలుగు రోజుల పాటు, దక్షిణ మధ్య రైల్వే శాఖ 30 ప్రత్యేక రైళ్లను కూడా నడుపుతోంది.

## సింగరేణిలో సోలార్ పవర్ కుంభకోణం

**మాజీ మంత్రి హరీశ్‌రావు**



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి బంధువు భూ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆధారాలతో సహా బయటపెట్టినా ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా అయ్యిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కుంభకోణం ఎలా బయటకు వచ్చిందని వారంతా తలలు పట్టుకుంటున్నారని తెలిపారు. రెండేళ్లు దాటినా.. ఇంకా లీక్ రాజకీయాలే చేస్తారా? అని విమర్శించారు. రేవంత్? రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు ప్రజలు చరమగీతం పాడతారని వ్యాఖ్యానించారు. "సింగరేణిలో 107 మెగావాట్ల సోలార్? పవర్? ప్లాంట్‌లో పెద్ద కుంభకోణం జరిగింది. ఎంఎస్‌ఎంఈలు పాల్గొనకూడదని ముందుకే కలిపి ఒకేసారి టెండర్లు పిలిచారు. సోలార్? పవర్? టెండర్? అనుమతులను కఠినం చేశారు. ప్రభుత్వం అనుకున్న వారికి టెండర్లు కట్టబెట్టేందుకు నిబంధనలు మార్చారు. దేశ వ్యాప్తంగా ఒక మెగావాట్? సోలార్? పవర్? ఉత్పత్తికి రూ.3కోట్లు అవుతుంది. రాష్ట్రంలో మాత్రం ఒక మెగావాట్? సోలార్? ఉత్పత్తికి రూ.5.04 కోట్లు ఇచ్చారు. అదనంగా సింగరేణి భూములు కూడా ఇచ్చారు. సింగరేణిలో సోలార్? పవర్? ఉత్పత్తికి రూ.214 కోట్లు అదనంగా చెల్లించారు. సింగరేణిలో మరో సోలార్? పవర్?ప్లాంట్‌లోనూ స్కామ్? చేశారు. ఇంకో చోట 1 మె.వా సోలార్? ఉత్పత్తికి రూ.7కోట్లు కట్టబెట్టారు. బొగ్గు కుంభకోణాన్ని బీఆర్‌ఎస్? బయటపెట్టిన తర్వాతే కిషన్‌రెడ్డి సమీక్ష చేస్తున్నారు. సింగరేణిలో ఎక్స్‌ప్లోజివ్? కుంభకోణం కూడా జరిగింది. టెండర్లు చేసిన వారితో సీఎం బావమరిది హోటల్లో భేటీ అవుతున్నారు. బిడ్డను తెరిచే ప్రక్రియ ఐదారుసార్లు ఎందుకు వాయిదా పడుతోంది" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## అండమాన్‌కు అజాద్ హిందూ పేరు పెట్టాలి

● జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్

● నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారత స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కవిత నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నేతలతో జాగృతి అధ్యక్షురాలు కవిత సమావేశమై మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తున్నాం. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వారిని ఇవ్వాళ ఆహ్వానించటం జరిగింది. ఎప్పటి నుంచో అండమాన్ నికోబార్ దీవుల పేరు మార్చాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వాళ్లు అడుగుతున్నారు. అండమాన్ కు అజాద్ హిందూ పేరు పెట్టాలని కోరుతున్నారు. జాగృతి కూడా ఫార్వర్డ్ బ్లాక్ వాళ్ల డిమాండ్ ను సపోర్ట్ చేస్తోంది.ఈ నెల 26 న ట్విట్టర్ లో హాష్ ట్యాగ్ మూమెంట్ ను నడిపిస్తాం. అదే విధంగా మాతృక నెట్ వర్క్ తో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఈ డిమాండ్ వచ్చేలా చేస్తాం. నిజానికి అండమాన్ నికోబార్ పేరును బ్రిటిష్ వాళ్లు పెట్టారు. వారి పేర్లను కొనసాగించకుండా మన వీరుడి పేరు ఆ ఐలాండ్ కు పెట్టాలి.

VIJAYAWADA MUNICIPAL CORPORATION (VMC)
'E' Procurement Notice
No.43/VMC/CDR/2025-26 Dt. 23-01-2026
Roads, Drain, Culvert, Water supply, repairs, maintenance works, EOI for Recycle and Rescue of Treated Wastewater from Auto Nagar STP (PPP) (Total 58 Works)-Est. Amount Rs. 1249.33 Lakhs
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
for Commissioner



కలర్స్

LIFE IS A RAINBOW

# సిఎంల దావోస్ పర్యటన

# సక్సెస్





## ఇరు రాష్ట్రాలలో పెట్టుబడులకు దిగ్గజ సంస్థల ఆసక్తి

## లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి షురూ

ప్రభుత్వం అంటే.. ప్రజలను పాలిస్తూ ఉంటే సరిపోదు. తమ పాలన ఎలా ఉందో, ప్రపంచ దేశాలకు చాటాలి. దిగ్గజ కంపెనీల వ్యవస్థాపకులను రాష్ట్రానికి ఆహ్వానించాలి. అలా వచ్చేవారు పెట్టుబడులు పెట్టేందుకు అన్ని రకాల సదుపాయాలూ కల్పించాలి. వీలైనంత త్వరగా లైసెన్సులు ఇవ్వాలి. ఇవన్నీ ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు చేస్తున్నాయి. అందువల్ల రెండు రాష్ట్రాలకూ పెట్టుబడులు బాగా వస్తున్నాయి. తాజాగా స్విట్జర్లాండ్.. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు లో కూడా ఏపీ సీఎం చంద్రబాబు టీమ్, తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి టీమ్.. మంచి ఫలితాలు సాధించాయి. రెండు టీమ్లు విజయవంతం అయ్యాయి. రెండు రాష్ట్రాలకూ భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. అవగాహనా ఒప్పందాలు కూడా బాగా జరిగాయి. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి సమావేశమై, తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి సహకారం ఇచ్చిపుచ్చుకునే అంశాలపై చర్చించారు. మరిన్ని వివరాలలోకి వెళితే...

### ఆంధ్రప్రదేశ్ సాధించినవి



ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు టీమ్ దావోస్‌లో పెట్టుబడులను బాగా ఆకర్షించింది. రాష్ట్ర చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి ఒప్పందం ఒకటి కుదిరింది. వాటిని గమనిస్తే..లి ఆర్ ఎం .ఎడ్ గ్రూప్తో భారీ భాగస్వామ్యం కుదిరింది. సుమారు రూ.84,000 కోట్లు పెట్టుబడి రాబోతోంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో డిజిటల్ హబ్ రాబోతోంది. మెగా ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ పార్క్, 1 గెగావాట్స్ హైపర్ స్కేల్ డేటా సెంటర్, జిసిసి పార్క్ నిర్మాణం జరగబోతోంది. కోటి చదరపు అడుగుల్లో నిర్మాణాలు రానున్నాయి. సుమారు 1 లక్ష ఉద్యోగాలు వస్తాయని అంచనా ఉంది. లి 2025లో దావోస్‌లో కుదిరిన రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఇప్పుడు వచ్చే దశలో ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు.లి ఇజ్రాయిల్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. యుఏఈ సహకారంతో ఫుడ్ ప్రాసెసింగ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో పెట్టుబడులు వచ్చే అవకాశాలున్నాయి.మొత్తంగా దావోస్‌లో ఏపీ ప్రభుత్వం రూ.2.36 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను రాబట్టుతోంది. వాటి ద్వారా 1.33 లక్షలకు పైగా ఉద్యోగాలు వస్తాయనే అంచనా ఉంది. ఏపీ బ్రాండ్ను గ్లోబల్ స్థాయిలో ప్రమోట్ చేయడంలో ఈ పర్యటన బాగానే ఉపయోగపడింది.

### రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా దావోస్‌లో తన పర్యటనను విజయవంతంగా ముగించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ను ప్రపంచ స్థాయిలో పరిచయం చేయాలన్న ఆయన లక్ష్యం ఈ ఫోరం ద్వారా నెరవేరింది. డేటా సెంటర్లు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, తయారీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సస్టెయినబిలిటీ తదితర రంగాల్లో పలు ఒప్పందాలు కూడా కుదిరాయి.

**ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి యూఏఈ సహకారం**

స్కిల్స్ యూనివర్సిటీలో భాగస్వామ్యం కావడానికి సౌదీ సంస్థ ఎక్సల్లెరైజ్, ఏఐసీటీలో నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు ఫిలిప్స్, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ స్థాపనకు యునిలీవర్ సంసిద్ధత వ్యక్తం చేశాయి.భారత్ ఫ్యూచర్ సిటీని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలన్న తెలంగాణ లక్ష్యానికి తమ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి హెచ్.ఈ. అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి 'తెలంగాణ రైజింగ్ 2047' దృష్టి పత్రాన్ని వివరించారు.2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వెల్లడించారు.

**ఏటా 5వేల మంది నైపుణ్య నిపుణుల అవసరం**

సౌదీ అరేబియాకు చెందిన ప్రముఖ సంస్థ ఎక్సల్లెరైజ్... యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో భాగస్వామ్యం కావాలన్న ఉద్దేశాన్ని వెల్లడించింది.సంస్థ ప్రెసిడెంట్, సీఈవో మొహమ్మద్ ఆసిఫ్ 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. సీఎం రేవంత్రెడ్డి మాట్లాడుతూ... విద్యా వ్యవస్థకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకే స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు... ఇది దేశంలోనే పూర్తిగా పరిశ్రమల ఆధ్వర్యంలో నడిచే తొలి విశ్వవిద్యాలయమని పేర్కొన్నారు.

**జీసీసీపై యునిలీవర్ సానుకూల స్పందన**

దావోస్‌లో రేవంత్రెడ్డి బృందం యునిలీవర్ చీఫ్ సప్లై చైన్ అండ్ ఆపరేషన్స్ ఆఫీసర్ విలియం ఉయిజెన్తో సమావేశమైంది.తెలంగాణలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు అంశంపై విస్తృతంగా చర్చ జరిగింది. హైదరాబాద్ జీసీసీలకు కేంద్రంగా ఎదుగుతోందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వివరించారు. దీనిపై స్పందించిన విలియం ఉయిజెన్, జీసీసీ ఏర్పాటు అవకాశాలను యునిలీవర్ సానుకూలంగా పరిశీలిస్తుందని హామీ ఇచ్చారు.మంత్రి శ్రీధర్బాబు మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఇప్పటికే మెక్డొనాల్డ్స్, హైనెకెన్, కాస్టకో వంటి ప్రముఖ ఎఫ?ంసీజీ సంస్థల జీసీసీలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

**తెలంగాణతో భాగస్వామ్యానికి గూగుల్ సన్నద్ధం**

ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్... అనేక రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించింది.దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో గూగుల్ ఏపీఏసీ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా సీఎం రేవంత్రెడ్డితో సమావేశమయ్యారు.వాతావరణ మార్పులు, వ్యవసాయంపై దాని ప్రభావం, పట్టణ కాలుష్యం వంటి సమస్యలపై చర్చించారు.హైదరాబాద్‌లో గూగుల్ ఫర్ స్టార్టప్స్ తొలి హబ్ను ఏర్పాటు చేసినందుకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం సంజయ్ గుప్తా మాట్లాడుతూ...ట్రాఫిక్ నియంత్రణ,సైబర్ భద్రత, వ్యవసాయం,స్టార్టప్లు, వాతావరణ మార్పుల అంశాల్లో తెలంగాణకు సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. మంత్రి శ్రీధర్బాబు... స్కిల్స్ యూనివర్సిటీ, బీఎఫ?స? స్కిల్లింగ్, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలాతో భాగస్వామ్యం, ఏఐ పాఠ్యాంశాల అమలు వంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

**ఏఐపై ఫిలిప్స్ ప్రత్యేక ఆసక్తి**

కృత్రిమ మేధ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యం కావడానికి ప్రముఖ హెల్త్ టెక్ సంస్థ రాయల్ ఫిలిప్స్ ఆసక్తి చూపింది.హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు అవకాశాలపై చర్చలకు ముందుకొచ్చింది.సంస్థ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ హెడ్ జాన్ విలియమ్స్ స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ... ఆరోగ్య రంగంలో తెలంగాణ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత సేవలు ప్రశంసనీయమని, నెదర్లాండ్స్‌లోని తమ ప్రధాన కార్యాలయాన్ని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సందర్శించాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా 'తెలంగాణ నెక్స్ట్ జనరేషన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026–30'ను ప్రతినిధులు వివరించారు.2030 నాటికి 250 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఆర్థిక వ్యవస్థ నిర్మించడమే లక్ష్యమని, మెడికల్ ఎలక్ట్రానిక్స్ సహా అనుబంధ రంగాలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు.

**1. విశాఖపట్నం:** గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్గా..విశాఖలోని కపులుప్పాడ ఐటీ పార్క్ (ఫేజ్–1)లో 50 ఎకరాల విస్తీర్ణంలో 10 మిలియన్ చదరపు అడుగుల భారీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ను ఆర్ ఎం జెడ్ అభివృద్ధి చేయనుంది. ఇది అంతర్జాతీయ కార్పొరేట్ సంస్థలను ఆకర్షించడమే కాకుండా, ఉత్తరాంధ్రలో ఐటీ ఎకోసిస్టమ్ ను సమూలంగా మార్చివేయనుంది.

**2. డేటా సెంటర్ క్లస్టర్:** ఏపీలో డిజిటల్ విప్లవంఏఐ ఉ నెక్స్ట్ జనరేషన్ డిజిటల్ అవసరాల కోసం విశాఖ పరిసరాల్లో 1 గిగావాట్ సామర్థ్యంతో భారీ హైపర్స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ ను ఏర్పాటు చేయనున్నారు. 500 నుండి 700 ఎకరాల్లో విస్తరించే ఈ ప్రాజెక్ట్ గ్రీన్ ఎనర్జీ ఆధారంగా పనిచేయడం దీని ప్రత్యేకత.

**3. రాయలసీమలో ఇండస్ట్రియల్ ఉ లాజిస్టిక్స్ పార్క్** రాష్ట్రం లో సమతుల్య అభివృద్ధి కోసం రాయలసీమ ప్రాంతంలోని టేకులపల్లి వద్ద 1,000 ఎకరాల్లో భారీ ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ పార్క్ ను ఆరఃఎం జెడ్ ప్రతిపాదించింది. దీనివల్ల తయారీ, రవాణా రంగాల్లో స్థానిక యువతకు వేల సంఖ్యలో ఉపాధి లభించనుంది. లక్ష ఉద్యోగాల దిశగా..దావోస్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ ఈ డీల్ గురించి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పెట్టుబడుల వల్ల కేవలం ఐటీ రంగంలోనే కాకుండా డేటా సెంటర్లు, తయారీ, లాజిస్టిక్స్ రంగాల్లో కలిపి సుమారు 1 లక్ష కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.



### చంద్రబాబు నాయుడు

నాలుగు రోజుల దావోస్ పర్యటనలో చంద్రబాబు మొత్తం 36కిపైగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పర్యటనలో ఆయన ఇజ్రాయెల్, యూఏఈ, స్విట్జర్లాండ్ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదికపై లక్ష్మీ మిట్టల్, థామస్ కురియన్, అరవింద్ కృష్ణ వంటి ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సహా 16 మంది ప్రముఖ పరిశ్రమల అధిపతులతో చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యవసాయం, పర్యాటకం రంగాల్లో జరుగుతున్న అభివృద్ధిని వారికి వివరించారు. అలాగే యూరప్‌లో ఉన్న తెలుగు ప్రజలతో కలిసి తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏదేమైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో దావోస్ పర్యటన ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక చరిత్రలో ఒక స్వర్ణ అధ్యాయాన్ని లిఖించింది. ఆర్ ఎం జెడ్ గ్రూప్ ప్రకటించిన రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడి కేవలం ఒక అంకె మాత్రమే కాదు, అది లక్షలాది మంది యువత కలలను సాకారం చేసే ఒక భరోసా. విశాఖను డిజిటల్ రాజధానిగా, రాయలసీమను లాజిస్టిక్స్ హబ్ గా మార్చుతోన్న ఈ ప్రాజెక్టులు రాష్ట్ర జీడీపీ ని పరుగులు పెట్టించడమే కాకుండా, ఏపీని దేశంలోనే అగ్రగామి పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనున్నాయి. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఒక బలమైన పునాదిగా నిలువనుందనడంలో సందేహం లేదు.

దావోస్ పర్యటనతో రెండు తెలుగు రాష్ట్రాలకు పెట్టుబడులు, అంతర్జాతీయ గుర్తింపు మరింత బలపడిందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు పెట్టుబడుల వేటలో విజయం అందుకున్నాయనే చెప్పాలి. . ఏ చిన్న అవకాశాన్నీ వదులుకోవట్లేదు. ముఖ్యంగా ప్రపంచ ఆర్థిక సదస్సుపై బాగా ఫోకస్ పెట్టి భారీగా పెట్టుబడులు వచ్చేలా చేసుకున్నాయనే చెప్పాలి.

### దావోస్ వేదికగా మరో బలమైన పునాది

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి దావోస్ వేదికగా మరో బలమైన పునాది పడింది. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ దిగ్గజం ఆర్ఎంజెడ్ గ్రూప్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. మంగళవారం జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ఏపీ ప్రభుత్వం, ఆర?ంజెడ్ గ్రూప్ ఛైర్మన్ మనోజ్ మెండా మధ్య చారిత్రక ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఆ సంస్థ రాష్ట్రంలో 10 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. 85,000 కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. రాబోయే ఐదారు ఏళ్లలో విశాఖపట్నం, రాయలసీమ ప్రాంతాల్లో ఐటీ, డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ రంగాల్లో ఈ నిధులు వెచ్చించనున్నారు. ఈ మెగా ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు లక్ష మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. విశాఖను డిజిటల్ హబ్గా మార్చడంతో పాటు, రాయలసీమలో పారిశ్రామిక అభివృద్ధిని పరుగులు పెట్టించేలా ఈ ప్రణాళికలను సిద్ధం చేశారు.ఈ ఒప్పందంలో భాగంగా విశాఖపట్నం కేంద్రంగా రెండు భారీ ప్రాజెక్టులు రాబోతున్నాయి. కాపులుప్పాడలోని ఐటీ పార్క్ ఫేజ్–1లో ఆర?ంజెడ్ గ్రూప్ 'గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ పార్కు'ను ఏర్పాటు చేయనుంది. సుమారు 50 ఎకరాల్లో 10 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో దీనిని నిర్మిస్తారు. అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించడం ద్వారా వైజాగ్ ఐటీ రంగాన్ని ఇది కొత్త స్థాయికి తీసుకెళ్తుంది. అంతేకాకుండా విశాఖలో 500 నుంచి 700 ఎకరాల విస్తీర్ణంలో భారీ 'హైపర్ స్కేల్ డేటా సెంటర్' క్లస్టర్ను కూడా నెలకొల్పనున్నారు. 1 గిగావాట్ సామర్థ్యంతో నిర్మించే ఈ డేటా సెంటర్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అవసరాలను తీర్చడమే కాకుండా, పర్యావరణ హితమైన గ్రీన్ పవర్తో నడుస్తుంది. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం, రాయలసీమకు కూడా భారీ ప్రాజెక్టును మల్లించింది. శ్రీ సత్యసాయి జిల్లా టేకులోడు ప్రాంతంలో సుమారు 1000 ఎకరాల్లో ఇండస్ట్రియల్, లాజిస్టిక్స్ పార్కును ఆర?ంజెడ్ గ్రూప్ ఏర్పాటు చేయనుంది. ఇక్కడ తయారీ రంగానికి సంబంధించిన పరిశ్రమలు, గిడ్డంగులు , లాజిస్టిక్స్ యూనిట్లు రానున్నాయి. ఈ ప్రాజెక్టు రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చడంతో పాటు స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.



### తెలంగాణ సాధించినవి



:ఏపీతో పోల్చితే తెలంగాణకు రెడీగా హైదరాబాద్ ఉంది. అందువల్ల పెట్టుబడులు ఈజీగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆల్రెడీ చాలా దిగ్గజ కంపెనీలకు హైదరాబాద్‌లో ఆఫీసులు, కంపెనీలు ఉన్నాయి. కాబట్టి.. మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు ఆ కంపెనీలు ఆసక్తి చూపిస్తూనే ఉంటాయి. అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం మరింత గట్టిగా ప్రయత్నిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో 'తెలంగాణ రైజింగ్' టీమ్.. 3 రోజులు దావోస్‌లో ఉండి.. కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. మొత్తం సుమారు ?30,000 కోట్లకు పైగా పెట్టుబడి హామీలు లభించాయి.లి రష్మి గ్రూప్తో ఒప్పందం చూస్తే.. రూ.12,500 కోట్ల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్ని తెలంగాణలో స్థాపించబోతున్నారు. సుమారు 12,000 ఉద్యోగాలు రావచ్చు. గ్రీన్ ఎనర్జీపై దృష్టి పెడుతున్నారు.లి స్లైడర్ ఎలక్ట్రిక్ సంగతి చూస్తే.. రూ.623 కోట్లతో గాగిల్లాపూర్, శంషాబాద్‌లో యూనిట్లను విస్తరిస్తుంది. ఎనర్జీ ఎఫిషియెన్సీ, గ్రిడ్ మోడర్నైజేషన్ రంగాల్లో సహకారం ఉంది. లి సియర్సన్ కంపెనీ.. తెలంగాణలో ఏఐ ఇన్నోవేషన్ హబ్ కింద గ్లోబల్ ఏఐ అకాడమీకి ఏర్పాటు, కరికులమ్ సపోర్ట్ చెయ్యడానికి ముందుకొచ్చింది.లి జార్జ్టౌన్ యూనివర్సిటీ ఏఐ కోలాబ్ ఏర్పాటు చేయనుంది. తెలంగాణలో హెల్త్కేర్ రంగంలో ఏఐ అప్లైడ్ రీసర్చ్, ట్రైనింగ్ సహకారం అందించేందుకు ఆసక్తి చూపింది.లి దుబాయ్ మల్టీ కమోడిటీస్ సెంటర్.. తెలంగాణలో స్టార్టప్ మార్కెట్ యాక్సెస్, ఈవెంట్లకు సహకారం అందించేందుకు ముందుకొచ్చింది.లి ట్రైజ్ సంస్థ.. డీ సెంటర్ను విస్తరించేందుకు, ఏఐ హార్డ్వేర్ అండ్ సాఫ్ట్వేర్ రంగాన్ని డెవలప్ చేసేందుకు ఆసక్తి చూపించింది. మొత్తంగా ఈ పర్యటనతో తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్కు గ్లోబల్ సపోర్ట్ బలపడింది. రాష్ట్రాన్ని"2×" రాజధానిగా మార్చేలా కీలక అడుగులు పడ్డాయి. రెండు రాష్ట్రాలూ పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే టాప్లో ఉన్నాయి. ఈ ఒప్పందాలు ఉద్యోగాల సృష్టి, పారిశ్రామిక అభివృద్ధి, టెక్నాలజీ రంగాల్లో కొత్త అవకాశాలను తెస్తాయని అధికారులు అంటున్నారు. మొత్తంగా ఈసారి దావోస్ తెలుగు రాష్ట్రాల లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అనుకూలంగా మారింది.




రెండో టీ20

## భారత్ టాస్ గెలిచి బౌలింగ్




జనవరి 23న రాయ్పూర్లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతున్న రెండో టీ20లో భారత్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. 1-0 సిరీస్ ఆధిక్యాన్ని విజయంతో మరింత పెంచుకోవాలని మెన్ ఇన్ బ్లూ లక్ష్యంగా పెట్టుకోగా, పర్యాటక జట్టు పుంజుకోవాలని చూస్తోంది. భారత జట్టులో రెండు మార్పులు చేయగా, న్యూజిలాండ్ జట్టులో మూడు మార్పులు జరిగాయి.జట్లలో మార్పులు భారత్ జట్టు జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్ స్థానంలో హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్లను తీసుకుంది. సిరీస్ తొలి మ్యాచ్లో అక్షర్ గాయపడగా, బుమ్రాకు విశ్రాంతి ఇచ్చారు. న్యూజిలాండ్ జట్టు మూడు మార్పులతో బరిలోకి దిగింది, టిమ్ సీఫెర్ట్, జాకరీ ఫౌల్క్స్ మరియు మాట్ హెన్రీలను జట్టులోకి తీసుకుంది. న్యూజిలాండ్: డెవాన్ కాన్వే, టిమ్ సీఫెర్ట్(వికెట్ కీపర్), రచిన్ రవీంద్ర, గ్లెన్ ఫిలిప్స్, మార్క్ చాప్మన్, డారిల్ మిచెల్, మిచెల్ శాంట్నర్(కెప్టెన్), జాకరీ ఫౌల్క్స్, మాట్ హెన్రీ, ఇష్ సోధి, జాకబ్ డఫీ కెప్టెన్ల ప్రకటనలు సూర్యకుమార్ యాదవ్: మేము ముందుగా బౌలింగ్ చేయబోతున్నాం. అక్కడ ఇప్పటికే కొద్దిగా మంచు ఉంది, మేము ఈ మధ్య కాలంలో ఛేజింగ్ చేయలేదు, కాబట్టి మేము ఛేజ్ చేయాలనుకుంటున్నాము. నా ఉద్దేశంలో పిచ్ బాగుంది. వన్డే సిరీస్కు ఉపయోగించిన వికెట్నే ఇది కూడా అని వారు చెప్పారు. నా ఉద్దేశంలో మేము ప్రతి గేమ్ను ఆడతాము, అన్ని అంశాలలో మెరుగుపడటానికి ప్రయత్నిస్తాము. మేము ఎప్పుడూ పరిపూర్ణంగా ఉండము. మేము ఎప్పుడూ నేర్చుకుంటూనే ఉంటాము. కానీ అవును, మేము మళ్ళీ అదే పనులను చేయాలని చూస్తున్నాము. బౌలింగ్ విభాగంలో, ఫీల్డింగ్లో మరియు బ్యాటింగ్లో కూడా అదే పని చేయడానికి ప్రయత్నిస్తాము. మా జట్టులో రెండు మార్పులు ఉన్నాయి – గత మ్యాచ్లో గాయం కావడంతో అక్షర్ ఆడటం లేదు. మరియు బుమ్రాకు ఈ రాత్రి విశ్రాంతి ఇచ్చారు. కాబట్టి హర్షిత్ మరియు కుల్దీప్ జట్టులోకి వచ్చారు.

మిచెల్ శాంట్నర్: మేము కూడా బౌలింగ్ చేయాలనుకున్నాము. నా ఉద్దేశంలో మైదానం ఇప్పటికే తడిగా ఉంది. ఇది మాకు ఏమాత్రం మెరుగుపడుతుందని నేను అనుకోవడం లేదు. మీరు వారి సొంత గడ్డపై ఒక నాణ్యమైన జట్టుతో ఆడిన ప్రతిసారీ, మీరు నేర్చుకోవాలి, మరియు మేము నేర్చుకున్నాము. స్పష్టంగా, వారు ఇన్నింగ్స్ మొత్తం బ్యాటింగ్తో ముందుకు వచ్చిన విధానం, వారు చాలా దూకుడుగా ఆడారు. కాబట్టి ఇప్పుడు బౌలింగ్ వైపు మాకు అది తెలుసు. మేము మా ప్రణాళికలతో కొంచెం స్పష్టంగా ఉండాలి మరియు వారిపై మరింత ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నించాలి. మా జట్టులో మూడు మార్పులు ఉన్నాయి – రాబర్ట్సన్ స్థానంలో సీఫెర్ట్, క్రిస్టియన్ క్లార్క్ స్థానంలో జాక్ ఫౌల్క్స్, మరియు జేమీసన్ స్థానంలో మాట్ హెన్రీ జట్టులోకి వచ్చారు.ముఖాముఖి రికార్డు న్యూజిలాండ్తో జరిగిన మ్యాచ్లలో భారత్కు పైచేయి ఉంది. ఇరు జట్ల మధ్య జరిగిన 25 మ్యాచ్లలో భారత్ 14 గెలిచింది. బ్లాక్క్యాప్స్ 10 మ్యాచ్లలో విజయం సాధించగా, ఒక మ్యాచ్ టైగా ముగిసింది.

## బీసీబీ నిర్ణయం బంగ్లా క్రికెటర్లను బాధ పెట్టింది!




భద్రత కారణాల దృష్ట్యా టీ20 వరల్డ్ కప్ కోసం తమ జట్టును భారత్కు పంపే ప్రసక్తే లేదని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తేల్చిచెప్పింది. ఈ నిర్ణయం వెనక రాజకీయ ప్రమేయం ఉందని టీమ?ండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారి అభిప్రాయం వ్యక్తం చేశాడు. బీసీబీ నిర్ణయంతో బంగ్లా క్రికెటర్లు నిస్సహాయంగా మిగిలిపోయారన్నాడు. క్రికెటేతర కారణాలతో వరల్డ్కప్నకు దూరం కానుండటం ఆ దేశ క్రికెటర్లను బాధ పెడుతోందన్నాడు.'ఇది నిజంగా బంగ్లా క్రికెటర్లకు పెద్ద దెబ్బ. ఏ క్రికెటరైనా దేశం తరపున వరల్డ్కప్లో ఆడాలని కోరుకుంటాడు. కానీ ప్రస్తుతం ఆ దేశ ఆటగాళ్ల చేతుల్లో ఏమీ లేదు. ఐసీసీ కూడా ఈ విషయంలో స్పష్టంగా ఉంది. వేదికలు మార్చడం కుదరదు. ఆడతారా? లేదా వదిలేస్తారా? తేల్చుకోండి.. అని నిర్ణయాన్ని బీసీబీకే వదిలేసింది' అని మనోజ్ తివారి ఒక వార్త సంస్థతో అన్నాడు.

'ఐసీసీ చాలా శక్తిమంతమైన సంస్థ. బీసీబీ ఇలాంటి నిర్ణయం ఎందుకు తీసుకుందో.. ఎవరికీ అర్థం కావడం లేదు. బయట నుంచి చూస్తున్న వారందరికీ ఇందులో బోర్డు పాత్ర ఏమీ లేదని తెలుస్తోంది. క్రీడల్లో రాజకీయాలు జోక్యం చేసుకుంటే.. ఇలాంటి అనర్థాలే జరుగుతాయని నేను ఎప్పుడూ చెబుతుంటాను. కేవలం రాజకీయాల వల్లే బంగ్లాదేశ్ వరల్డ్కప్ ఆడేందుకు రావడం లేదు. చరిత్రలో ఇలా జరగడం ఇదే మొదటి సారి' అని అతడు అన్నాడు.

ఆ అంశంపై స్పందించేందుకు బీసీసీఐ ప్రెసిడెంట్ నిరాకరణ

వరల్డ్ కప్ నుంచి బంగ్లాదేశ్ వైదొలిగితే.. దాని స్థానాన్ని ఐసీసీ స్కాట్లాండ్తో భర్తీ చేసే అవకాశముంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. త్వరలోనే ఈ విషయాన్ని ధ్రువీకరించే అవకాశముంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టీ20 వరల్డ్ కప్ 2026 భారత్, శ్రీలంక వేదికగా జరగనున్న విషయం తెలిసిందే.

## స్పిన్ షాక్‌లో ఇంగ్లాండ్

జనవరి 22, గురువారం కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో శ్రీలంకతో జరిగిన మూడు మ్యాచ్ల సిరీస్లో తొలి వన్డేలో ఇంగ్లాండ్ పేలవమైన ఫామ్ కొనసాగింది. యాషెస్ ఓటమి నుంచి వచ్చిన ఆ జట్టు, స్పిన్ బౌలింగ్ను ఎదుర్కోవడంలో విఫలమై ఆతిథ్య జట్టు చేతిలో 19 పరుగుల తేడాతో ఓడిపోయింది.శ్రీలంక స్పిన్నర్లు విజయంలో కీలక పాత్ర పోషించారు ధనంజయ డి సిల్వా, దునిత్ వెల్లలాగే, జెఫ్రీ వాండర్సే మరియు చరిత్ అసలంక అనే నలుగురు స్పిన్నర్లు కలిసి ఆరు వికెట్లు పడగొట్టి, ఇంగ్లాండ్ 272 పరుగుల లక్ష్య ఛేదనకు అడ్డుకట్ట వేశారు. టాప్ ఆర్డర్ బ్యాటర్లు బెన్ డకెట్ (62) మరియు జో రూట్ (61) అర్ధ సెంచరీలు సాధించి జట్టును 144/2 స్కోరుకు చేర్చడంతో ఇంగ్లాండ్ మంచి ఆరంభం పొందింది. అయితే, ఆ తర్వాత జట్టు కుప్పకూలి 108 పరుగుల వ్యవధిలోనే ఎనిమిది వికెట్లు కోల్పోయింది. జేమీ ఓవర్టన్ 17 బంతుల్లో 34 పరుగులు చేసి కొంత ప్రతిఘటన చూపినప్పటికీ, జట్టును గెలిపించడానికి అతని ప్రయత్నం సరిపోలేదు.స్పిన్నర్లు తమకు అనుకూలించిన పరిస్థితులను సద్వినియోగం చేసుకోగా, ప్రమోద్ మధుషన్ మూడు వికెట్లు తీసి బౌలర్లలో అత్యుత్తమంగా నిలిచాడు.కుశాల్ మెండిస్ 93 పరుగులతో ఆతిథ్య జట్టును 271/6 స్కోరుకు చేర్చాడు శ్రీలంక నెం.3 బ్యాటర్ కుశాల్ మెండిస్ 117 బంతుల్లో అజేయంగా 93 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. జనిత్ లియానాగే కూడా 46 పరుగులు చేసి సహకరించినప్పటికీ, క్రీజులో ఉన్నంత సేపు 11 బౌండరీలు బాది మంచి స్కోరుకు పునాది వేసింది మెండిసే.

# టీ20 వరల్డ్ కప్: రాజకీయ మంటలు

ప్రస్తుతానికి ఇద్దరు భారతీయులు నాయకత్వం వహిస్తున్నప్పటికీ, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తన సామర్థ్యానికి మించిన సమస్యలతో సతమతమవుతోంది, ఎందుకంటే క్రీడకు సంబంధించిన ప్రతి చిన్న విషయంపైనా నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అయినప్పటికీ, టీ20 ప్రపంచ కప్కు ముందు పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా ఉంది, బంగ్లాదేశ్ తమ మ్యాచ్లను భారతదేశంలో ఆడకూడదనే తమ పట్టుదలకు కట్టుబడి, ప్రభుత్వం ప్రేరేపిత రాజకీయ ఆర్భాటంతో బహిష్కరణ మార్గాన్ని అనుసరిస్తోంది.ఇప్పుడు పాకిస్తాన్ బంగ్లాదేశ్ వైఖరికి మద్దతు ఇవ్వడం ద్వారా ఈ మంటకు ఆజ్యం పోయడంతో, ఈ వివాదం అత్యంత క్రీడాస్ఫూర్తికి విరుద్ధమైన రీతిలో పెరిగిపోయింది. దీనిని పరిష్కరించడానికి ఐసీసీ వంటి క్రీడా సంస్థకు ఇప్పటివరకు అవసరం లేని స్థాయి నిపుణుల అవసరం ఏర్పడింది. అయినప్పటికీ, ఉపఖండంలో క్రికెట్ ఎప్పుడూ రాజకీయాలు కోరినప్పుడల్లా దౌత్యపరంగా ఉపయోగించే ఒక సాధనంగానే ఉంది. పాకిస్తాన్లో ఆడకూడదనే భారతదేశ నిర్ణయం, ప్రపంచ క్రికెట్లో అత్యంత ప్రభావవంతమైన సంస్థ అయిన బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) పరిధికి అతీతమైనది.2005లో పాకిస్తాన్లో జరిగిన ద్వైపాక్షిక సిరీస్కు ఉద్రిక్తతలను తగ్గించడానికి 'దౌత్య సిరీస్' అని పేరు పెట్టారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. జియా-ఉల్-హక్ కాలంలో రాజకీయ ప్రదర్శనలు ఆట గురించి కాకుండా రాజకీయ ఆధిపత్యం గురించే ఎక్కువగా ఉండేవి. ఇటువంటి పరిస్థితులలో, సహేతుకంగా లేని బంగ్లాదేశ్ యొక్క బహుముఖ డిమాండ్లు, ఉపఖండంలో ఉన్నత స్థాయి టోర్నమెంట్లను నిర్వహించడంపై ఐసీసీ దృక్పథాన్ని పునర్నిర్వచించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.అమెరికా, వెస్టిండీస్, యూరప్ మరియు ఆస్ట్రేలియా వంటి సుదూర వేదికలు ఉత్తమంగా పనిచేస్తాయి, ఎందుకంటే అవి ఉపఖండ జట్లకు తటస్థంగా ఉండటమే కాకుండా, ప్రభుత్వాలు తమ వ్యక్తిగత మరియు సైద్ధాంతిక ప్రయోజనాల కోసం, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, తమ దేశానికి దగ్గరగా సృష్టించే నాటకీయ పరిణామాలకు దూరంగా ఉంటాయి.తటస్థ వేదికలపై ఒకరితో ఒకరు ఆడటం, కానీ సొంత మైదానాల్లో ఆడకపోవడం ఆమోదయోగ్యం కాదు. క్రీడా స్ఫూర్తి ప్రకారం చూస్తే, మీరు ఆడాలి లేదా ఆడకూడదు -- "నేను కొన్ని నిర్దిష్ట పరిస్థితులలో మాత్రమే ఆడతాను" అని చెప్పకూడదు. ఈ ధోరణిని ప్రారంభించినందుకు భారతదేశాన్ని నిందించవచ్చు, కానీ వాస్తవం ఏమిటంటే, సరిహద్దుల వెంబడి నిరంతరం యుద్ధానికి సిద్ధంగా ఉన్న పేలుడు రాజకీయ పరిస్థితి ఉన్న పాకిస్తాన్లో ఆడటం విషయానికి వస్తే, టీమ్ ఇండియాకు భద్రత అనేది ఎల్లప్పుడూ ఒక నిజమైన ఆందోళనగానే ఉంది మరియు కొనసాగుతోంది.బంగ్లాదేశ్కు ఇలాంటి సమస్యలు ఉండకూడదు, ఎందుకంటే వారి బోర్డు ఒక కారణంగా చూపిన భద్రతా ఆందోళనను, బహుళ-స్థాయి భద్రతా అంచనా సంస్థలతో పూర్తి సంప్రదింపుల తర్వాత, నిర్వాహక సంస్థ అయిన ఐసిసి వాస్తవానికి కొట్టివేసింది. వివేకంతో నిర్ణయం తీసుకోవడానికి మరియు అసమంజసమైన డిమాండ్లను వదులుకోవడానికి బీసీబీకి తగినంత వెసులుబాటు మరియు ఆలోచనా సమయం



ఇవ్వబడింది, కానీ వాస్తవం ఏమిటంటే, ఆ బోర్డు స్వదేశంలోని తీవ్రవాద పాలనచే నడపబడుతోంది మరియు బందీగా ఉంది, ఆ పాలన లేని చోట ఒక విషయాన్ని నిరూపించుకోవడానికి తీవ్రంగా పోరాడుతోంది శత్రువుగా ఉండి స్నేహితుడిగా మారిన పాకిస్తాన్ బీసీబీకి మద్దతు ఇవ్వడం చూస్తే, ఈ గొడవకు క్రీడలతో ఎలాంటి సంబంధం లేదని తెలుస్తుంది -- ఇది పెద్దన్న అయిన భారతదేశానికి వ్యతిరేకంగా ఒక ఇస్లామిక్ కూటమిని సృష్టించే ప్రయత్నం. ఈ ప్రాంతంలో భారతదేశం యొక్క పలుకుబడిని పాకిస్తాన్, మరియు ఇప్పుడు తీవ్రవాదంగా మారుతున్న బంగ్లాదేశ్ కూడా శత్రుత్వంతో చూస్తున్నాయి. బంగ్లాదేశ్ ఒకప్పుడు తమ సృష్టికర్తలైన భారతదేశంతో స్నేహపూర్వక సంబంధాలను పంచుకుంది.రాజకీయ పాలనలు ఆటలోకి ప్రవేశించినప్పుడు, అవి ఆటను పాడుచేస్తాయి మరియు బంగ్లాదేశ్ పగ్గాలు చేపట్టిన తీవ్రవాద కొత్త నాయకులకు, తాము స్వయంగా సృష్టించుకున్న ఈ గందరగోళంలో ఇంత లోతుకు వెళ్ళిన తర్వాత వెనక్కి తగ్గడానికి తగినంత శక్తి లేదు. అందుకే బీసీబీ ఒక అస్థిరమైన స్థితిలో ఉంది, ఇది బహిష్కరణకు సంకేతాలు ఇస్తోంది. ఇది రాబోయే సంవత్సరాల్లో వారి క్రికెట్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది మరియు ఐసిసితో వారి ఆర్థిక సంబంధాలను కూడా దెబ్బతీస్తుంది, అయినప్పటికీ ఐసిసికి ఈ టెస్ట్ ఆడే దేశంతో ఐదేళ్ల ఒప్పందాలు ఉన్నాయి.బంగ్లాదేశ్ ఎప్పుడు తెలివి తెచ్చుకుని, తన ప్రభుత్వం ప్రేరేపిత తప్పులను గ్రహిస్తుందో, అప్పటికి ప్రపంచ కప్ చాలా కాలం క్రితమే ముగిసిపోతుంది, మరియు అది నమ్మదగని దేశాల సరసన చేరుతుంది, దాని క్రికెట్ ప్రయాణాన్ని దెబ్బతీసే జరిమానాలతో.బహిష్కరణలో చేరడానికి ఎలాంటి నిజమైన ప్రణాళికలు లేకుండా పక్కనుండి మంటలు రేపుతున్న పాకిస్తాన్ విషయానికొస్తే, ప్రస్తుత పరిస్థితులలో ఎలాంటి నిజమైన శక్తి లేదా ఆట నైపుణ్యం లేకుండా తన పవర్ఫ్ ప్రవృత్తులను పెంచుకోవడానికి ఉద్రిక్తతను సృష్టించడం అనేది దానికి మామూలే. భారతదేశానికి ఇబ్బందిగా భావించే దానిని సృష్టించడంలో నిమగ్నమైన పాకిస్తాన్, ఇప్పటివరకు టోర్నమెంట్ కోసం తన ప్రపంచ కప్ జట్టును సిద్ధం చేయడానికి సమయం దొరకలేదు! ఇవన్నీ చెప్పిన తర్వాత, ఇది కూడా గడిచిపోతుంది. పాస్ అవ్వడమే ఏకైక మార్గం, అయితే ఐసీసీ నిబంధనల ఇలాంటి పరిస్థితులలో ఇదే సరైన మార్గం.

# టీ20 వరల్డ్ కప్ 2026: స్పిన్‌షో




న్యూఢిల్లీ: భౌగోళిక రాజకీయ ఘర్షణల పూర్తి ప్రభావం నుండి తప్పించుకుంటూ, ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్, స్పిన్కు అనుకూలించే పిచ్లతో కూడిన ఉపఖండ క్రికెట్ రణరంగంలోకి అడుగుపెట్టబోతోంది.మెరిసే ఫిబ్రవరి-మార్చి సూర్యుడి కింద, పొడి నేలపై ఏర్పాటు చేసిన ఈ ప్రపంచ కప్, స్పిన్ బౌలింగ్కు చాలా అనుకూలంగా ఉండనుంది. ఈ పిచ్లు తమ నైపుణ్యంతో మ్యాచ్ ఫలితాలను మార్చే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి.చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం, కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్, ముంబైలోని వాంఖడే, అహ్మదాబాద్లోని నరేంద్ర మోడీ స్టేడియం, ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వంటి ఐదు భారత వేదికలతో పాటు కొలంబోలోని ఆర్ ప్రేమదాస అంతర్జాతీయ స్టేడియంలో కూడా, చాలా జట్లు స్పిన్కు కీలక స్థానం కల్పిస్తూ తమ వ్యూహాలను రూపొందించుకున్నాయి. గణాంకాల ప్రకారం చూస్తే: ప్రేమదాస స్టేడియంలో టీ20 మ్యాచ్లలో స్పిన్నర్లు ఏకంగా 61 శాతం వికెట్లు పడగొట్టారు, వారి ఎకానమీ రేటు కేవలం 6.76 మాత్రమే. ఈ స్టేడియంలోనే ఈ టోర్నమెంట్లోని అత్యంత ప్రతిష్టాత్మకమైన భారత్-పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది, ఇది ఉత్సాహాన్ని నిజమైన అర్థంలో ప్రారంభించనుంది.చెన్నైలో, ఎర్రమట్టి పిచ్ పవర్ప్లే తర్వాత బంతిని గట్టిగా పట్టుకోవడంతో, స్పిన్నర్లు చారిత్రాత్మకంగా ప్రతి వికెట్కు సగటున కేవలం 20.77 పరుగులు మాత్రమే ఇచ్చారు.కోల్కతాలోని విశాలమైన బౌండరీలు మరియు ముంబైలో మంచు కురిసే సాయంత్రాలు రాత్రి వేళల్లో స్పిన్నర్ల ఆధిపత్యాన్ని మరింత పెంచుతాయి. దీంతో మధ్య ఓవర్లు (7-15) కీలక మలుపులుగా మారతాయి, ఇక్కడ బంతి గమనం, నైపుణ్యం మరియు వైవిధ్యం అసలైన పోటీదారులను సాధారణ ఆటగాళ్ల నుండి వేరు చేస్తాయి.2024 టీ20 ప్రపంచ కప్లో గయానాలోని ఇలాంటి పిచ్పై జరిగిన రెండో సెమీఫైనల్లో, నెమ్మదిగా, పొడిగా ఉన్న ఉపరితలం స్పిన్నర్లకు గణనీయమైన సహాయాన్ని అందించింది. అక్షర్ పటేల్ మరియు కుల్దీప్ యాదవ్ కలిసి ఆరు వికెట్లు తీసి ఇంగ్లాండ్పై ఆధిపత్య విజయాన్ని సాధించారు.ఉపఖండంలోని వేదికలన్నింటిలో, స్పిన్నర్లు చారిత్రాత్మకంగా పేసర్ల కంటే మెరుగైన ప్రదర్శన కనబరుస్తారు, తక్కువ పరుగులు ఇస్తారు (ఎకానమీ 6.76 వర్సెస్ 7.53) మరియు రెండో ఇన్నింగ్స్లో 65 శాతం వికెట్లు తీస్తారు.లెగ్-స్పిన్నర్లు మరియు గూగ్లీ మాస్టర్ల వంటి మణికట్టు స్పిన్నర్లు తమ మాయతో రాణిస్తారు, అయితే ఫింగర్-స్పిన్నర్లు డాట్ బాల్స్తో పరుగులు రాకుండా కట్టడి





చేస్తారు. జట్లు స్పిన్నర్లతో నిండిన స్క్వాడ్లను ఖరారు చేస్తున్న తరుణంలో, స్పిన్ ఆధిపత్యం చెలాయిస్తుందా లేదా అనే ప్రశ్న కాదు, ఏ రకమైన బౌలింగ్ శైలి ఈ పరిస్థితులను ఉత్తమంగా ఉపయోగించుకుంటుంది అనేదే ప్రశ్న. రాత్రి మ్యాచ్లలో మంచు ఛేజర్లకు అనుకూలంగా ఉండటంతో, మిడిల్ ఓవర్ నియంత్రణ అత్యంత ముఖ్యమైనది – దిగజారుతున్న ట్రాక్లపై స్పిన్నర్ల విధ్వంసం, 2024 ఔజ సెమీస్ ద్వారా రుజువు చేయబడింది, ఇక్కడ భారతదేశానికి చెందిన అక్షర్ పటేల్ రక్షణలను ఏర్పాటు చేశాడు.భారత స్పిన్ రాయల్టీ సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో డిఫెండింగ్ ఛాంపియన్లు మరియు టోర్నమెంట్ ఫేవరెట్లు టోర్నమెంట్లోకి స్పిన్ రాయల్టీగా ప్రవేశిస్తారు.టీమ్ ఇండియా ప్రపంచంలోనే అత్యుత్తమ ట్వీకర్లను కలిగి ఉంది. గత ఎడిషన్లో 6.95 ు20× ఎకానమీతో మణికట్టు-స్పిన్ మాంత్రికుడు కుల్దీప్ యాదవ్, మిస్టరీ వ్యాపారి వరుణ్ చక్రవర్తితో జతకట్టాడు, అతని ఇటీవలి దక్షిణాఫ్రికా సిరీస్లో అతని ఆడలేని వైవిధ్యాలను ప్రదర్శించాడు.2026 ు20 ప్రపంచ కప్లో స్పిన్ కీలక పాత్ర పోషించనుంది ఫైల్ ఫోటో: వరుణ్ చక్రవర్తి (ూఖీూ) గూగ్లీ, క్యారమ్ బాల్ మరియు ఆఫ్-బ్రేక్ వంటి వైవిధ్యాలకు ప్రసిద్ధి చెందిన చక్రవర్తి సాంప్రదాయ ఆఫ్-స్పిన్నర్ కాదు, అయినప్పటికీ అతను తన లెగ్-స్పిన్ను దాచిపెట్టడానికి వేర్వేరు గ్రిప్ల మరియు విడుదలలను ఉపయోగిస్తాడు.

# వినిసియస్ పునరుజ్జీవనం



ఈ వారం రియల్ మాడ్రిడ్ తిరిగి పుంజుకుంది, అద్భుతమైన వినిసియస్ జూనియర్ నాయకత్వంలో, అతను తన సొంత పునరుజ్జీవనాన్ని మరియు శనివారం లా లిగాలో విల్లారియల్లో తన జట్టును ధృవీకరించుకోవాలని చూస్తున్నాడు. రెండవ స్థానంలో ఉన్న మాడ్రిడ్ ఆదివారం రియల్ ఒవియెడోకు ఆతిథ్యం ఇచ్చే ముందు విజయంతో పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంటుంది మరియు స్పెయిన్ తూర్పు తీరానికి వెళ్లేటప్పుడు అదే సమయంలో మరొక టైటిల్ పోటీదారుడి ముప్పును అణిచివేస్తుంది. మార్సెలినో గార్సియా టోరల్కు చెందిన విల్లారియల్ మూడవ స్థానంలో ఉంది, మాడ్రిడ్ కంటే ఏడు పాయింట్లు మరియు ఛాంపియన్స్ బార్కా కంటే ఎనిమిది పాయింట్లు వెనుకబడి ఉంది మరియు ఓటమి మొట్టమొదటి టైటిల్ అవకాశాన్ని దాదాపుగా రద్దు చేస్తుంది.ఛాంపియన్స్ లీగ్లో మంగళవారం మొనాకోపై 6-1 తేడాతో సాధించిన విజయం స్పానిష్ రాజధానిలో చీకటిని ప్రకాశవంతం చేయడానికి మరియు కొత్త కోచ్ అల్వారో అర్బెలోవాకు కొంత క్రెడిట్ సంపాదించడానికి సహాయపడింది.కోపా డెల్ రేలో తన మొదటి మ్యాచ్లో అల్బాసెట్తో జరిగిన చివరి 16 మ్యాచ్లో ఓటమి పాలైన తర్వాత, తన జట్టు ఎలా ఉంటుందో దాని మొదటి సంగ్రహావలోకనం, జాబి అలోన్సో నిష్క్రమణ తర్వాత రెండు రోజుల తర్వాత, నిరాశలో ఉన్న క్లబ్ ప్రదర్శన.అర్బెలోవా రెండవ మ్యాచ్, గత వారాంతంలో లా లిగాలో లెవాంటేపై విజయం, స్వదేశీ అభిమానుల నుండి తీవ్ర అసమ్మతి ప్రదర్శనతో గుర్తించబడింది, దాని నీడ నుండి జట్టు బయటపడటానికి చాలా కష్టపడింది.అయితే, మొనాకోపై మళ్లీ అభిమానులు తమ వెనుక ఉండటంతో, బ్రెజిలియన్ వింగర్ వినిసియస్ ముఖ్యంగా సంచలనాత్మక ప్రదర్శన చేయడంతో మాడ్రిడ్ సీజన్లో అత్యుత్తమ ప్రదర్శనను ప్రదర్శించింది.వరుసగా 16 ఆటలలో గోల్స్ చేయని తర్వాత, వినిసియస్ ఇప్పుడు తన చివరి నాలుగు మ్యాచ్లలో రెండు పరుగులు చేశాడు.మొనాకోపై ఒక ఆహ్లాదకరమైన సోలో గోల్కు మించి, అతను నిరంతర ముప్పుగా ఉన్నాడు మరియు అతని జట్టు యొక్క మరో మూడు స్ట్రైక్లలో కీలక పాత్ర పోషించాడు."అతను ప్రేమను పొందినప్పుడు అభివృద్ధి చెందే ఆటగాడని నేను భావిస్తున్నాను" అని జట్టు సహచరుడు జూడ్ బెల్లింగ్హామ్ అన్నారు. "అతను తన ఆటలో అత్యున్నత స్థాయిలో దూసుకుపోతాడు మరియు చూడటానికి మరియు ఆడటానికి చాలా ఆనందంగా ఉంటాడు."నా అభిప్రాయం ప్రకారం, ఆటగాడిపై ఈలలు వేసే ఒత్తిడి అలాంటిది. కానీ ఇప్పుడు అతను ఆ సంకెళ్ల నుండి కొంత విముక్తి పొందినట్లు అనిపిస్తోంది మరియు ఆశాజనకంగా అతను దీనిని కొనసాగించగలడు.వినీషియస్ స్వయంగా తన వెనుక కాకుండా, తన పక్కన బెర్నాబ్యూ మద్దతు అవసరమని అంగీకరించాడు."మనం ముందుకు సాగాలి మరియు మన అభిమానుల మద్దతు ఉండాలి, అప్పుడే అంతా మామూలుగా మారుతుంది," అని ఆ వింగర్ అన్నాడు."మేము గెలవాలనుకుంటున్నాము, అభిమానులు కూడా అదే కోరుకుంటున్నారు, మరియు మనం కలిసికట్టుగా ఉంటే, ఈ సీజన్లో గొప్ప విజయాలు సాధించబోతున్నాము."గోల్ చేసిన తర్వాత ఆ వింగర్ తన కోచ్ అర్బెలోవాను కౌగిలించుకోవడానికి పరుగెత్తుకెళ్లాడు, గత వారం రోజులుగా ఆ స్పానిష్ కోచ్ అతన్ని బహిరంగంగా సమర్థించాడు."అభిమానులు వినీషియస్కు పూర్తిగా అంకితమై, అతని పేరును జపిస్తూ ఉండటం నేను చూశాను... నేను మొన్ననే చెప్పాను, అతను తన ప్రజల నుండి ప్రేమను పొందాలని కోరుకుంటాడు, అతను చాలా భావోద్వేగపరుడు మరియు అతనికి ఆ ఆప్యాయత అవసరం," అని కోచ్ అన్నాడు.2024లో బ్యాలన్ డి'ఓర్ ర్యాంకింగ్స్లో రన్నరప్గా నిలిచిన వినీషియస్, అప్పటి నుండి స్థిరమైన ప్రదర్శన కనబరచడానికి ఇబ్బంది పడుతున్నాడు.ఈ 25 ఏళ్ల ఆటగాడి మాడ్రిడ్ ఒప్పందం 2027 వేసవిలో ముగుస్తుంది మరియు దానిని పునరుద్ధరించుకోవడంపై నెలల తరబడి క్లబ్తో స్పష్టమైన ప్రతిష్టంభనలో ఉన్నాడు.మొనాకోపై అతని అద్భుతమైన ప్రదర్శన తర్వాత, ఆ పరిస్థితి కూడా నెమ్మదిగా సద్దుమణుగుతున్నట్లు కనిపిస్తోంది."ఒప్పంద పునరుద్ధరణ చర్చలు వేగవంతమవుతున్నాయి." గాయపడిన వారం ఉన్నప్పటికీ, రియల్ మాడ్రిడ్ ఒక సంస్థగా తన వెనుక ఉందని బ్రెజిలియన్కు తెలుసు," అని స్పానిష్ వార్తాపత్రిక ూూ రాసింది."వినిసియస్కు బూడిద నుండి లేవడానికి తన స్వంత మద్దతు అవసరం – మరియు మొదట అతని సహచరుల నుండి మరియు తరువాత అల్వారో అర్బెలోవా నుండి ఆలింగనం దానిని స్పష్టం చేసింది." సంతోషకరమైన వినిసియస్ సంతోషకరమైన మాడ్రిడ్కు దారితీస్తుందని అర్బెలోవా తన పాలన ప్రారంభం నుండే సూచించాడు.ఈ వారాంతంలో విల్లారియల్లోని ఎస్టాడియో డి లా సెరామికాలో మంచి వైబ్లు కొనసాగేలా చూసుకోవడానికి రెండు పార్టీలు ఆసక్తిగా ఉన్నాయి.చూడవలసిన ఆటగాడు: ఫ్రెంకీ డి జోంగ్ బార్సిలోనాకు చెందిన డచ్ మిడ్ఫీల్డర్ డి జోంగ్ తన సాధారణ భాగస్వామి పెడ్రి లేకపోవడంతో ఒక అడుగు ముందుకు వేసి మిడ్ఫీల్డ్ను నియంత్రించడంలో సహాయం చేయాల్సి ఉంటుంది, అతను వచ్చే నెలలో జట్టుకు దూరంగా ఉంటాడు. వారి మొదటి 20 ఆటలలో కేవలం రెండు విజయాల తర్వాత సందర్శకులు ఒవియెడో పెద్దగా ముప్పును కలిగించకపోవచ్చు.కీలక గణాంకాలు 23 – రియల్ మాడ్రిడ్ యొక్క రెడ్-హాట్ ఫార్వర్డ్ కైలియన్ ఎంబప్పే కోసం గోల్స్ మరియు అసిస్టు కలిపి రియల్ నుండి 25 – సంవత్సరాలు క్యాంప్ నౌలో బార్కాతో ఒవియెడో మరే ఇతర ఆటగాడి కంటే ఎక్కువ.

# సినిమా

## లవ్ స్టోరీ ఫిబ్రవరి 14న
# రీ-రిలీజ్

యువ సామ్రాట్ నాగ చైతన్య కెరీర్‌లో మరపురాని మైల్ స్టోన్ మూవీ లవ్ స్టోరీ . ఈ చిత్రంలో నాగ చైతన్య తెలంగాణ గ్రామానికి చెందిన ఫోక్ డాన్సర్‌గా పూర్తిగా కొత్త పాత్రలో కనిపించి అందరినీ ఆకట్టుకు న్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల చైని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ఈ చిత్రంలో చై తన నటనలోని భావోద్వేగాల అందరినీ హత్తుకున్నాయి. ఆయన నటనకు విమర్శకులు, ప్రేక్షకులు, అభిమానులు ప్రశంసల వర్షం కురిపించారు. హీరోయిన్‌గా సాయి పల్లవి అద్భుతమైన నటనతో ఆకట్టుకు న్నారు. చైతన్యసాయి పల్లవి మధ్య కెమిస్ట్రీ, కులవర్గ ఖేదాలను దాటిన ప్రేమ కథను మరింత హృదయాన్ని తాకేలా చేసింది. గ్రామీణ తెలంగాణ జీవనశైలిని నిజాయితీగా, సున్నితంగా తెరపై ఆవిష్కరించారు దర్శకుడు శేఖర్ కమ్ముల. సంగీత దర్శకుడు పవన్ అందించిన అందించిన నీ చిత్రమ్ చూసి, సారంగ దరియా సినిమా విడుదలకు ముందే చార్ట్‌బస్టర్స్‌గా మారాయి. మేకర్స్ ఈ ఆల్ టైమ్ క్లాసిక్ రొమాంటిక్ సాగా ఫిబ్రవరి 14న - ప్రేమికుల దినోత్సవం సందర్భంగా రీరిలీజ్ చేస్తున్నారు. కోవిడ్ కాలంలో, 2021లో విడుదలైన ఈ చిత్రం సవాళ్లను దాటుకొని బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. ఇప్పుడు వాలెంటైన్స్‌డే రోజున లవ్ స్టోరీ మళ్లీ థియేటర్లలో సందడి చేయనుంది.





## రౌడీ ఫ్యాన్స్
# ఆకలి తీర్చేలా వీడీ 14
### - రాహుల్ సంకృత్యాన్

హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు రాహుల్ సంకృత్యన్‌లది సూపర్ హిట్ కాంబినేషన్. వీరు కలిసి చేసిన టాక్సీవాలా సినిమా ఘనవిజయం సాధించింది. ఇప్పుడు ఈ క్రేజీ కాంబోలో వీడీ 14 సినిమా తెరకెక్కుతోంది. ఈ నేపథ్యంలో తమ హీరో విజయ్ దేవరకొండకు మంచి హిట్ మూవీ ఇవ్వాలంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా డైరెక్టర్ రాహుల్ కు రిక్వెస్ట్‌లు పంపుతున్నారు. రీసెంట్‌గా యశ్వంత్ అనే విజయ్ దేవరకొండ ఫ్యాన్ తమ హీరోకు మెమొరబుల్ మూవీ ఇవ్వాలంటూ హార్ట్ టచింగ్ రిక్వెస్ట్ ఒకటి పంపారు. ఆ అభిమాని రిక్వెస్ట్ కు స్పందించిన రాహుల్ సంకృత్యన్ మీ అభిమానులందరి ఆకలి తీర్చేలా వీడీ 14 ఉంటుంది.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో పీరియాడిక్ యాక్షన్ డ్రామా కథతో దర్శకుడు రాహుల్ సంకృత్యన్ వీడీ 14 చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

## కానిస్టేబుల్ కనకం- కాల్ ఘూట్ చాప్టర్ 3
# సూపర్ హిట్ అవుతుంది
### కె. రాఘవేంద్రరావు



వర్ష బొల్లమ్మ ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్ బస్టర్ సిరీస్ కానిస్టేబుల్ కనకం. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వం వహించారు. మేఘ లేఖ, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలు పోషించారు. కోవెలమూడి సత్య సాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మించారు. ఈ సిరీస్ కి వచ్చిన రెండు సీజన్స్ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యాయి. తాజాగా మేకర్స్ బిగ్ అనౌన్స్ మెంట్ చేశారు. కానిస్టేబుల్ కనకం చాప్టర్ 3 కాల్ ఘూట్ సినిమాగా థియేటర్స్ లో రిలీజ్ చేయబో తున్నారు. అలాగే రెండు సీజన్స్ కలిపి థియేటర్స్ లో సినిమాగా రిలీజ్ చేయబోతున్నారు. కాల్ ఘూట్ చాప్టర్ 3 గ్లింప్స్ ని ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు, నిర్మాత అశ్విని దత్ లాంచ్ చేశారు. దర్శకేంద్రుడు కె. రాఘవేంద్ర రావు మాట్లాడుతూ... నేను అశ్విని దత్ కలిసి ఫస్ట్ ప్రిన్స్ మహేష్ బాబుని పరిచయం చేశాం. దానికి సాయిబాబానే ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా ఉన్నారు. తర్వాత పెళ్లి సందడి గంగోత్రి.. ఎన్నో సక్సెస్ఫుల్ సినిమాలు చేశాం.ఆ విజయాల్లో భాగం సాయిబాబా కి ఈటీవీ కి ఉంది. తన అనుభవాన్ని అంతా కలబోసి కానిస్టేబుల్ కనకం అనే సక్సెస్ఫుల్ ఫిల్మ్ చేశారు. వర్ష చాలా మంచి ఆర్టిస్ట్. తను చాలా బిజీ కాబోతోంది. 30 ఏళ్ల క్రితం శాంతినివాసం సీరియల్ తో ఈటీవీతో మా జర్నీ మొదలైంది. శాంతి నివాసానికి రాజమౌళి డైరెక్టర్. నేను అనుకున్న దాని కంటే అద్భుతంగా తీశాడు. ఈవిన్ కథా సుధాలో ఇప్పటివరకు ఒక పది కథలు తీశాను. వాళ్ళ ప్రోత్సాహం చాలా ఉత్సాహాన్ని ఇస్తుంది. కానిస్టేబుల్ కనకం ప్రతి సీజను బాహుబలి లాగా సూపర్ హిట్ అవుతుందని ఆశిస్తున్నాను అన్నారు.

## హిస్టారికల్ మూవీతో
# గోపీచంద్ 33

మ్యాచో స్టార్ టి. గోపీచంద్, విజనరీ దర్శకుడు సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి భారీ స్థాయిలో నిర్మిస్తున్న హిస్టారికల్ మూవీ గోపీచంద్33 తో రాబోతున్నారు. పవన్ కుమార్ ప్రజెంట్స్ చేస్తున్నఈ చిత్రం గోపీచంద్ కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రాలలో ఒకటిగా రూపొందుతోంది. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ మాస్టర్ పర్యవేక్షణలో చిత్ర బృందం భారీ, హై ఇంటెన్సిటీ క్లైమాక్స్ సీక్వెన్స్ ని షూటింగ్‌ను ప్రారంభించింది. రాత్రిపూట చిత్రీకరించే క్లైమాక్స్ కోసం ప్రత్యేకంగా ఒక భారీ సెట్‌ను నిర్మించారు. దీనిని 25 రోజుల లెన్తీ షెడ్యూల్‌లో పూర్తి చేయబోతున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ క్లైమాక్స్ టాలీవుడ్‌లో ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, స్కేల్, ఎగ్జిక్యూషన్ పరంగా ఫస్ట్-ఆఫ్-ఇట్స్-కైండ్‌గా ఉండబోతుంది. ప్రేక్షకులకు మరచిపోలేని అనుభూతిని అందించనుంది. ఇప్పటికే విడు దలైన గోపీ చంద్ బర్త్‌డే స్పె షల్ పోస్టర్, గ్లింప్స్ లో, పొడవైన జుట్టు, రగ్డ్ గడ్డం, వారియర్ గెటప్ లో కనిపించడం భారీ అంచనాలను పెంచింది.



# ఫిబ్రవరి 6న శ్రీ చిదంబరం గారు



శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మాతలుగా చింతా రాజశేఖర్ రెడ్డి తెరకెక్కించిన చిత్రం 'శ్రీ చిదంబరం'. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత వంశీ నందిపాటి థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన ఈ చిత్రం నుంచి ఇటీవల టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌కు వచ్చిన అనూహ్య స్పందన గురించి తెలిసిందే. కాగా ఈ చిత్రంలో ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్. కీరవాణి ఆలపించిన వెళ్లేదారిలో అనే ఓ పాట బ్యూటిఫుల్ పాటను ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పాట ట్యూన్‌తో పాటు లిరిక్స్ అందరి హృదయాలను హత్తుకుంటున్నాయి. ముఖ్యంగా కీరవాణి గాత్రం ఈ పాటకు ప్రాణం పోసింది. ఈ సందర్భంగా చిత్రాన్ని ఫిబ్రవరి 6న ప్రపంచ వ్యాప్తంగా థియేట్రికల్ విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించారు మేకర్స్. ఈ సందర్భంగా ఆర్‌పీ పట్నాయక్ మాట్లాడుతూ యంగ్ టీమ్ చేసిన బ్యూటిఫుల్ సినిమా ఇది. ఈ రోజు వేదిక మీద ఇంత మంది మ్యూజిక్ డైరెక్టర్లును చూస్తుంటే ముచ్చటగా ఉంది. ఈ రోజు రవి, చందులు కీరవాణి లాంటి గొప్ప సంగీత దర్శకుడిని ఒప్పించి పాడించడం ఎంతో ఆనందంగా ఉంది. చాలా మెచ్యూర్డ్ అండ్ ఇన్‌స్పిరేషన్ స్టోరీతో రాబోతున్న సినిమా ఇది అన్నారు.

# శర్వానంద్ చేతుల మీదుగా క్రైమ్ కామెడీ 'బాబా బ్లాక్ షీప్'




ఒక రోజు జరిగిన అనుకోని ఓ ఘటనతో 6 వ్యక్తుల జీవితాల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయనే వైవిధ్యమైన కథాంశంతో రూపొందుతోన్న న్యూ ఏజ్ క్రైమ్ కామెడీ 'బా బా బ్లాక్ షీప్'. దోనేపూడి చక్రపాణి సమర్పణలో చిత్రాలయం స్టూడియోపై వేణు దోనేపూడి నిర్మిస్తున్న ఈ మూవీకి గుణి మంచికంటి దర్శకత్వం వహిస్తున్నారు. టిను ఆనంద్, ఉపేంద్ర, జార్జ్ మరియన్, అక్షయ్ , విష్ణు, కార్తికేయ, విస్మయశ్రీ, మాళవి, కశ్యప్, రాజారవీంద్ర తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా టీజర్‌ను ప్రముఖ స్టార్ హీరో శర్వానంద్ విడుదల చేసి చిత్ర యూనిట్‌ను అభినందించారు. టీజర్‌ను గమనిస్తే.. చుట్టూ పచ్చదనం, కొండలున్న అందమైన ఊరిని చూపిస్తారు. 'చెప్పుకోడానికి ఇది మామూలు కథ కాదు. అండ పిండ బ్రహ్మాండాలను కూడా అల్లాడించే కథ' అనే డైలాగ్ వినిపిస్తే , దానికి తగ్గట్లుగా 'ఏం చెప్పాలనుకుంటున్నారో కాస్త క్లారిటీగా చెప్పవా' అనే మరో డైలాగ్ వినిపిస్తుంది. ఈ గ్యాప్‌లో కొన్ని సీన్స్ కొంత మంది గన్స్‌తో కనిపిస్తారు. సినిమా ప్రధాన పాత్రధారుల్లో ఒకరైన అక్షయ్ ఈవెంట్‌లో చెఫ్ లుక్‌లో కనిపిస్తాడు. అప్పుడే మనకు మరో మెయిన్ క్యారెక్టర్ విష్ణు ఎంట్రీ కనిపిస్తుంది. విష్ణు దగ్గరకెళ్లి ఈవెనింగ్ మంచి సర్‌ప్రైజ్ ప్లాన్ చేశా మామ అని అంటాడు. టీజర్ చూస్తుంటే...డిఫరెంట్ కామెడీ, బ్యూటీఫుల్ లోకేషన్స్‌లో 'బా బా బ్లాక్ షీప్' చిత్రాన్ని రూపొందించారని టీజర్‌ను చూస్తుంటే అర్థమవుతుంది. మూవీ ఓ బాక్స్, గన్ చుట్టూ తిరిగుతుందని అర్థమవుతుంది. ఇంతకీ ఆ గన్ కోసం మాఫియా డాన్ ఎందుకు వెతుకుతుంటాడు. చివరకు ఆ బాక్స్ ఎవరి దగ్గర ఉంటుంది.



# పచ్చని ప్రకృతిలో ప్రగ్యా

కంచె సినిమాతో తనకంటూ ఎంతో ప్రత్యేకమైన పేరు తెచ్చుకున్న హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్. మొదటి సినిమాతోనే తెగ ఆకట్టుకున్న ఈ హీరోయిన్ ఆ తర్వాత ఎన్నో సినిమాలు చేస్తూ టాలీవుడ్ లో.. మంచి పేరు తెచ్చుకుంది. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో ఆమె పూర్తిగా ప్రకృతి మధ్య.. పచ్చని వాతావరణంలో కనిపిస్తూ... గ్రీన్ కలర్ డ్రెస్‌లో అందానికే అసూయ తెప్పించేలా.. ఫోటోలకు ఫోజు ఇచ్చింది. “నేను అవుట్‌డోర్సీ అని చెప్పినప్పుడు అర్థం ఇదే”.. అంటూ క్యాప్షన్ కూడా పెట్టింది. పచ్చని గడ్డి, చెట్ల మధ్య నిలబడి ఉన్న ప్రగ్యా లుక్ చాలా ఫ్రెష్‌గా ఉంది. ఆమె డ్రెస్ రంగు కూడా చుట్టూ ఉన్న ప్రకృతికి బాగా మ్యాచ్ అయింది. ఈ ఫోటోను మౌర్య అనే ఫోటోగ్రాఫర్ తీశారు. ఆమె వేసుకున్న డ్రెస్ మిస్ మోసా అనే బ్రాండ్ నుంచి.. తీసుకోగా.. చెవులకు వేసుకున్న ఆభరణాలు, చేతి ఆభరణాలు రుబాన్స్ బ్రాండ్ చెందినవి. వేళ్లకు ఉన్న ఉంగరాలు అనంతయ బై మణి నుంచి వచ్చాయి. ఈ మొత్తం లుక్‌ను నటాషా బోత్రా స్టైలింగ్ చేశారు. స్టైలింగ్ టీమ్‌గా మిచియెలా, మౌస్మి మిత్ర పని చేశారు. మేకప్‌ను అతిరా థక్కర్ చేశారు. హెయిర్ స్టైలింగ్‌ను అమిత్ ఠాకూర్ చేశారు. ఒక మధ్యప్రదేశ్లో పుట్టిన ప్రగ్యా జైశ్వర్ కెరియర్ విషయానికి వస్తే.. 2014లో తమిళ సినిమా 'విరట్టు'తో ఆమె నటిగా పరిచయం అయ్యారు. అదే ఏడాది హిందీ సినిమా టిటూ ఎంబీఏలో కూడా నటించారు. 2015లో వచ్చిన తెలుగు సినిమా కంచె ఆమె కెరీర్‌ను పూర్తిగా మార్చేసింది. ఆ సినిమాలో రాజకుమారి పాత్రలో ఆమె నటనకు మంచి గుర్తింపు వచ్చింది. ఈ సినిమాతో ఆమె ఫిల్మ్‌ఫేర్ బెస్ట్ ఫిమేల్ డెబ్యూ అవార్డు కూడా గెలుచుకున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044